మే - 2019 రూ.15/-

THE LARGEST CIRCULATED TELUGU EDUCATIONAL MONTHLY

# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక



అమరజీవి
దాచూరి రామిరెడ్డి




## సామాజిక, ఆర్థిక హక్కులకై ఐక్యంగా ఉద్యమిద్దాం




## ఉద్యమనేతలకు అభినందనలు


ఎన్నికల కమీషనర్ ద్వివేదికి యుటిఎఫ్, పిడిఎఫ్ ప్రాతినిధ్యం


అంబేద్కర్ జయంతి

## ఏవిఎస్ స్మారకోపన్యాసం - విశాఖపట్నం



తెలకపల్లి రవి



ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు



ఏవిఎస్‌కి నివాళులర్పిస్తున్న రాష్ట్ర నాయకత్వం


రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ

## దాచూరి స్మారకోపన్యాసం - తిరుపతి


ప్రొ॥ హారతి వాగీశన్



ఎమ్మెల్సీ వి.బాలసుబ్రహ్మణ్యం


పాల్గొన్న ఉపాధ్యాయులు, కార్యకర్తలు


రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి

# ఐక్య ఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

మే - 2019

సంపుటి-45 సంచిక : 05



## సంపాదక వర్గం

టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వర రావు

ప్రధాన సంపాదకులు

పి.బాబురెడ్డి సంపాదకవర్గ సభ్యులు

షేక్ సాబ్జీ సంపాదకవర్గ సభ్యులు

కె.సంజీవరెడ్డి సంపాదకవర్గ సభ్యులు

యం.వెంకటేశ్వరరెడ్డి సంపాదకవర్గ సభ్యులు


ఈ సంచికలో...


| | | |
|---|---|---|
| జాతీయం-అంతర్జాతీయం | - | 04 |
| స్ఫూర్తిదాత దాచూరి | - | 05 |
| దాచూరి స్మారకోపన్యాసం | - | 07 |
| వేసవిలో ఏమి చేయాలి? | - | 08 |
| ఏవిఎస్ స్మారకోపన్యాసం | - | 09 |
| మార్క్సిజం పార్టీ కాదు.... | - | 11 |
| సదస్సులు - సమావేశాలు | - | 13 |
| ఎమ్మెల్సీల అభినందన సభ | - | 18 |
| ప్రశ్నోత్తరాలు | - | 19 |
| ఉద్యమవార్తలు | | |
| అంబేడ్కర్ & జగ్జీవన్‌రాం జయంతి.... | - | 21 |
| సమస్యలపై ప్రాతినిధ్యాలు | - | 24 |
| మే డే ఉత్సవాలు | - | 26 |
| దాచూరి వర్ధంతి సభలు | - | 29 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | - | 34 |



| | | |
|---|---|---|
| దశాబ్దిచందా | : | ₹ 1250-00 |
| 5 సం॥ చందా | : | ₹ 650-00 |
| సం॥ చందా | : | ₹ 150-00 |
| విడిప్రతి | : | ₹ 15-00 |

Union Bank online

A/c No.346402010025027

IFSC Code : UBIN0534641



ఐక్య ఉపాధ్యాయ

యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి

గవర్నర్‌పేట, విజయవాడ-520002

Ph.No. : 9494112533

: 0866-2973763

Website : www.aputf.org.

E-mail : ikyopadhyaya1975@gmail.com


# కార్మిక చట్టాలు నిర్వీర్యం

దేశంలోని శ్రామిక ప్రజానీకానికి అండగా ఉండటానికి పలు కార్మిక చట్టాలు రూపొందించబడినాయి. శ్రామిక ప్రజలు అంటే కేవలం కర్మాగారాలలో, పొలాలలో పనిచేసేవారు మాత్రమే కాదు. మేధో శ్రామికవర్గం కూడా వున్నారు. శ్రామికులు ఎవరైనా వారి శ్రేయస్సుకు పాటుపడాల్సిన పాలకులు కాలక్రమేణా కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ, శ్రమ దోపిడీని చేయటమే కాక, పెట్టుబడిదారి వర్గానికి కొమ్ముకాస్తున్న వైనం ప్రత్యక్షంగా కనిపిస్తున్నది.

సంఘటిత రంగంలో ఉన్నవారి పరిస్థితి కన్నా అసంఘటిత రంగంలోని కార్మికుల పరిస్థితి మరీ తీసికట్టుగా ఉంది. మేడే రోజు మాత్రము ప్రతి ఒక్కరూ మేమే పెద్ద కార్మికులం అని చెప్పకోవటం మినహా కార్మికులకు ఒరగబెట్టింది ఏమీలేదు. 1990 దశకం నుండి దేశంలో అమలవుతున్న సరళీకరణ ఆర్థిక విధానాలు పెట్టుబడి దారులకు మరింత భరోసా కల్పించేవిధంగా, శ్రామికులను దోపిడీ చేసేవిధంగా ఉన్నాయనటంలో సందేహంలేదు.

గడచిన 5 సం॥ల కాలంలో దేశంలో కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసినంతగా గతంలో ఎన్నడూ జరగలేదు. నయా ఉదారవాద ఆర్థిక విధానాలు శ్రామిక జీవుల స్థితిగతులను మరింత దిగజార్చాయి. పని గంటలు అనే మాటకు అర్థమే లేకుండా పోయింది. ఐ.టి. తదితర రంగాలలో 24 గంటలూ పనిచేయాల్సిన పరిస్థితి వచ్చింది.

రైతుల పరిస్థితి అధ్వానంగా మారింది. సాగు పెట్టుబడి విపరీతంగా పెరిగింది. పంటకు గిట్టుబాటు ధర లేదు. పంటల భీమా అమలు కావడం లేదు. వ్యవసాయ కూలీల పరిస్థితి దారుణం, మరీ ముఖ్యంగా శ్రామిక మహిళ పరిస్థితి దయనీయంగా వుంది.

కనీసం వేతన చట్టం అమలుకు నోచుకోవటం లేదు. ఉద్యోగాల్లో సైతం రెగ్యులర్ నియామకాలు తగ్గిపోయాయి. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఖ్య పెరిగి పోతోంది. ప్రభుత్వరంగం కుచించుకుపోతోంది.

పాఠశాల విద్యారంగంలో ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సంఖ్య గణనీయంగా వుంది. ఇంటర్ విద్యలో వారిదే అత్యధిక సంఖ్య. శ్రమదోపిడీకి గురి అవుతూ హక్కులు కాలరాయబడుతున్న వారిలో వారు కూడా వున్నారు. వారి సమస్యలపై కూడా ప్రజా సంఘాలు దృష్టి సారించాల్సిన అవసరం వుంది.

ప్రస్తుతమున్న పాలకులు కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ కార్మిక చట్టాలని నిర్వీర్యం చేయటమే లక్ష్యంగా పనిచేసాయి.

మేడే కేవలం వేడుకకాదు, శ్రామిక పోరాటాలకి చిహ్నం. ఎన్నికల అనంతరము ఏర్పడే ప్రభుత్వాలు కార్మిక చట్టాలని అమలు చేయడంలో చిత్తశుద్ధిని చూపిస్తాయని, శ్రామిక ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తాయని ఆశిద్దాం.

# జాతీయం అంతర్జాతీయం

### పెప్సికో వర్సెస్ రైతు

మనదేశంలో రైతు తన నేలపై ఏ పంట పండించుకోవాలి నిర్ణయించుకునే హక్కు, స్వేచ్ఛ లేని వైపరీత్యం ఎప్పుడైనా చూసామా? అభివృద్ధికి నమూనాగా చెప్పుకుంటున్న గుజరాత్ లో పెప్సికో కంపెనీ "నా పంటను నువ్వు ఎలా పండిస్తావ్" అంటూ కోర్టుకెక్కి కోటి రూపాయలు కట్టమంటోంది.

పెప్సికో తన Lays chips లో ఉపయోగించే బంగాళా దుంపలు పండించిన సబర్ కాంతా, ఆరవెల్లి జిల్లాల్లో నలుగురు రైతులపై 4.2 కోట్లకు కోర్టులో దావా వేసింది. తాను పేటెంట్ చేసుకున్న FC5 రకం బంగాళాదుంపలు పండించడం ప్లాంట్ వెరైటీ ప్రొటెక్షన్ (pvp) హక్కుల ఉల్లంఘనగా పేర్కొంది. అయితే రైతులకు మద్దతుగా 190 మంది ఉద్యమకారులు, రైతు సంఘాలు నిలబడి పెప్సికో కేసు విరమింప చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని నిలదీశారు. AIKS ప్రధానకార్యదర్శి "ఇది డబ్ల్యుటివో రాజ్యంలో కార్పొరేట్ దోపిడీ గురించిన ఒక నమూనా కేసు"గా వర్ణించారు. Lays chips బహిష్కరించడంటూ పిలుపునిచ్చారు.

చివరకు దేశవ్యాప్తంగా రైతు, రైతు సంఘాల నిరసనతో ప్రపంచ దేశాలలో తన పరువు పోవడంతో పెప్సికో వెనక్కి తగ్గింది. వివాదాన్ని సానుకూలంగా పరిష్కరించుకుంటామని కంపెనీ ప్రతినిధి తెలిపారు.

ఇటీవల కాలంలో మద్దతు ధర కోసం ప్రభుత్వంతో పోరాటానికి సిద్ధపడిన రైతులు, ఇప్పుడు బడా కార్పొరేట్ కంపెనీ తో పోరాడుతూ భారతదేశ ఉద్యమాలకు ఒక దిక్సూచిగా నిలబడ్డారు.

### బొలీవియాలో ఉద్యోగుల వేతనాల పెంపు! మంత్రుల వేతనాల స్తంభన!!

ద్రవ్యోల్బణ పరిస్థితులు ఉన్నప్పటికీ ఉద్యోగుల, కార్మికుల వేతనాలు పెంచుతున్నట్లు బొలీవియా అధ్యక్షుడు మొరల్స్ ప్రకటించారు. దీనితో పాటు తన మరియు తన మంత్రివర్గ సహచరుల వేతనాల పెరుగుదలను స్తంభింప చేస్తున్నట్లు ఆయన చెప్పారు. బొలీవియా లోని ప్రధాన కార్మిక సంఘం COB తో జరిగిన భేటీలో ఆయన మాట్లాడుతూ" కార్మికుల డిమాండ్లపై తానెప్పుడూ సానుకూలంగా వ్యవహరిస్తానని" తెలిపారు. వేతనాల పెంపుదల ఎప్పుడూ ద్రవ్యోల్బణానికి దిగువన ఉండదని, ఉద్యోగ- కార్మికులకు, పెట్టుబడులకు మధ్య సమతుల్యత పాటించాల్సిన అవసరం ఉందని చెప్పారు.

మొరెల్స్ 13 ఏళ్ల పాలనా కాలంలో కార్మికుల కనీస వేతనాలు 372% మేర పెరగడం విశేషం. ఇదే కాలంలో ఆర్థిక వ్యవస్థ 327% అభివృద్ధి చెందింది. 2006లో మొరల్స్ అధికారంలో వచ్చేటప్పటికీ లాటిన్ అమెరికాలో పేదదేశంగా వుండిన బొలీవియా, బ్రహ్మండమైన ఆర్థిక ప్రగతి సాధించింది. పేదరికాన్ని రికార్డు స్థాయిలో తగ్గించింది.

### ఖగోళ పరిశోధనలో మరో ముందడుగు

కదులుతున్న నక్షత్రరాశులను గమనించడం మొదలు పెట్టిన మానవుడు విశ్వాంతరాళంలో కోటానుకోట్ల మైళ్ల దూరంలో జరుగుతున్న అద్భుతాల్ని నేడు వీక్షించగలుగుతున్నాడు. చూడలేని దానిని చూడడం ఎలాగా అని ఇటీవల కాలంలో శాస్త్రవేత్తలు తలలు బద్దలు కొట్టుకుంటూ ఉండినారు. స్థలకాలాల్ని మింగేసే బ్రహ్మండ రాక్షసి" బ్లాక్ హెూల్" ను ఎలా చూడాలో మేధోమధన పడుతూ ఉండినారు.



సిహెచ్.శ్రీహరి
రాష్ట్ర కార్యదర్శి

ఇప్పుడు 54 మిలియన్ల కాంతి సంవత్సరాల దూరంలో M87 బ్లాక్ హెూల్ ను, దానిచుట్టూ ఎరుపు, పసుపు రంగులతో ఆవరించి ఉన్న ఈవెంట్ హారిజన్ ను చూడగలిగారు. ఖగోళ భౌతిక శాస్త్రంలో దీన్ని ఒక అద్భుత విజయంగా శాస్త్రవేత్తలు కొనియాడుతూ "చూడలేనిదాన్ని చూడగలిగేమ"ని మహదానందంతో చెప్పుకొచ్చారు. 1915లో ఐన్ స్టీన్ సాపేక్ష సిద్ధాంతం ఊహించిన విషయాలు రూఢీ అయినట్లు ప్రకటించారు. 200 మంది శాస్త్రవేత్తలు 2012 నుండి వాషింగ్టన్, బ్రస్సెల్స్, షాంఘై, తైపీ, టోక్యోలలో ఏర్పరచిన ఈవెంట్ హారిజన్ టెలిస్కోపు (EHT)ల సమన్వయంతో వెలికి తీయగలిగారు.

### ప్రపంచ మీడియా హీరో అసాంజే అరెస్ట్

21వ శతాబ్దపు ప్రపంచ మీడియా హీరో, వికీలీక్స్ వ్యవస్థాపకుడు జూలియన్ అసాంజే, ఈక్వెడార్ రాయబార కార్యాలయం ఆశ్రయం నిరాకరించడంతో అరెస్టు కాబడ్డాడు. స్వీడన్ బెయిలు తప్పించుకున్న కేసులో 50 వారాల జైలుశిక్ష విధించబడి ఇంగ్లండులోని బెల్మార్షా జైల్లో నిర్బంధించబడ్డాడు. సామ్రాజ్యవాద దుర్మార్గాల్ని బయట పెట్టిన మరొక whistle blowyer స్నోడెన్ "వీడియో స్వేచ్ఛకు ఇది ఒక చీకటి దినం"గా అభివర్ణించారు. ప్రపంచ మేధావి నోమ్ చామ్ స్కీ ఇదొక "కళంకం" గా చెప్పుకొచ్చారు.

అసాంజే 2007లో అమెరికా సైనికులు ఇరాక్ అసహాయ పౌరులపై బుల్లెట్ల వర్షం కురిపిస్తూ నవ్వుకొంటున్న collateral murder వీడియోను వెలికి తీసి చూపడంతో సంచలనం అయింది. దీంతో అమెరికాకు ముచ్చెమటలు పోశాయి. తేరుకునే లోపు లక్షలాది కేబుల్స్ సామ్రాజ్యవాద దుర్మార్గాల పై విడుదలయ్యాయి. కెన్యా బూటకపు ఎన్కౌంటర్లు, గ్వాంటెనామో దీవుల్లోని జైళ్లలో అమాయకుల చిత్రహింసలు, స్విస్ బ్యాంకుల్లో నల్ల ధనం, ఆఫ్ఘన్ యుద్ధం, ప్రపంచ నాయకుల వ్యక్తిగత సమాచారం,లక్షలాది దౌత్య కేబుల్స్ వెల్లడికావడంతో దేశ దేశాల ప్రభుత్వాల పీఠాలు కదిలాయి.

"ప్రస్తుత పాలక వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేయాలి. అందుకొరకు అందుబాటులో ఉన్న టెక్నాలజీని ఉపయోగించుకోవాలి. పారదర్శకము, ప్రజా అనుకూలమైన పరిపాలన వ్యవస్థ కొరకు కృషి చేయాలి. యుద్ధం వల్ల ప్రతిరోజు జరుగుతున్న భయోత్పాతం, దురాగతాలు, మానవవధలు, పిల్లల, తిరుగుబాటు దారుల మరణాలు, వేలాది యుద్ధ నేరాలను జవాబు దారీతనం కొరకు బట్టబయలు చేయాల్సిన అవసరం ఉందం"టాడు అసాంజే.

సామ్రాజ్యవాదానికి ఎదురు నిలబడి వీరోచితంగా అసాంజే బట్టబయలు చేసిన విషయాల పట్ల అవగాహన లేకపోవడంతో భారత్ లో అసాంజే అరెస్టు పట్ల నిరసనలు జరగడం లేదనే విమర్శ కూడా ఉంది. అమెరికాకు అప్పగించే ప్రమాదం ఎదుర్కొంటున్న నేపథ్యంలో అసాంజేకు మద్దతుగా నిలబడాల్సివుంది.

# స్ఫూర్తి దాత దాచూరి




**ఎం.ఎ.కె.దత్**
**యుటియఫ్ సీనియర్ నాయకులు**

2019 మే 2 వ తేదీకి రామిరెడ్డిగారు మనకు దూరమై 3 సం॥ పూర్తి అవుతోంది. రాష్ట్ర కార్యాలయంలో మేము చేస్తున్న ప్రతిపనిలోనూ మేము ఆయన్ను తలచుకోని సందర్భం చాలా అరుదు కనుక అప్పుడే మూడేళ్ళా అనిపిస్తోంది. కార్యకర్తలతో మాట్లాడేటప్పుడు, ఉపాధ్యాయుల సమస్యలు చర్చించేటప్పుడు, పత్రిక పనిలోనూ, ప్రతి విషయంలోను ఆయన మామధ్య ఉండి హెచ్చరిస్తున్నట్లు, సూచనలు చేస్తున్నట్లు ఉంటుంది. సంఘ ఆవిర్భావం నుండి సభ్యునిగా ఉన్నా 1981 నుండి వెంకటస్వామి గారు, రామిరెడ్డిగారు, మైనేని గారితో కలిసి పని చేసే అవకాశం లభించింది. 1984 నుండి 2సం॥ రామిరెడ్డిగారితో హైదరాబాద్ ఆఫీసులో పూర్తి కాలపు కార్యకర్తగా పని చేసినపుడు ఆయన పనివిధానం, క్రమశిక్షణ దగ్గరగా చూసే అవకాశం కలిగింది. రామిరెడ్డిగారి 3వ వర్ధంతి సందర్భంగా కార్యకర్తలుగా మాకు ఆయన చేసిన సూచనలు, అనుభవాలు ఈ తరం కార్యకర్తలతో పంచుకోవటానికి చేస్తున్న ప్రయత్నం ఇది.

సమాజం గురించి, సమాజ మార్పుగురించి ఆలోచించే ఏ సంఘానికైనా 'కేడర్'ముఖ్యం. కేడర్ అంటే సంఘ లక్ష్యాల సాధనకు త్యాగంతో పని చేసే కార్యకర్తలు. అలాంటి కార్యకర్తలను ఎంపిక చేసుకోవటం,వారికి తర్ఫీదు ఇవ్వటం, వారిని నిలబెట్టుకోవటం సంఘం, సంఘనాయకుల బాధ్యత. మన సంఘ నిర్మాతలు అలా కృషి చేశారు కనుకనే ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్‌కు బలమైన కేడర్ లభించింది. మన సంఘం అనేక ఆటుపోట్లు తట్టుకొని పోరాట సంఘంగా నిలిచింది. ప్రత్యేకించి రామిరెడ్డిగారు కేడర్‌ను తయారు చేయటంలో ప్రతి అంశంలో ప్రత్యేక శ్రద్ధ వహించేవారు. సంఘ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే సభ్యుల్ని గుర్తించటం, వారికి పని కేటాయించటం, వారి పనిని అంచనా వేయటం, వారి పనిలోనూ, వ్యక్తిగత విషయాలలోనూ గల లోపాలను సరిచేయటంలో ఆయన నేర్పరి. కార్యకర్త సమయపాలన చేయాలని, ఇతర సభ్యులకు ఆదర్శం కావాలనేవారు. తాను అదే ఆచరించేవారు. కార్యకర్తకు, నాయకునికి బాధ్యతలో తేడాగాని పనిలో కాదని చెప్పేవారు, అందుకే కార్యకర్త అధ్యయనానికి సమయం కేటాయించాలని చెప్పేవారు. "అధ్యయనానికి సమయం దొరకటంలేదండీ! సమస్యలు, స్కూలు పనితోనే సరిపోతోందని" అంటే "అది నీ ప్రణాళికలో లోపం. ఒక సారి ఆలోచించు నిజానికి నువ్వు చేయాలనుకొన్న అన్ని పనులూ చేస్తున్నావు. చదవటం దగ్గరకు వచ్చేసరికి బద్ధకిస్తూ పక్కన పెడ్తున్నావు. ఎలాంటి పరిస్థితుల్లోనూ రోజులో కనీసం 1/2 గం॥ చదవాలని నిర్ణయం తీసుకొని పాటించి చూడు" అనేవారు. "అధ్యయనం చెయ్యకుండా పత్రికల్లో హెడ్‌లైన్స్ చదివి ఉపన్యాసాలు ఇవ్వటం సరికాదు. నీ ఎదుట చెప్పకపోయినా వెనక విమర్శిస్తారు. అది నీకే కాదు సంఘానికి నష్టం" అనేవారు. ఆ సూచనలే నాలాంటి కార్యకర్తలు ఈ మాత్రమైనా అధ్యయనం చేయటానికి ఉపయోగపడ్డాయి. కార్యకర్తకు ఎదురయ్యే మరో ప్రధాన సమస్య కుటుంబ సభ్యుల నుండి సహకారం. "తోటి ఉపాధ్యాయులు కుటుంబ సభ్యుల కోసం కేటాయించేంత సమయం ఒక కార్యకర్త కేటాయించలేడు. కాబట్టి మనం కుటుంబ సభ్యులకు భరోసా ఇవ్వాలి" అనేవారు. రామిరెడ్డిగారు సంఘం లో పని చేసే ముఖ్య కార్యకర్తల ఇండ్లలో ఆత్మీయుడు. ఆయన మాట, ఆయన సలహా కుటుంబ సభ్యులకు ధైర్యాన్నిచ్చేవి. "నీ భర్త లేదా మీ తండ్రి సమాజానికి చాలా చేయగలడు. చేస్తున్నాడు సంఘం మీ వెంట ఉంటుందని" ధైర్యం చెప్పేవారు. ఆచరణలో అనసూయమ్మగారిని సంఘ కార్యకర్తగా తయారు చేశారు. అందుకే యుటియఫ్ కార్యకర్తల కుటుంబాల నుండి సమాజం కోసం పనిచేసే కార్యకర్తలు వచ్చారు. మహాసభలకు, విద్యా గోష్ఠులకు కుటుంబసభ్యులతో రమ్మని ప్రోత్సహించేవారు. తన భర్త ఎలాంటి సంఘంలో పనిచేస్తున్నాడో తెలుసుకోవటమే కాదు అక్కడ గొప్ప నాయకులు మాట్లాడే విషయాలను కూడావారు తెలుసుకొంటారని ఆయన నమ్మకం. పాతతరం కార్యకర్తలు, నాయకులకు ఇది ఒక మధుర స్మృతి. యస్‌టిఎఫ్‌ఐ మహాసభలకు వెళ్ళినపుడు ఆ రాష్ట్రంలో చారిత్రాత్మక, పర్యాటక స్థలాలు చూపటం, ఆ ప్రజలజీవన విధానం చెప్పటం ఆయన ప్రత్యేకత.

ఒక కార్యకర్త లేదా నాయకుడు సమస్యలపై ఎంత లోతైన అధ్యయనం చేయాలో ఆయన చెప్పేవారు. ఒక అధికారి వద్దకు వెళ్ళినపుడు కార్యకర్త ఎలా ఉండాలో వివరంగా చెప్పేవారు. నేను హైదరాబాద్ కార్యాలయానికి పూర్తికాలపు కార్యకర్తగా వచ్చినపుడు "నువ్వు మన సంఘ రాష్ట్ర కార్యదర్శివి వ్యక్తివికాదు. నీ డ్రెస్, నీ మాటా, నీ ప్రాతినిధ్యాన్ని అధికారులు గమనిస్తారు. అది సంఘానికి నష్టం చెయ్యకూడదు" అని ఆయన చెప్పిన మాటలు ఈ నాటికీ నాలాంటి కార్యకర్తలకు హెచ్చరికలుగా ఉంటాయి. సంఘంలో ఉన్నాం కనుకనే మనకు ఈ గౌరవం. లేకపోతే లక్షలాది టీచర్లలో మనమూ ఒకరం. ఒక ప్రాతినిధ్యం చేసేప్పుడు దాంట్లో పేర్కొన్న అన్ని ప్రభుత్వ ఉత్తర్వులనూ చదవాలని, వాటిని దగ్గర పెట్టుకోవాలనీ

సూచించేవారు. "అధికారికి మనం వివరించిన తర్వాత ఏ అనుమానమూ రాకూడదు. యుటిఎఫ్ వాళ్ళు అన్నీ అధ్యయనం చేసిచెప్తారు అనేట్లు ఉండాలి" అనేవారు.

విద్యారంగానికి చెందిన వివిధ డాక్యుమెంట్లు ఎలా చదవాలో, ఏ వర్గ ప్రజలకు అవి అనుకూలంగా ఉన్నాయో, మనం దేశంలోని కోట్లాది పేదల పక్షం కనుక వారికి హానికలిగించే అంశాలను ఎలా వ్యతిరేకించాలో చెప్పేవారు. విద్యావిషయిక అంశాలు ఎక్కడ దొరికినా వెంటనే జిరాక్స్‌తీయించి "ఇది నువ్వు చదువు" అనేవారు. అధ్యయనం ఆయన నిత్య జీవితంలో ఒక భాగం. అభ్యుదయ సాహిత్యం ఎక్కడ దొరికినా చదవాలి అనేవారు. వివిధ వార్తా పత్రికలు కొని ఎక్కడ మంచి కథ వచ్చినా "ఇది మనకు ఉపయోగపడవచ్చు" అనేవారు. రీ గ్రూపింగ్ స్కేళ్ళు రూపొందిం చినపుడు మన రాష్ట్రంలో స్కేల్సు, ఇతర రాష్ట్రాల స్కేల్సు, అర్హతలు అధ్యయనం చేయటం, మాతో చర్చించటం ఇప్పటికీ గుర్తు.

ప్రతి కార్యకర్త మంచి ఉపాధ్యాయుడు కావాలనేవారు. "నువ్వు నీ పాఠశాలలో నీతోటి ఉపాధ్యాయుల్లో, పిల్లల్లో, వారి తల్లిదండ్రులలో మంచి పేరు తెచ్చుకొంటేనే నిన్ను నమ్ముతారు. కనుక మంచి ఉపాధ్యాయుడివి కావాలి. అప్పుడే సంఘ పనులకోసం నువ్వు సెలవు పెట్టినపుడు వారు నీకు సహకరిస్తారు." అని ఆయన చెప్పిన మాటలు ఉద్యోగ కాలంలో అనుభవపూర్వకంగా తెలుసుకొన్నాము. సంఘం స్థాపించిన ప్రారంభ సంవత్సరాలలో ఉద్యమ తరగతులు నిర్వహిస్తున్నపుడు ప్రాథమిక వైద్య విషయాలైన బిపి కొలవటం, ఇంజక్షన్ చేయటం వంటివి ఆసక్తిగల కార్యకర్తలకు చెప్పేవారు. "మనం పని చేస్తున్న మారుమూల గ్రామాలలో ప్రజలకు వెంటనే అవసరమైన వైద్యం గురించి తెలుసుకొంటే ఉపాధ్యాయులుగా ప్రజల మద్దతుతోపాటు వారి ప్రేమను చూరగొంటాము. ఇది మేము ఉపాధ్యాయ వృత్తిలోకి వచ్చినపుడు డా॥ రామ్ (సుందరయ్యగారి సోదరులు) ఇచ్చిన శిక్షణ" అని చెప్పారు. అలా ఒక సాధారణ ఉపాధ్యాయుణ్ణి కార్యకర్తగా తయారు చేయటం రామిరెడ్డిగారి ప్రత్యేకత.

మహిళా కార్యకర్తలను గుర్తించి, వారిని నాయకత్వ స్థానానికి సిద్ధం చేయటానికి వివిధ స్థాయిల్లో సంఘ ప్రధాన బాధ్యులు ప్రత్యేక కృషి చేయ్యాలనే వారు రామిరెడ్డిగారు. ఆఫీసు బేరర్లకు బాధ్యతలు కేటాయించేప్పుడు మహిళా ఆఫీసుబేరర్లకు అదనంగా కుటుంబ బాధ్యతలుంటాయని గుర్తించాలనేవారు, మహిళలు ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొని, నిర్ణయాల్లో భాగస్వాములు కావాలంటే సమావేశాల నిర్వహణలో సమయపాలన పాటించాలని చెప్పేవారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ, మహిళా కార్యకర్తలకు వారి ప్రోత్సాహం, సహకారం అందేట్లు కృషి చేయాలనేవారు. ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్‌లో గర్వించ తగిన స్థాయిలో మహిళా నాయకత్వం ఉందంటే రామిరెడ్డిగారి కృషి ఫలితమే!

ముగింపులో ఒక విషయం చెప్పాలి. పూర్తి కాలపు కార్యకర్తగా 2 సం॥ కాలం ఆయనతో ఉన్నకాలంలో నాయకులు హంగూ ఆర్భాటం లేని జీవితాన్ని ఎలా గడుపుతారో దగ్గరగా చూశాను. చెన్నుపాటిని గురించి విన్నాం. ఏవియస్, డిఆర్ఆర్, మైనేనిలలో చూశాం. రామిరెడ్డిగారు పూర్తికాలపు కార్యకర్త జీవితం ఎంత సాధారణంగా ఉండాలో, ఖర్చులు ఎలా పొదుపుగా చేయాలో మా కుటుంబ సభ్యులకు చేసిన సూచనలు ఈనాటికీ మాకు ఆచరణ యోగ్యంగానే ఉన్నాయి.

కాలం పరుగెత్తుతోంది. ప్రపంచీకరణ ప్రభావం మన సంఘంపైనా పడుతోంది. సంఘానికి సమయం కేటాయించేందుకు ఇతర వ్యాపకాలు అడ్డువస్తున్నాయి. ఈ సమయంలో మన సంఘ ఆశయాలను నిలబెట్టి సంఘాన్ని ఉన్నతస్థాయిలో నిలబెట్టే కార్యకర్తలను తయారు చేసుకోవటం ఏమంత సులభంకాదు. అయినా యుటిఎఫ్ ఈ అవరోధాన్ని దాటి ముందుకు వెళ్తుందని, ఉద్యమ నిర్మాతల కలలను సాఫల్యం చేస్తుందని రామిరెడ్డిగారి వర్ధంతి సందర్భంగా ఆ నేతకు నివాళులర్పిస్తూ ప్రతిజ్ఞ చేద్దాం. ☯

**సౌజన్యం: వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్**

## వాట్సాప్ ఫోటోలు పంపవద్దు

ఐక్యఉపాధ్యాయకు కార్యక్రమాల ఫోటోలను వాట్సాప్‌లో పంపిస్తున్నారు. ఆ ఫోటోలు తక్కువ రిజల్యూషన్ ఉండటం వలన ప్రచురించడం ఇబ్బందిగా ఉంది. కావున కెమేరా ఫోటోలను మెయిల్ ద్వారా పంపగలరు. **–సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ**

## సకాలంలో వార్తలు పంపడి

ఐక్యఉపాధ్యాయకు పంపే వార్తలు, ఫోటోలు ప్రతినెల 30/31 తేదీలలోపు పంపగలరు. ఆ తదుపరి వచ్చినవి ప్రచురణకు తీసుకొనుట సాధ్యపడదు. **సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ**

# SMS Alert

**చందాదారులకు విజ్ఞప్తి :**

**"ఐక్యఉపాధ్యాయ"** మాస పత్రిక చందాదారులుగా వున్న వారు మీ చందా నంబర్, పేరు, జిల్లా, ఫోన్ నెంబరు పోస్టు కార్డు / ఇ-మెయిల్ ద్వారా పంపగలరు. ప్రతినెల పత్రిక 11,12 తేదీలలో పోస్టు చేయడం జరుగుతుంది. వెంటనే మీ ఫోన్ నెంబర్ మెసేజ్ వస్తుంది.

పైన తెలిపిన వివరాలతో పాటు ఒక సంవత్సరం / 5 సం॥లు / 10 సం॥లు / ఏజెన్సీ ఏదైనా వివరంగా కూడా తెలుపగలరు.

**ఉత్తరాల ద్వారా...**

**"ఐక్య ఉపాధ్యాయ"** యుటియఫ్ ఆఫీస్, 27-31-11 పాలపర్తివారి వీధి, గవర్నరుపేట, విజయవాడ-520002.

**ఇ-మెయిల్ : ikyopadhyaya1975@gmail.com**కి పంపవచ్చు. – సంపాదకవర్గం




# విద్య ద్వారానే సామాజిక సమానత్వం

## దాచూరి వర్ధంతి సభలో వక్తల ఉద్ఘాటన

అందరికీ నాణ్యమైన, సమానమైన విద్య అందించడం ద్వారానే సమాజంలో సామాజిక సమానత్వం సాధించగలమని ప్రొ॥ హోరతి వాగీశన్ పిలుపునిచ్చారు.

యుటియఫ్ నిర్మాత, ఎస్‌టిఎఫ్ఐ వ్యవస్థాపక ప్రధానకార్యదర్శి అమరజీవి దాచూరి రామిరెడ్డి 3వ వర్ధంతి సందర్భంగా తిరుపతిలో జరిగిన స్మారకోపన్యాస సభలో నల్సర్ యూనివర్శిటీ ప్రొఫెసర్ హోరతి వాగీశన్ ముఖ్య అతిథిగా పాల్గొని "సమాన విద్య అందించడంలో సాధక బాధకాలు" అంశంపై స్మారకోపన్యాసం చేశారు.

యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ అధ్యక్షతన జరిగిన ఈ సభలో వాగీశన్ మాట్లాడుతూ అందరికీ సమానమైన విద్య ఉమ్మడి బడి (కామన్ స్కూలు)లోనే సాధ్యమవుతుందని అన్నారు. అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా అన్ని వర్గాల పిల్లలు ఒకే బడిలో చదువుతుంటే భారత దేశంలో మాత్రం చిన్నప్పటినుండే కులాలవారీగా, వర్గాలవారీగా విభజించి పాఠశాలలు ఏర్పాటు చేశారని అందువల్ల విద్యార్థుల్లో బాల్యం నుండే అంతరాలు ఏర్పడుతున్నాయి. భారత రాజ్యాంగంలో చెప్పిన రాజకీయ, సామాజిక, ఆర్థిక సమానత్వం దేశంలో ఎలా అమలవుతుందో ఉపాధ్యాయులు ఆలోచించాలని అన్నారు.

ఒకప్పుడు ప్రజా భూమి గురించి మాట్లాడుకునేవారు భూ పంపిణీ గురించి ఉద్యమాలు నడిచాయి. కానీ ఇప్పుడు చదువు గురించి జ్ఞానం గురించి మాట్లాడుకుంటున్నారు. చదువే ఆస్తిగా భావిస్తున్నారు. అందరికీ నాణ్యమైన విద్యను అందిస్తామని పాలక వర్గాలు చెప్పాయి. రాజ్యాంగంలో చేర్చారు. కాని అమలులో ఎలా ఉంది ఆలోచించాలి. నాణ్యమైన విద్య అంటే ఉద్యోగం కోసం, ఇంగ్లీషు మాట్లాడడం కోసం చెప్పేదికాదు. నాణ్యమైన విద్య అంటే ప్రశ్నించే సామర్థ్యం, భావవ్యక్తీకరణ సామర్థ్యం, సామాజికీకరణ సామర్థ్యం కల్గించే అయి ఉండాలి.

కాని నేడు ఓటమిని భరించలేక ఆత్మహత్యలు చేసుకునేదిగా ఉంది. బడిలో ఆటలు చచ్చిపోయాయి. ఆత్మహత్యలు పెరిగాయి. గెలుపు ఓటమిలు అంగీకరించే సామర్థ్యం లేక చిన్న వయస్సులో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

సంస్కరణలతోపాటు వచ్చిన నూతన ఆర్థిక విధానాలు, నూతన విద్యా విధానాలు చదువును జ్ఞానంగా కాక కేరీర్ కోసం గొంతులు కోసుకునే పోటీ వ్యవస్థగా మార్చివేసాయి.

ఉపాధ్యాయులు చక్కగా పాఠాలు బోధించడమే కాదు వారితో స్వేచ్ఛగా మాట్లాడుతున్నామా? వారి భావనను వ్యక్తీకరించే అవకాశం ఇస్తున్నామా? ఆలోచించాలి. పిల్లల భాషలో మనం మాట్లాడగలగాలి.

కాని ఇప్పుడు పిల్లలు కూడా ఇంగ్లీషు భావాలు వ్యక్తీకరించాల్సిన స్థితి వచ్చేసింది. మొదట తన భాషలో మాట్లాడితే ఆ తర్వాత ఏ భాషలో అయినా సులభంగా మాట్లాడడం వస్తుంది. ఈ లాజిక్ వదిలేసి ఇంగ్లీషులో మాట్లాడటమే జ్ఞానంగా చూస్తున్నాము.

ఒకప్పుడు గ్రామంలో అన్ని వర్గాలకు కలిసి ఒకే బడి ఉండేది. అక్కడ పిల్లల మధ్య సామాజికీకరణ జరిగేది. మేం ఎందుకు అలా ఉన్నాం. అందరిలీ ఎందుకులేము అని ఆలోచించే వారు.

ఇప్పుడు అలాకాదు ఆర్థిక స్థాయిని బట్టి పాఠశాలలకు వెళ్తున్నారు. గ్రామాల్లో భూస్వాములు, రాజకీయ నాయకులు, ధనవంతులు ఆ తర్వాత ఉద్యోగులు, ఉపాధ్యాయులువారి పిల్లలను స్థాయికి తగిన పాఠశాలలకు పంపేశారు. అక్కడ నుండే అంతరాలు పెరిగాయి.

**(తరువాయి 10వ పేజీలో)**

# వేసవిలో ఏమి చేయాలి



సి.వి.కృష్ణయ్య
జనవిజ్ఞాన వేదిక

వేసవి సెలవులు ఇచ్చారంటే పిల్లలకు పండగవచ్చినట్లే. బడి నుండి చదువుల నుండి విముక్తి లభించడంతో పిల్లలు ఊపిరి పీల్చు కొంటారు. కాని పెద్దలకు టెన్షన్ మొదలవుతుంది. పిల్లల్ని కంట్రోల్ చేయలేక సతమతమవుతూ ఉంటారు. పిల్లలకు కూడా నాల్గు రోజులు సరదాగానే ఉంటుంది. తర్వాత ఏమి చేయాలో తోచక ఇబ్బంది పడుతూ ఉంటారు. బోర్ కొడుతున్నది అంటూ ఉంటారు. పెద్దవాళ్లేమో ఇదే అదనుగా చదువుకోమని పిల్లల్ని భయపెడు తుంటారు. వీలైతే ప్రైవేట్ క్లాసులకు పంపిస్తూ ఉంటారు.

పిల్లలు సెలవుల్లో ఏమి చేస్తే మంచిది? వారి భవిష్యత్తుకు ఎలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయి? ఎలాంటి వాటికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి? ఈ విషయాల గురించి శాస్త్రీయంగా ఆలోచిద్దాం.

**కొత్త ప్రదేశాల సందర్శన :**

పట్టణవాసపు పిల్లలైతే పల్లెటూళ్ళకు వెళ్ళాలి. పల్లెటూరి పిల్లలైతే పట్టణాలకు లేదా మరో దూరప్రాంతపు పల్లెటూరికి వెళ్ళాలి. బంధువులి ఇండ్లకైతే ఇబ్బంది లేదు. విహార యాత్రకైతే జాగ్రత్తలు తీసుకోవాలి.

మానవ జాతి ఆనందం అభివృద్ధి ఇచ్చిపుచ్చుకోవడంలోనే వుంది. ఒక చోటనుండి మరో చోటికి వలసలు వెళ్లడంలోనే ఉంది. పిల్లలు కొత్త ప్రదేశాలు చూడాలి. కొత్త వ్యక్తులతో పరిచయాలు స్నేహాలు వారి ఎదుగుదలకు ఎంతగానో ఉపయోగపడతాయి. తగ్గిపోతున్న బంధుత్వాలను మానవ సంబంధాలను నిలబెట్టుకోవాలి.

కాబట్టి వేసవి సెలవుల్లో కొత్త ప్రదేశాలకు వెళ్లడం కొత్త వ్యక్తులతో పరిచయాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి.

**క్రీడలు :**

క్రీడలు రెండు రకాలు. శారీక క్రీడలు, మేధో క్రీడలు. శారీరక క్రీడలకు మొదటి ప్రాధాన్యతనివ్వాలి. అయితే వేసవి ఎండల కారణంగా మేధో క్రీడలకు ప్రస్తుతం మొదటి ప్రాధాన్యతనివ్వాలి. ఈ మేధో క్రీడలతో పాటు మరుగునపడిపోతున్న మన సాంప్రదాయ ఆటలను పరిచయం చేయడం అవసరం.

(1) చదరంగం (చెస్) (2) చైనీస్ చెక్కర్ (3) పిన్‌బోర్డు (4) క్యారంబోర్డు (5) బిజినెస్ (6) ముక్కుగిల్లే ఆట (7) కుందుదు ఆట (8) తాకులాట (9) నెంబర్లాట (10) వత్తి ఆట (11) దాగుడుమూతలు (12) పులి జూదం (13) గోలీలాట (14) బొంగరాల ఆట (15) నాయకుడిని కొనుక్కోవడం (16) భాషా క్రీడలు (17) ఫజిల్స్ పూరించడం (18) సుడోకులు పూరించడం (19) వివిధ పత్రికల్లో వచ్చే బాల వినోదం.

ఆటల్లో దేనినీ తక్కువ చేసి చూడకూడదు. పేదవారి ఆటలు ధనవంతుల ఆటలు అనే తేడాలు ఆటల్లో ఉండవు.

ఆటలు మానసిక వత్తిడిని తగ్గిస్తాయి. మనస్సుకు ఆహ్లాదాన్ని కల్గిస్తాయి. ఆలోచించే ఆటలు పిల్లల్లో సృజనాత్మక శక్తికి దోహదం చేస్తాయి. ఆలోచించే ఆడే ఆటలు పాఠాలను అర్థం చేసుకోనే శక్తిని పెంపొందింపజేస్తాయి.

**ఆర్ట్స్, క్రాఫ్ట్స్ :**

చిత్రలేఖనం, సంగీతం, నృత్యం, కవిత్వం శిల్పంవంటి లలిత కళలతోపాటు చేతితో చేసే వివిధ రకాల పనులు – బొమ్మలు చేయడం, పేపర్ కటింగ్ వంటివి పిల్లల నైపుణ్య శక్తికి సృజనాత్మక శక్తికి దోహదం చేస్తాయి. స్విమ్మింగ్ కూడా నేర్పించవచ్చు.

**వేసవి శిబిరాలు :**

స్వచ్ఛంధ సంస్థలు, వ్యాపార సంస్థలు వేసవి శిబిరాలు నిర్వహిస్తూ ఉంటాయి. ఇందులో పిల్లల్ని పాల్గొనేటట్లు చేయండి. ఇక్కడ కూడా బడిలో పాఠాల్లా నిర్బందం ఉంటుందేమో గమనించండి. పిల్లల్ని ప్రతిదీ చేయాలని నిర్బందించకూడదు. ఎవరెవరు ఏమి చేస్తున్నారో గమనించడం కూడా నేర్చుకోవడంలో ఒక భాగమే.

**పూర్తి స్వేచ్ఛనివ్వడం :**

పిల్లలు ఏనాటికైనా తమ స్వంత కాళ్లమీద నిలబడాలి. స్వయంగా ఆలోచించడం స్వయంగా నిర్ణయాలు చేయడం. కార్యక్రమాలు నిర్వహించడం, వచ్చిన ఫలితాలకు బాధ్యత వహించడం అనుభవ పూర్వకంగా నేర్చుకోవడానికి ఉపయోగపడతాయి.

అందువల్ల సెలవుల్లో తన స్నేహితులతో కలిసి, ఇరుగుపొరుగు పిల్లలతో కలిసి ఏమేమి చేయదలుచుకొంటారో వారినే చేయ నీయండి. ఒక కన్నువారిపై వేసి గమనిస్తూ ఉండాలి.

**గ్రంధ పఠనం :**

కొంతమంది పిల్లలకు పుస్తకాలు చదివే అలవాటు ఉండవచ్చు. ఎవ్వరితో కలవకుండా కథల పుస్తకాలు, నవలు చదువుతూ వుండ వచ్చు. ఏకాంతంగా వారు ఈ ప్రపంచంలో అనుసంధానమై వున్నారని గ్రహించండి. అది ఒంటరితనంకాదు. వారిపాటికి వారిని వది లేయండి. మీ దృష్టిలో ఏమైనా మంచి పుస్తకాలు ఉంటే పరిచయం చేయండి. అంతేగాని ఇలాంటివి చదవకూడదు అని వ్యతిరేకిం చకండి.

**టి.వీ., ఇంటర్నెట్, సెల్ :**

వీటి విషయంలో తప్పనిసరిగా తల్లిదండ్రులు జాగ్రత్తపడాలి. రోజుకు రెండు గంటలకంటే ఎక్కువ ఉపయోగించకుండా జాగ్రత్త పడండి.

ముఖ్యంగా పిల్లలతో మీరు గడపండి. పిల్లలకిష్టమని స్వీట్లు, రకరకాల పిండి పదార్థాలు చేసిపెట్టి వారి ఆరోగ్యానికి హాని చేయకండి. బజారుకు తీసుకెళ్లి ఐసుక్రీములు, పిజ్జాలు, బర్గర్లు తినిపించి కూల్‌డ్రింక్‌లు తాగించి పిల్లల్ని చెడగొట్టకండి.

పిల్లలు తప్పులు చేస్తూ ఉంటారు. నిరంతరం వాటిని ఎత్తి చూపకండి. ఆ తప్పులన్నీ నేర్చుకోవడంలో ఒక భాగమని అర్థం చేసుకోండి.




# సమాజ మార్పుకు ఉపాధ్యాయులు కృషిచేయాలి

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) వ్యవస్థాపక ప్రధానకార్యదర్శి అమరజీవి అప్పారి వెంకటస్వామి 18వ వర్ధంతి సందర్భంగా రాష్ట్రస్థాయి స్మారకోపన్యాసం సభ విశాఖపట్నం కళాభారతి ఆడిటోరియంలో ఏప్రిల్ 26వ తేదీన యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ అధ్యక్షతన జరిగింది.

ప్రముఖ రాజకీయ విశ్లేషకులు, సాహితీస్రవంతి చైర్మన్ తెలకపల్లి రవి ఈ సభలో "సమకాలీన ధోరణులు – మేధావుల పాత్ర" అనే అంశంపై స్మారకోపన్యాసం చేశారు.

ఉపాధ్యాయులు తలచుకుంటే సమాజాన్ని మార్చగలిగే శక్తి ఉందని, స్వాతంత్ర ఉద్యమకాలం నుండి శ్రీకాకుళం గిరిజన పోరాటం దాకా అనేక ప్రజా ఉద్యమాల్లో ఉపాధ్యాయుల పాత్ర ఉందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. యుటియఫ్ నిర్మాతలో ఒకరైన అప్పారి వెంకటస్వామి స్వప్రయోజనాలకన్నా సమాజ సంక్షేమం గురించి ఆలోచన చేశారని అందుకోసమే నిర్మాణాత్మకంగా యుటియఫ్‌ని నిర్మించారని అన్నారు.

ప్రస్తుత సమాజంలో ఉన్న రాజకీయ, సామాజిక, ఆర్థిక అంశాలపై ఉపాధ్యాయులకు స్పష్టత ఉండాలని, ప్రజాస్వామ్య మనుగడ కోసం రాజ్యాంగ ఫలాలు ప్రజలకు అందేలా మేధావులైన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు కృషి చేయాలని ఆయన అన్నారు.

సమాజంలో నేడు కుల, మత సమస్యలు తీవ్రమవుతున్నాయని, విద్యారంగంలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాల్సినది పోయి ఛాందశీకరణ పెరుగుతోందన్నారు. కార్పోరేటీకరణ, ప్రభుత్వ రంగానికి సవాలుగా మారుతోంది. మహిళలపై ఆంక్షలు, దళితులపై దాడులు, ప్రశ్నించేవారిని దేశద్రోహులుగా ప్రకటించడం జరుగుతోందన్నారు.

మేధావులు అంటే ప్రజలపక్షాన నిలబడే వారు, వివక్షతను, అన్యాయాన్ని ప్రశ్నించే వారుగా ఉండాలన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులకు శాస్త్రీయభావాలు నేర్పాలని, ప్రశ్నించేతత్వం నేర్పాలని పిలుపునిచ్చారు.

విద్యారంగ వ్యవస్థను, ప్రజాస్వామ్య వ్యవస్థను నాశనం చేస్తున్న విధానాలను ప్రశ్నించాలనే చైతన్యం కల్పించాలన్నారు. విద్యా విధానంలో వస్తున్న మార్పులు, కరిక్యులమ్ పాఠ్యాంశాలపై లోతైన చర్చ జరగాలన్నారు. చరిత్రకు సంబంధించి పాఠ్యాంశాలు తొలగిస్తున్నారని, విద్యార్థులకు దేశ చరిత్ర మూలాలు తెలియకుండా సమాజం పట్ల అవగాహన, స్పష్టత ఎలా వస్తుందని ప్రశ్నించారు.

సరళీకరణ విధానాల ప్రభావం సమాజంలో వ్యక్తిగత పోటీతో కెరీరిజం పెరుగుతోంది. సమాజం గురించి, ప్రక్కవారి గురించి ఆలోచించడం మానేసి నాకేమి ప్రయోజనం అని ఆలోచించే పరిస్థితులు పెరిగాయన్నారు.

దీనివల్ల రాష్ట్రంలో, దేశంలో ఏం జరిగినా పట్టించుకోవడం మానేశారు. పాలకులు ఏం చేసినా ఎవరూ అడగరు ఇది ప్రజాస్వామ్య మనుగడకు ప్రమాదం. అందరూ సమానంగా జీవించకల్గిన సమసమాజం కోసం ఆశించిన అప్పారి ఆశయం నెరవేరాలంటే నేటి ఉపాధ్యాయులు ప్రజలగురించి ఆలోచించ గలిగే మేధావులుగా ఉండాలి. సామాజిక స్పృహతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ సభకు అధ్యక్షత వహించిన షేక్ సాబ్జీ మాట్లాడుతూ అప్పారి వెంకటస్వామి యుటియఫ్‌ని నిర్మించడంకోసం ఉద్యోగాన్ని వదిలేసి పూర్తికాలం సంఘం కోసం పనిచేయాలని, యుటియఫ్‌ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అన్ని ప్రాంతాలకు విస్తరించేలా ఎంతో కృషి చేశారని అన్నారు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అప్పారి జీవితం త్యాగాలతో

**(తరువాయి 10వ పేజీలో)**

(7వ పేజీ తరువాయి)

## విద్య ద్వారానే సామాజిక సమానత్వం

ప్రభుత్వాలు కూడా నూతన విద్యా విధానాలతో నవోదయ, గురుకులాలు, కులాలవారీగా స్కూల్సు, తెలివిగల వారికి ప్రత్యేకస్కూలు ఏర్పటు చేశాయి. దీంతో ఇతర స్కూల్సు నిర్లక్ష్యంగా నాశిరకంగా మారాయి.

విద్యలో ఆరోగ్యశ్రీ వచ్చేసింది. ప్రభుత్వ సొమ్ము కార్పొరేట్‌లకు దోచిపెడుతున్నారు. నాణ్యమైన చదువు అంటే ఇంగ్లీషు మీడియంలో చదువు అంటున్నారు.

'నేర్చుకోవడం ఎలా' అనేది నేర్పితే అన్ని భాషలు నేర్చు కుంటారు. ఇప్పుడు మన పిల్లలకు అదే కరువు అయింది. తన భాష, పరభాష రెండు రాక భావవ్యక్తీకరణ లేకుండా పోతుంది. నాణ్యమైన విద్య అంటే ఇంగ్లీషు విద్యకూడా తార్కిక విద్య అని వాగీశన్ అన్నారు.

విద్యార్థులు తన వద్దకు వచ్చేటప్పుడు ఏ స్థాయిలో ఉన్నారు, వెళ్ళేప్పుడు ఏ స్థాయిలో ఉన్నారో ప్రతి టీచర్ గుర్తించాలని అన్నారు. పాఠశాలల్లో ఖాళీ పోస్టులు భర్తీ చేయుటకు సంఘాలు డిమాండ్ చేయాలి. 'కామన్ స్కూల్ సిస్టమ్' గురించి ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి అని పిలుపునిచ్చారు.

పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ విఠపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అమరజీవి రామిరెడ్డి ఉపాధ్యాయ ఉద్యమంకోసం తన జీవితం అంతా త్యాగం చేశారని, వేయిమంది కార్యకర్తల్ని తయారు చేశారని అన్నారు. ఉద్యమాల్లో ఆర్థిక విషయాలు సాధించామని, విద్యారంగాభివృద్ధికి కూడా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కామన్ స్కూల్ సిస్టమ్‌కోసం ప్రజలతో కలిసి పోరాటాలు చేయాలన్నారు. అప్పుడు ఉపాధ్యాయ ఉద్యమాలకు సామాజిక మద్ధతు ఉంటుందని అన్నారు.

ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ దాచూరి రామిరెడ్డి చిత్తూరు జిల్లా ఉద్యమాన్ని నిర్మించడంలో కీలకపాత్ర వహించారన్నారు.

ఎమ్మెల్సీ రాము సూర్యారావు మాట్లాడుతూ రామిరెడ్డి ఉపాధ్యాయుల సమస్యలేకాదు అనేక ప్రజా సమస్యలపై శాసన మండలిలో చర్చచేసేవారని వారిని ఆదర్శంగా తీసుకుని పని చేయాలని అన్నారు.

యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ అవినీతికి వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని, స్థానిక సమస్యలపై ఉపాధ్యాయుల్ని సమీకరించాలని అన్నారు.

ఈ సభలో రాష్ట్ర కార్యదర్శు ఎన్.గుణశేఖర్‌రెడ్డి, బి.లక్ష్మీరాజ, సిహెచ్.శ్రీహరిలతోపాటు చిత్తూరు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముత్యాలరెడ్డి జి.వి.రమణ, నెల్లూరు జిల్లా అధ్యక్షులు ఎం.మస్తానయ్య, చిత్తూరు జిల్లా గౌరవాధ్యక్షులు రాధాకృష్ణ, సహాధ్యక్షులు రవిప్రకాష్, నిర్మల, కోశాధికారి రమేష్ తదితరులు రామిరెడ్డి గారి సహచర మిత్రులు వేలాదిమంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ☯

## పాఠకులకు గమనిక

ఇ-మెయిల్ ikyopadhyaya1975@gmail.com లేదా లేఖల ద్వారా ప్రశ్నలు పంపేవారు వారి పేరు, గ్రామం, జిల్లా పేరు, ఫోన్ నంబరు, ఐక్య ఉపాధ్యాయ చందా నంబరు తప్పనిసరిగా వ్రాయాలి. ప్రశ్నలు సూటిగా, స్పష్టంగా ఉండాలి. జిఓ / మెమో కాపీలు కావలసిన వారు సంబంధిత జిల్లాలలో యుటియఫ్ కార్యాలయాలను లేదా బాధ్యులను సంప్రదించాలి. పత్రికా కార్యాలయం నుండి జిఓ / మెమో కాపీలు పంపుటకు వీలుకాదు.

– సంపాదకవర్గం

(9వ పేజీ తరువాయి)

## సమాజమార్పుకు ఉపాధ్యాయులు కృషిచేయాలి


కూడినదని యుటియఫ్ కార్యకర్తల్ని మంచి క్రమశిక్షణతో తీర్చి దిద్దడంలో వెంకటస్వామి ఎంతో కృషి చేశారని అన్నారు. చివరి క్షణం వరకు సంఘం కోసం పరితపించేవారని వారికి నివాళు లర్పించారు.

యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ అవినీతికి వ్యతిరేకంగా పోరాడటం, సమస్యలపై సమరశీల పోరాటాలు చేయగా యుటియఫ్ ప్రత్యేకతని అన్నారు. అప్పారి వెంకటస్వామి ఆశయాలను సాధించేందుకు నేటితరం కార్యకర్తలు కృషి చేయాలని, సరళీకరణ విధానాల నేపథ్యంలో విద్యారంగం కార్పొరేటీకరణ అవుతోంది, ఉపాధ్యాయులు సాధించుకున్న హక్కులు కోల్పోతున్నాయని, ఈ పరిణామాలన్ని ఎదుర్కొనేందుకు సిద్ధం కావాలన్నారు. అందరికీ సమానమైన నాణ్యమైన విద్యా అందేలా విద్యా వ్యవస్థను కాపాడుకోవాలని అన్నారు.

అప్పారి సమకాలీనులు తూర్పుగోదావరి జిల్లా సీనియర్ నాయకులు పి.పుల్లయ్య మాట్లాడుతూ వెంకటస్వామిగారి త్యాగాలను వివరించారు.

ఈ సభలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.ఎస్.ఎస్.ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శులు డి.రాము, గౌంటి గిరిధర్, పి.వి.నరసింహారావు, విశాఖ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎండి జాకీర్ అలీ, జి.చిన్నబ్బాయి, శ్రీకాకుళం జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.అప్పారావు, రెడ్డి మోహనరావు విజయనగరం జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జె.రమేష్ చంద్రపట్నాయక్, ఎస్.మురళీ మోహనరావు, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు డి.వి.రాఘవులు, టి.కామేశ్వరరావు, పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు పి.జయకర్, రాష్ట్ర మహిళా విభాగం కన్వీనర్ కె.విజయ గౌరి తదితరులు పాల్గొన్నారు. విశాఖ జిల్లా నుండి ఉపాధ్యా యులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేశారు. ☯

# మార్క్సిజం పార్టీకాదు పేద ప్రజల విముక్తి ఆయుధం



శ్రమ చేయడం మానవ సమాజ ప్రత్యేకత. మనిషిని తయారు చేసింది శ్రమ. వస్తువు ఉత్పత్తికి ఆ మాటకొస్తే ఉత్పత్తి మానవుడు జంతువు నుండి వేరు పడడానికి కీలకం అయ్యింది. వస్తువు విలువ ఆ వస్తువు తయారు చేయడానికి పట్టిన "శ్రమ కాలం" మీద ఆధారపడి వుంటుందని చెప్పిన శాస్త్రీయంగా నిరూపించిన తత్వవేత్త. ఈ భూమి మీద పుట్టి ఇప్పటికి 201 సంవత్సరాలు గతించినా ఆచరణాత్మక, సిద్ధాంతకర్త కారల్‌మార్క్స్. కారల్ మార్క్స్‌కి ముందు తరువాత డిమాండ్. సప్లై సిద్ధాంతం ఆదారంగా వస్తువు విలువ నిర్ధారిస్తారని చెప్పి మానవుని శ్రమని చౌకగా దోచుకొంటున్న పెట్టుబడీదారుల నిజస్వరూపాన్ని సమాజానికి తెల్పిన తాత్వికవేత్త.

"తత్వవేత్తలు సమాజాన్ని పరిపరి విధాలుగా వ్యాఖ్యానించారు కాని అసలు సమస్య దానిని మార్చడం" అని చెప్పిన కారల్ మార్క్స్ ఎలా మార్చాలో, ఎవరు మార్చాలో, మార్చడానికి చేసే ప్రయత్నంలో ఎదురయ్యే ఆటంకాలను ఎదిరించ డానికి "నిర్మాణం" అనే ఆయుధాన్ని పదునుగా ఉపయోగించాలని చెప్పారు.



ఎన్.వెంకటేశ్వర్లు
యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు

**మార్క్స్ తాత్వికత :**

కారల్ మార్క్స్ 1818లో జర్మనీలో జన్మించాడు. న్యాయ శాస్త్రాన్ని అభ్యసించినా ఆసక్తితత్వ శాస్త్రం వైపు మళ్ళీంది. ఆ రోజుల్లో హెగెల్ ఆదిపత్యం వుంది. భౌతిక వాస్తవంతో సంబంధం లేకుండా సైద్ధాంతిక సూత్రీకరణలు చేయవచ్చని భావవాదాన్ని ప్రచారం చేసారు హెగెల్. ఈ కాలంలోనే పుయర్‌బా అనే తత్వవేత్త మానవుని ఉనికిని అదుపు చేసేది చైతన్యం కాదని మానవుని అవసరాలే చైతన్యాన్ని నిర్ధేశిస్తాయని చెప్పాడు. పుయర్‌బా నిశిత దృష్టి మార్క్స్‌ని ఆకర్షించింది. ఐతే అంతిమంగా హెగెల్ బావవాదం వైపు పుయర్‌బా వెళ్ళడాన్ని గమనించి "గతి తార్కిక భౌతికవాదం" అనే తాత్విక సూత్రాలను రూపొందించాడు ప్రకృతిని. మానవ సమాజాన్ని గతి తార్కిక పద్ధతిలో అధ్యయనం చేయడం, విశ్లేషించడం ప్రారంభించాడు. జర్మన్ తత్వ శాస్త్రం, బ్రిటీష్ అర్ధశాస్త్రం, ఫ్రెంచి సోషలిజంల కలయికే మార్క్సిజం.

**అధ్యయన విధానం :**

అర్ధశాస్త్రం, చరిత్ర, మానవ శాస్త్రం, సమకాలీన అంశాలపై రచనలు చేశాడు. మార్క్స్ అనుసరించిన పద్ధతుల్లో ఐదు అంశాలు కనిపిస్తాయి. మానవ సమాజాలు అత్యంత చలనశీలమైనవి, సమాజాలు అవి నిర్వహించబడే ఉత్పత్తి విధానానికనుగుణంగా వర్గీకరించబడతాయని, ఏ సమాజాన్ని అధ్యయనం చెయ్యాలో దానికి సంబంధించిన సైద్ధాంతిక అంశాలను రూపొందించుకోవడం; అంత: స్వరూపం – సిద్ధాంతం, చరిత్ర మధ్య సంబంధం; చారిత్రాత్మిక మార్పులు; భౌతికవాద గతితార్కిక పద్ధతి అనే ఐదు అంశాల ద్వారా సమాజాన్ని అధ్యయనం చేశాడు. శ్రమ విలువ సిద్ధాం తం సామాజిక శాస్త్రా లకు మార్క్స్ చేసిన సేవ.

**గతి తర్కి భౌతిక వాదం :**

ప్రకృతిని అర్ధం చేసుకోవడానికి దాని లోని మార్పులను శాస్త్రీ యంగా అర్ధం చేసు కోవడానికి గతి తర్కిక సూత్రాలు ఉప యోగపడతాయి. పరి ణామాత్మక మార్పు గుణాత్మక మార్పుకి దారితీస్తాయి; పరస్పర విరుద్ధశక్తుల మధ్య ఐక్యత, ఘర్షణ; అభావం చెందడం; ప్రకృతితో ఈ మార్పులు నిరంతరం జరుగుతుంటాయని, ఈ మార్పులను సమాజానికి అనువర్తింప చేస్తే చారిత్రక భౌతికవాదం (సమాజ పరిణామక్రమం) అవుతుందని చెప్పి సమాజం మార్పు అనివార్యం. ఏదీ శాశ్వితం కాదు మార్పు తప్ప అని చెప్పారు. ఈ సూత్రీకరణ సమాజ పరిణామంలో వాస్తవం అయ్యింది.

గతి తార్కిక పద్ధతి ఒక సైన్స్, నిత్యనూతనం ఉత్పత్తి విధానం, ఉత్పత్తి శక్తులు, ఉత్పత్తి సంబంధాలలో మార్పులు సమాజంను అర్ధం చేసుకోవడానికి ఉపయోగపడతాయి. ఉత్పత్తి చేయడానికి ఉపయోగించే పరికరాలు, వనరులు, మానవుని శ్రమ అంటే ఉత్పత్తి శక్తులు సమాజ ప్రారంభ దినాలలో బలహీనంగా వుండి తరువాత కాలంలో అభివృద్ధి చెందుతాయి. ఉత్పత్తి శక్తుల అభివృద్ధికి, ఉత్పత్తి, వినిమయం, పంపిణీల ద్వారా వచ్చే ఉత్పత్తి సంబంధాలు ఆటంకం ఏర్పరచినప్పుడల్లా ఘర్షణ జరుగుతుంది. తద్వారా సమాజం మారుతుంది. ఆదిమ సమాజం, బానిస సమాజంగా ఫ్యూడల్ సమాజంగా, ఫ్యూడల్ సమాజం పెట్టుబడిదారి సమాజంగా మార్పు చెందుతున్నదని, ఈ మార్పు పరస్పర విరుద్ధ శక్తుల మధ్య ఘర్షణ వల్ల జరుగుతుందని తెలిపారు. పెట్టుబడీదాడి సమాజంలో పరస్పర ప్రయోజనాలు వున్న పెట్టుబడీ దారులకు, కార్మికులకు మళ్ళీ ఘర్షణ వల్ల సోషలిజం అనే నూతన సమాజం ఏర్పడుతుందని, ఇది కమ్యూనిస్టు సమాజంగా మార్పు జరుగుతుందని తెలిపారు.

ఈ విశ్లేషణ ఈ సామాజిక సూత్రీకరణ వివిధ దేశాల్లో నిరూపించబడింది. రష్యా, చైనా, వియత్నం, క్యూబాలాంటి దేశాల్లో ఋజువయ్యాయి.

**పెట్టుబడి గ్రంథం :**

మార్క్స్ తన జీవితకాలంలో పెట్టుబడిదారీ సమాజం గురించి, దాని దోపిడీ పద్ధతుల గురించి తనకు ఎదురయ్యే సంక్షోభాల గురించి, వాటిని అధిగమించడానికి మరొక సంక్షోబంలోకి కూరుకుపోతుందని, తనను సంహరించే శత్రువర్గాన్ని కూడా పెట్టుబడి దారులే సృష్టించుకుంటారని చెబుతూ పెట్టుబడి డొల్ల తనాన్ని సమాజానికి తేటతెల్లం చేశారు.

పోగుబడిన మానవ శ్రమను పెట్టుబడి అని నిర్వచించి ఈ మానవ శ్రమను పెట్టుబడి ఎలా దోపిడీకి గురిచేసి, శ్రమ చేసిన మానవుడికి చెందాల్సిన అదనపు విలువను తన లాభంగా ఎలా మార్చుకొంటున్నాడో తెలియజేయడం పెట్టుబడి గ్రంథం లక్ష్యం. పెట్టుబడిదారీ విధానం శాశ్వతమైనది కాదనీ, మానవజాతి చరిత్రలో ఒక తాత్కాలిక దశ అని చెప్పడం ద్వారా మారడం అనివార్యం అని చెప్పాడు.

వస్తువుకి సరుకు మధ్య తేడాను వివరించడంలో ప్రతి వస్తువుకి ఉపయోగపు విలువ వుంటుంది. సరుకుకి ఉపయోగపు విలువతో పాటు వినియోగపు విలువ వుంటుంది ఇంకా సరళంగా చెప్పాలంటే మన ఉపయోగం కోసం ఉత్పత్తి చేసేది వస్తువు ఇతరుల ఉపయోగం కోసం క్రమ, విక్రయాలకు వినియోగించేది సరుకు. పెట్టుబడీదారి సమాజంలో "ప్రతిదీ సరుకు"గా మారుతుంది. సరుకు విలువ "శ్రమకాలం" మీద ఆధారపడి నిర్ణయిస్తారు.

**మార్క్సిజం - ప్రస్తుత ప్రాసంగిత :**

1848లో కమ్యూనిస్టు పార్టీ ప్రణాళిక రచించారు. పెట్టుబడి గ్రంధం రచించి 152 సంవత్సరాలు పూర్తయ్యింది. మార్క్స్ జన్మించి ఇప్పటికి 201 సంవత్సరాలు. వ్యక్తి పూజ, విదేశాల సిద్ధాంతం, ఏ ఇజం లేదు టూరిజం తప్ప అన్న పాలకులు, పెట్టుబడిదారీ విధానమే చివరిది. దీనికి మరణం లేదని చెప్పిన పాలకవర్గాల ఆనందం ఎక్కువ కాలం నిలవకుండానే 2008 ఆర్థిక సంక్షోభం పెను సవాలుగా మారింది. 1930లో మహా సంక్షోభం, 1945లో మరో సంక్షోభం, 1980లో మరో సంక్షోభం వస్తే సంక్షేమ రాజ్య సిద్ధాంతం తెచ్చుకొని తాత్కాలికంగా సంక్షోభం నుండి బయటపడగలిగింది పెట్టుబడిదారీ సమాజం. కాని 2008 ఆర్థిక సంక్షోభం ఇంకా కొనసాగుతోంది. ఈ సంక్షోభ పరిష్కారానికి పెట్టుబడిదారులు మార్క్స్ రచించిన పెట్టుబడి గ్రంధాన్ని చదవడం. మార్క్సిజం ప్రస్తుత సమాజానికి ఎంత అవసరమో తెలుస్తుంది.

పెట్టుబడి ద్వారా ఉత్పత్తి అయిన సరుకులు మార్కెట్టులో కొనుగోలు చేసేవారు లేకపోతే సరుకులు పోగుబడతాయి. ఈ పోగుబడిన సరుకులు వల్ల మరిన్ని సరుకులను తయారు చెయ్యడం సాధ్యంకాదు. తద్వారా ఉత్పత్తి చేసే శ్రామికులను తొలిగిస్తారు. వీరు నిరుద్యోగులుగా మారతారు. సరుకులను కొనుగోలు చేసే శక్తిని కోల్పోతారు. తద్వారా సంక్షోభం ఏర్పడుతుంది.

నేడు దేశంలో ఉద్యోగాల భర్తీలేదు. సంవత్సరానికి 1 కోటి ఉద్యోగాలు, నేనొస్తే జాబు అని వాగ్దానాలు చేసినా ఒక్క ఉద్యోగం రాకపోడానికి కారణం ఆర్థిక సంక్షోభ పరిణామమే.

గతంలో మానవుల అవసరాలకు సరుకులను తయారు చేసేవారు. నేడు సరుకుల అమ్మకానికి మనుష్యులను తయారు చేస్తున్నారు. మనిషిని సరుకుగా మార్చేసారు. చివరకు మనిషి ఆలోచనలను కూడా సరుకుగా మార్చేసారు.

రంగనాయకమ్మ చెప్పినట్లు "మార్క్సిజం నేర్చుకోకపోతే పుట్టిన వాడు పుట్టినట్లే చనిపోతాడు". మానవుడే చరిత్ర నిర్మాత అని చెప్పిన మార్క్స్ సూత్రీకరణ ఆచరణలో ఎంత ప్రాముఖ్యత కలిగిందో తెలుస్తుంది. నాయకులు తయారుకారు ఉద్యమాలు నాయకులను తయారుచేస్తుంది. ఇది ఏ రంగానికి అనువర్తింప చేసినా వాస్తవం అని తెలుస్తుంది.

వర్గాలు నిరంతరం ఘర్షించుకొంటాయని దోపిడీ చేసే వర్గం తన ప్రయోజనం కోసం నిరంతరం దోపిడీకి గురయ్యే వర్గాన్ని అణిచి వుండడానికి ప్రయత్నంచేస్తుందని కారల్ మార్క్స్ చెప్పిన విషయం నేటి సమాజంలో చూస్తున్నాము. దోపిడీ వర్గం పాలక వర్గంగా మారి నిరంతరం పాలిత వర్గాన్ని తన అదుపు అజ్ఞలలో వుంచుకోవడానికి ప్రయత్నం చేస్తున్నది. కులం, మతం, ప్రాంతం, జాతి, సాంస్కృతిక రంగాలను తనకు అనుకూలంగా మార్చుకొని పాలిత వర్గాన్ని భ్రమలకు గురి చేస్తూ దోపిడీ చేస్తుందని చెప్పిన కారల్ మార్క్స్ విషయాలు నేటి సమాజంలో అడుగడుగునా కనిపిస్తున్నాయి.

**ఉద్యమాలు - మార్క్సిజం :**

సమస్యల పరిష్కారానికి పోరాటమే శరణ్యం అని చెప్పిన సూత్రీకరణ నేడు మనం చేస్తున్న పోరాటాల్లో ఇమిడి వుంది. పాలకవర్గాలను ఓడించడానికి కార్మికవర్గ ఐక్యత కీలకం అని చెప్పిన మార్క్స్‌ది ఎంతటి ముందుచూపు. ఎవరు ఎన్ని కుయుక్తులు వేసినా అంతిమ విషయం పోరాటాలదే అని చెప్పినమాట అక్షర సత్యం. మనలాంటి మధ్య తరగతి గురించి మార్క్స్ చెబుతూ చైతన్యవంతమైన మధ్యతరగతి సమాజంలోని మిగతా పాలిత వర్గాలను చైతన్యం చేయడం ద్వారా సమాజ మార్పుకి దోహద పడవచ్చు అని చెప్పిన విషయం మనందరం ఆలోచించాలి.

ఉద్యోగులు పోరాడితే పోయేదేమిలేదు, సిపిఎస్ విధానం తప్ప ఇలాంటి నినాదాల సారం పోరాటాల ఫలితాలు మార్క్సిజం అజేయం అని చెప్పవచ్చుకదా! ఆలోచించండి. మార్క్సిజం పార్టీ కాదు ఒక సజీవ నిరంతర జీవనది. ఒక ఆచరణాత్మక సిద్ధాంతం. భూమి మీద స్వర్గాన్ని నిర్మించే ఆయుధం.

# సదస్సులు - సమావేశాలు

**శ్రీకాకుళం జిల్లా**

## ఉద్యమాలే సమస్యలు పరిష్కారం చేస్తాయి



ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) ఆధ్వర్యంలో శ్రీకాకుళంలోని యుటియఫ్ జిల్లా కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికలలో ఘనవిజయం సాధించిన ఐ.వెంకటేశ్వరరావు, తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ, పి.రఘువర్మ, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీలకు అభినందన కార్యక్రమం జరిగింది.

యుటియఫ్ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పొందూరు అప్పారావు అధ్యక్షతన అభినందన కార్యక్రమం జరగగా జిల్లా ప్రధానకార్యదర్శి రెడ్డి మోహనరావు అభినందన కార్యక్రమం నిర్వహించారు.

సభలో ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ మధ్య తరగతి ఉద్యోగులు, సామాన్య ప్రజానీకం సమస్యలను పార్లమెంట్‌లోగాని, శాసన సభలలో గాని ప్రస్తావించే నాయకులు లేరని, కార్మికులు, కర్షకులు, అట్టడుగు వర్గాలవారు వారి సమస్యల పరిష్కారంకోసం చేసే పోరాటాలలో భాగస్వామినవుతానని, వారి గొంతుకనై శాసన మండలిలోను, బయట నినదించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ పి.రఘువర్మ ప్రసంగిస్తూ విద్యారంగ సమస్యల పరిష్కారానికి, ఉపాధ్యాయ సంక్షేమానికి తాను కృషి చేస్తానని తెలిపారు.

సభలో ముఖ్య అతిథి యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ ప్రసంగిస్తూ ఉద్యమాల ద్వారానే ప్రభుత్వ విద్యారంగ రక్షణ సాధ్యమవుతుందని, ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యలు పరిష్కారమవుతాయని అందుకు సిద్ధంకావాలని పిలుపునిచ్చారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ ప్రసంగిస్తూ రెండు తెలుగు రాష్ట్రాలలో యుటియఫ్ మరియు బలపరచిన అభ్యర్థులు ఐ.వెంకటేశ్వరరావు, కె.యస్.లక్ష్మణరావు, పి.రఘువర్మ, నర్సిరెడ్డిల గెలుపు ద్వారా ప్రభుత్వాలకు ఎర్రజెండా గొప్పతనం చాటి చెప్పామని ప్రభుత్వాలు గుర్తెరిగి విద్యారంగాన్ని విస్మరించరాదని హెచ్చరించారు.

కార్యక్రమంలో వివిధ సంఘాల రాష్ట్ర జిల్లా నాయకులు కె.శ్రీనివాస్, టి.అచ్యుతరావు, ఎస్.వి.రమణ, దుర్గారావు, శ్రీనివాస్ యాదవ్, శశిభూషణ, పోలినాయుడు, తవిటీనాయుడు, విశ్వేశ్వర రావు, జి.లక్ష్మీనారాయణ, దేవి, ఆర్.సురేష్‌బాబు, జి.మన్మధరావు, గోపాలరావు, రమణ తదితరులు ప్రసంగిస్తూ ఉద్యమాల అవశ్యకతను సమస్యలను వివరించారు.

కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఆరిక భాస్కర రావు, సహాధ్యక్షులు ఎల్.బాబూరావు, జిల్లా సహాధ్యక్షులు ధనలక్ష్మి, కోశాధికారి బి.శ్రీరామమూర్తి, రాష్ట్ర ఆడిట్ సభ్యులు ఎస్. కిశోర్ కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు చౌదరి రవీంద్ర, పి.ధర్మారావు, డి.ప్రకాశరావు 400మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్ఎంఎస్ఏ టీచర్లకు, మోడల్ స్కూల్ టీచర్లకు జీతాలు చెల్లించాలి



రాష్ట్రీయ మాధ్యమిక శిక్ష అభియాన్ (ఆర్ఎంఎస్ఏ) టీచర్లకు, మోడల్ స్కూల్ టీచర్లకు జీతాలు చెల్లించాలని విద్యాశాఖ నిర్లక్ష్యాన్ని విడనాడాలని యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.యస్.యస్.ప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 19న శ్రీకాకుళం యుటియఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా ఆఫీసు బేరర్ల సమావేశం జిల్లా అధ్యక్షులు పొందూరు అప్పారావు అధ్యక్షతన జరిగింది.

సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.యస్.యస్. ప్రసాద్, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్‌లు ప్రసంగిస్తూ విద్యాశాఖ నిర్లక్ష్యం కారణంగా అంతర్‌జిల్లా బదిలీలలో వచ్చిన వారికి, వంశధార నిర్వాసిత ఉపాధ్యాయులకు నేటికి జీతాలు లేకపోవడాన్ని దుయ్యబట్టారు. సిఎఫ్ఎంఎస్ సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పొందూరు అప్పారావు, రెడ్డి మోహనరావులు ప్రసంగిస్తూ ఏప్రిల్ 21న ఎమ్మెల్సీలుగా విజయం సాధించిన కె.యస్.లక్ష్మణరావు, ఐ.వెంకటేశ్వర రావు, పి.రఘువర్మ, ఎ.నర్సిరెడ్డిల అభినందన కార్యక్రమం విజయవాడలో జరుగుతుందని, ఏప్రిల్ 25న శ్రీకాకుళం యుటియఫ్ జిల్లా కార్యాలయంలో ఎమ్మెల్సీల అభినందన జరుగుతుందని, ఏప్రిల్ 26న విశాఖపట్నంలో అమరజీవి అప్పారి వెంకటస్వామి స్మారకోపన్యాసం జరుగుతుందని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర ఆడిట్ సభ్యులు ఎస్.కిశోర్ కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు చౌదరి రవీంద్ర, పి.ధర్మారావు, జిల్లా గౌరవాధ్యక్షులు ఆరిక భాస్కరరావు, జిల్లా సహాధ్యక్షులు ఎల్.బాబూరావు, బి.ధనలక్ష్మి, జిల్లా కోశాధికారి బమ్మిడి శ్రీరామమూర్తి జిల్లా కార్యదర్శులు కె.వి.శ్రీరామమూర్తి, బళ్ళ చిట్టిబాబు, కోరాడ వైకుంఠరావు, జి.సురేష్, పి.వాసు, జి.శ్రీరంగనాయకులు, పైడిరాజు, బి.రవికుమార్, ఎస్.చంద్రశేఖర్, జిల్లా ఆడిట్ కన్వీనర్ జి.మాధవ రావు తదితరులు చర్చలలో పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి జిల్లా

### ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతునవుతా!



శాసన మండలిలో ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతు నవుతానని ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు (ఐ.వి.) పేర్కొన్నారు.

ఏప్రిల్ 24న స్థానిక సూర్యకళా మందిరంలో యుటియఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికలలో విజయం సందర్భంగా కృతజ్ఞతాభినందన సభ నిర్వహించారు. యుటియఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కామేశ్వరరావు ఆహ్వానం పలుకగా జిల్లా అధ్యక్షులు డి.వి.రాఘవులు అధ్యక్షత వహించారు.

ఈ సభలో ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ గెలుపులో కీలక పాత్ర పోషించిన వేలవేలమంది ప్రజాసంఘాల కార్యకర్తలకు, సామాన్య అసమాన్య విజయాన్ని అందించిన లక్షలమంది ఓటర్లకు వందనాలు తెలియజేశారు. శాసనమండలి పరిధి, పరిమితులు గుర్తెరిగి ప్రజా ఉద్యమాలకు అండగా, ప్రజావాణి వినిపించేందుకు కృషి చేస్తానన్నారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీలు 2007 నుంచి కొనసాగిస్తున్న నిజాయితీ, నిబద్ధతలకు, నిర్మాణాత్మకంగా వ్యవహరించేందుకు కట్టుబడి ఉంటానన్నారు. గ్రాడ్యుయేట్స్ ఔన్నత్యాన్ని నిలబెట్టే విధంగా నడుచుకుంటానన్నారు.

ఎస్టిఎఫ్ఐ జాతీయ నాయకులు టి.రాజేంద్రన్ మాట్లాడుతూ దాచూరి రామిరెడ్డి తరువాత ఉపాధ్యాయ ఉద్యమంలో అంతటి గొప్ప నేతగా ఐ.వి. నిలిచారన్నారు. ఆయన కృషికి గ్రాడ్యుయేట్లు తగిన గుర్తింపునిచ్చారన్నారు. ప్రభుత్వ విద్య, వైద్యరంగాల బలోపేతానికి, ప్రభుత్వరంగ రక్షణకు, ఉపాధి కల్పనకు జరిగే ఉద్యమాలకు శాసన మండలి లోపల, బయట ఐ.వి. అండగా నిలవాలన్నారు.

యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ మాట్లాడుతూ యుటియఫ్ కేవలం ఉపాధ్యాయ విద్యారంగం గురించేకాకుండా అనేక ప్రజా ఉద్యమాలకు అండగా నిలుస్తుందని అందువల్ల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆయా తరగతులు ఐ.వి.కి అండగా నిలచారన్నారు.

ఎస్టియు సుబ్బరాజు, ఏపిటిఎఫ్ సుబ్రహ్మణ్యంలు మాట్లాడుతూ భవిష్యత్ కూడా ఇదే ఐక్యతతో కార్పొరేట్ శక్తులకు చెక్ పెడుదామన్నారు.

ఈ సభలో ఎస్టిఎఫ్ఐ జాతీయ నాయకులు అరుణకుమారి, యుటియఫ్ సీనియర్ నాయకులు జి.చిట్టిబాబు, పి.పుల్లయ్య, రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కె.ఎస్.ఎస్.ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శులు జి.ప్రభాకర వర్మ, కె.సత్తిరాజు, కె.సురేష్‌కుమార్, బి.లక్ష్మీరాజా, పి.వి. నరసింహారావు, కె.హరిప్రియ, జిల్లా జెఏసి చైర్మన్ ఆశీర్వాదం, మాజీ చైర్మన్ ఆచంట రామారాయుడు, ఎయిడెడ్ కాలేజీ లెక్చరర్స్ అసోసియేషన్ జె.రఘురామ్, ప్రభుత్వ గురుకుల పాఠశాల ముఖ్యకార్యదర్శి ఎన్. పెద్దిరాజు, పెన్షనర్స్ సంఘం నాయకులు బుద్దరాజు సత్యనారాయణ, సోషల్ వెల్ఫేర్ డి.కాశీ విశ్వేశ్వరరావు, పోలీసు పెన్షనర్స్ బి.భాస్కర రావు, ఎల్ఐసి యూనియన్ నాయకులు పి.సతీష్, రైతు సంఘం టి.నాగేశ్వర్రావు, వ్యవసాయ శాఖ సంఘం కె.శ్రీనివాస్, సిఐటియు నాయకులు జి.బేబీరాణి, ఎం.వీరలక్ష్మి, ప్రజాశక్తి మేనేజర్ టి.ఎస్. ప్రతాప్, పోస్టల్ పెన్షనర్స్ నర్సారావు, సిపిఎస్ యూనియన్ ఎం. రవికుమార్, ఎన్‌జిఓ నాయకులు రామ్మోహన్, నారాయణ, జియాఉద్దీన్, ఎస్ఎఫ్ఐ జిల్లా శాఖ టి.రాజ్, ఏ.దబ్బుఏ సిహెచ్.రమణ, పిఎన్ఎం జెఎస్‌కె శ్రీనివాస్ వివిధ ప్రజా సంఘాల నాయకులు డిఇఓ కార్యాలయ యూనియన్ నాయకులు సత్యనారాయణ, సుబ్బా రావు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్నికల ఏజెంట్‌గా పనిచేసిన వీరబాబుతో పాటు కౌంటింగ్ ఏజెంట్లు, డ్రైవర్, ఆఫీసు కార్యదర్శి, అటెండర్, సోషల్ మీడియా బాధ్యులు శంకర్, క్రాంతి, హరిలకు జ్ఞాపికలు అందజేశారు. యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు సిహెచ్.వి.రమణ వందన సమర్పణ చేశారు.

## పశ్చిమగోదావరి జిల్లా

### యుటియఫ్ టాలెంట్ టెస్ట్-2019
### (బహుమతి ప్రధానోత్సవ సభ)



**పోడూరు :** యుటియఫ్ పోడూరు మండలశాఖ 2000వ సంవత్సరంలో ప్రతిభా పాటవ పరీక్షలను ప్రారంభించి, గత 19 సంవత్సరాలుగా నిరాఘాటంగా కొనసాగిస్తున్నట్లు మండలశాఖ ప్రధానకార్యదర్శి ఎం.వి.రాజశేఖర్ తెలిపారు.

ఏప్రిల్ 13న జరిగిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవ సభకు ముఖ్య అతిథిగా జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపిమూర్తి, పాలకొల్లు సిఐ ఆకుల రఘు, ఎం.పి.పి.గుంటూరి వాణీ పెద్దిరాజు హాజరయ్యారు. అతిథులుగా జిల్లా సహాధ్యక్షులు ఏ.కె.వి.రామభద్రం, జిల్లా కార్యదర్శులు మంచెం వెంకటేశ్వరరావు, సిహెచ్.పట్టాభి రామయ్య, కేతీ వెంకటేశ్వరరావు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.వి.రాజశేఖర్, జె.వి.రమణ తదితర అధికార, అనాధికార రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు.

## కృష్ణా జిల్లా

### వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులపై ఒత్తిడి తగదు



ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ కృష్ణాజిల్లా శాఖ కార్యదర్శివర్గ సమావేశం యుటిఎఫ్ రాష్ట్రకార్యాలయం విజయవాడ లో జిల్లాశాఖ అధ్యక్షులు జె.లెనిన్‌బాబు అధ్యక్షతన ఏప్రిల్ 3న జరిగింది. ముఖ్యఅతిధిగా హాజరైన రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ వేసవిసెలవుల్లో ఉపాధ్యాయులను ఒత్తిడికి గురిచేసే విధంగా ప్రభుత్వవిధానాలు ఉన్నాయని, ఉపాధ్యాయులకు దీక్షాయాప్ ద్వారా ఆన్‌లైన్ శిక్షణాతరగతులు ఏర్పాటు చేయడం, వేసవిసెలవుల్లో రెమిడీయల్ క్లాసుల పేరిట తరగతులు నిర్వహిచడమనడం, మైక్రోప్లానింగ్ సమావేశాలు నిర్వహించడం, ఎస్.ఏ-2 మార్కుల

ఎంట్రీలు ఎం.ఇ.వోల ద్వారా జరగాల్సియుండగా ఉపాధ్యాయులపై నెట్టివేయడం, సెలవులు ఇచ్చిన తర్వాత మనవూరు మనబడి కార్యక్రమం ఇవ్వడంలో విద్యాశాఖ వింతవైఖరి సరైనదికాదన్నారు.

జిల్లాశాఖ ప్రధానకార్యదర్శి ఎన్.వి.మనోహర్ కుమార్ మాట్లాడుతూ రాబోయే విద్యాసంవత్సరంనకు ముందే అకడమిక్ క్యాలెండర్ విడుదల చేయాలని, దాని తయారీలో ఉపాధ్యాయ సంఘాలు విద్యావేత్తలతో సమావేశం నిర్వహించి అకడమిక్ క్యాలండర్ ప్రకటించి దానికనుగుణంగానే విద్యాసంవత్సరం కొనసాగించాలని అన్నారు.

కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ మరియు గ్రాడ్యుయేట్ సమస్యలపై నిరంతరం స్పందిస్తున్నామని రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండులక్షల ఉద్యోగపోస్టులు రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీచేసేందుకు కృషిచేస్తానని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు డి.శ్రీనివాసరెడ్డి, సహాధ్యక్షులు కె.భగీరధి, టి.సీతారామయ్య, జిల్లా కోశాధికారి మరీదు వరప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి ఎ.కృష్ణసుందరరావు, రాష్ట్రకార్యవర్గ సభ్యులు శ్రీమతి లీల, కె.సంజీవరెడ్డి, జి.రమేష్, కె.ఎ.ఉమా మహేశ్వరరావులు పాల్గొన్నారు.

### సమస్యలపై పోరాటమే లక్ష్యం



**గన్నవరం :** ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగుల సమస్యలతో పాటు ప్రభుత్వరంగ పరిరక్షణ కోసం ప్రభుత్వంపై పోరాటం చేయడమే లక్ష్యంగా పిడిఎఫ్ ఎమ్మెల్సీలు పని చేస్తారని కృష్ణా-గుంటూరు పట్ట భద్రుల ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణరావు అన్నారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో యుటియఫ్ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కె.యస్.లక్ష్మణరావు ఆత్మీయ అభినందన సభ ఏప్రిల్ 26న జరిగింది. యుటియఫ్ జిల్లా కోశాధికారి మరీదు వరప్రసాద్ అధ్యక్షత వహించారు.

కె.యస్.లక్ష్మణరావు మాట్లాడుతూ కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి జరిగిన ఎన్నికల్లో తాను 68వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందానని, ఈ విజయం ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజా సంఘాల విజయంగా చెప్పారు. డబ్బు ప్రభావం లేకుండా ఎన్నికలు జరిగితే ప్రతి ఒక్కరూ చైతన్యంతో ఆలోచించి ఓటేస్తారనేది ఈ ఎన్నికల్లో ఋజువైందన్నారు. సాధారణ ఎన్నికలు ఆ విధంగా జరగాలంటే రాజకీయ వ్యవస్థలో పూర్తిగా మార్పు రావాలన్నారు. రాష్ట్రంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ప్రధానంగా ఆరు సమస్యలపై దృష్టి పెట్టాలన్నారు.

ఆర్థిక విశ్లేషకులు గన్నె వెంకట్రావు మాట్లాడుతూ ప్రజలకోసం పనిచేసే వారికి ప్రజలే అండగా ఉండి గెలిపిస్తారని, లక్ష్మణరావు గెలుపు ఋజువు చేసిందన్నారు. సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి వై.నరసింహారావు మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలకు చేయూత అందించే వ్యక్తులను గెలిపించుకుంటే సమాజానికి మంచి జరుగు తుందన్నారు. అనంతరం ఉపాధ్యాయులు, ప్రజా సంఘాల నాయకులు, పెద్దలు లక్ష్మణరావును దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.పి. మనోహర్ కుమార్, కార్యదర్శి ప్రసాద్, మహిళా నేత భగీరధీ, ఎస్‌టియు నాయకులు జోజయ్య, ప్రజా సంఘాల నాయకులు అనుమోలు వెంకటేశ్వరరావు, టి.వి.లక్ష్మణరావు, మల్లంపల్లి జయమ్మ, కళ్లం వెంకటేశ్వరరావు, ప్రైవేట్ కళాశాలల అధ్యాపకులు సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిక్కాల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు జిల్లా

### ఆర్ఎంఎస్ఏ ఉపాధ్యాయుల జీతాలు వెంటనే చెల్లించాలి



గత నెలలో రాష్ట్ర వ్యాపితంగా ఆర్ఎంఎస్ఏ ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించలేదని వెంటనే క్యాడర్ స్ట్రెంత్ వివరాలు తెప్పించుకొని జీతాలు చెల్లించాలని యుటియఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి డిమాండ్ చేశారు. గుంటూరు జిల్లా యుటియఫ్ ఆఫీస్ బేరర్స్ సమావేశం యుటియఫ్ జిల్లా కార్యాలయంలో ఏప్రిల్ 16న ఎం.డి.గౌస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బాబురెడ్డి మాట్లాడుతూ క్యాడర్ స్ట్రెంత్ వివరాలు లేవని 5432మంది ఉపా ధ్యాయులకు మార్చినెల జీతాలు చెల్లించలేదని తెలిపారు. అలాగే పిఎఫ్ లోన్లు వివిధ రకాల పెండింగ్ బిల్లులు కూడా చెల్లించలేదని వివరించారు. గత సంవత్సరం కాలం నుండి ఉపాధ్యాయులకు సర్వీస్‌రూల్స్ లేని కారణంతో ప్రమోషన్స్ ఇవ్వడం లేదని, సర్వీస్ రూల్స్ కోర్టు పెండింగ్‌ను వెంటనే పరిష్కరించి ప్రమోషన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 2019 ఏప్రిల్ 11న జరిగిన ఎన్నికలలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయు లకు కనీస సదుపాయాలు ఏర్పాటు చేయడంలో లోపం వుందని, అలాగే రెమ్యూనరేషన్ చెల్లించడంలో నిబంధనల ప్రకారం ఇవ్వక పోవడం సరి అయినది కాదని తెలిపారు. వెంటనే సంబంధిత అధికారులు ఇలాంటి లోపాలను సరిచేయాలని, భవిష్యత్‌లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

జిల్లా ప్రధానకార్యదర్శి కె.నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ యుటియఫ్ వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు బలపరిచిన కె.ఎస్.లక్ష్మణరావును అఖండ మెజార్టీతో ఎమ్మెల్సీగా గెలిపించిన జిల్లా గ్రాడ్యుయేట్ ఓటర్లందరికీ జిల్లా కమిటీ తరపున అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎన్.తాండవకృష్ణ, యుటియఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు పి.ప్రేమ్ కుమార్, పి.ఐ.పౌల్‌రాజు, పి.పుష్పావతి, సహాధ్యక్షులు బి.ఆదిలక్ష్మీ, జిల్లా కార్యదర్శి ఎన్.సుందరరావు, కుసుమకుమారి, దౌలా, రవిచంద్ర శేఖర్, యు.రాజశేఖర్, బి.శాంతారావు, శ్రీనివాసరావు, జి.వెంకటేశ్వర్లు, ఐ.వెంకటరెడ్డి, షకీలాబేగం, ఆదినారాయణ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అప్‌గ్రేడ్ చేయబడిన ఉర్దూ పాఠశాలలన్నింటిలో ఎస్‌ఏ పోస్టులు మంజూరు చేయాలి

జిల్లాస్థాయి ఉర్దూ ఉపాధ్యాయుల సమావేశం బ్రాడీపేటలోని యుటియఫ్ జిల్లా కార్యాలయంలో ఏప్రిల్ 27న జరిగింది. సమావేశానికి అధ్యక్షత వహించిన యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎండి గౌస్ మాట్లాడుతూ 30,35 సం॥లు సర్వీస్ చేసినా ఉర్దూ ఉపాధ్యాయులకు ఎటువంటి ప్రమోషన్లు రావడం లేదని, దీనితో వేలాదిమంది ఉపాధ్యాయులు నిరాశానిస్పృహలతో పదవీ విరమణ చేస్తున్నారని, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఉర్దూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం చేయడానికి కామన్ సీనియార్టీ జాబితాను సిద్ధం చేయాలని, వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వాలు మైనార్టీల సమస్యల పరిష్కారానికి 'సచార్ కమిటీ' నివేదికలు అమలు చేయాలని, ఉర్దూ ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ఆందోళన చేస్తామని తెలియజేశారు.

ఐక్యఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులు టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు మాట్లాడుతూ ట్రాన్స్‌ఫర్స్ సమయంలో, ప్రమోషన్ల సమయంలో ఉర్దూ టీచర్ల విషయంలో గందరగోళం సృష్టించి సమస్యలు పెంచుతున్నారని విమర్శించారు. అలాగే పాఠ్య పుస్తకాలు, స్కాలర్‌షిప్స్ కూడా ఒక విధానం ప్రకారం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారన్నారు.

ఉర్దూ ఉపాధ్యాయుల, విద్యార్థుల నిష్పత్తి 1:10గా ఉండాలని, ఉర్దూ భాషాభివృద్ధికి ప్రతి మండలంలో ఒక హైస్కూల్ పెట్టాలని, ఎస్‌సి, ఎస్‌టి ఉద్యోగులకు ఇచ్చినట్లు స్టడీ లీవ్ ఇవ్వాలని, ఉర్దూ అంగన్వాడీ సెంటర్స్‌ను పెట్టాలని, ఉర్దూ హైస్కూల్స్‌లో సమాంతరంగా ఇంగ్లీష్ మీడియం పెట్టాలని, అప్‌గ్రేడ్ చేసిన 220 స్కూల్స్‌లో ఎస్ఏ పోస్టులు మంజూరు చేయాలని, పట్టణాలలో పెరుగుతున్న జనాభాలో మైనార్టీలకు తగినట్లుగా ఉర్దూ స్కూల్స్ పెట్టాలని, స్కాలర్ షిప్స్ ఎంఇఒల ద్వారా ఇవ్వాలని తదితర అంశాలు చర్చించారు.

ఈ సమావేశంలో ప్రచురణల కమిటీ చైర్మన్ ఎన్.తాండవకృష్ణ, జిల్లా ప్రధానకార్యదర్శి కె.నాగమల్లేశ్వరరావు, కోశాధికారి ఎన్.వి. జగదీష్‌కుమార్, కార్యదర్శులు ఎండి గయాసుద్దౌలా, జి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### నెల్లూరు జిల్లా

## సర్వసభ్య సమావేశాలు



**మనుబోలు :** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మనుబోలు మండల శాఖ సర్వసభ్య సమావేశం ఏప్రిల్ 4వ తేదీ మండల శాఖ అధ్యక్షులు సురేంద్ర కుమార్ అధ్యక్షతన జరిగింది. ప్రతి సంవత్సరం విద్యా సంవత్సరం చివరలో సర్వసభ్య సమావేశం నిర్వహించడం ఆ సంవత్సర కాలంలో జరిగిన ఇటువంటి కార్యక్రమాల సమీక్ష మరియు రాబోయే సంవత్సరంలో చేయవలసిన కార్యక్రమాల గురించి నిర్ణయాలు తీసుకోవడం ఇక్కడ రెగ్యులర్‌గా జరిగేది. ఈ కార్యక్రమానికి యుటియఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. నవకోటేశ్వరావు గారు హాజరయ్యారు. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని చెప్పారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ శ్రీహరి పాల్గొని సమకాలీన రాజకీయాలలో మహిళల పాత్ర అనే అంశంపై ప్రసంగించడం జరిగింది.

కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జి సుధీర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి. వాసుదేవ రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు మండల ప్రధాన కార్యదర్శి మోహన్ రావు, సీనియర్ కార్యకర్త ఏ. కేశవులు గారు పాల్గొని ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు.

**కొండాపురం :**



కొండాపురం మండలో యు.టి.యఫ్ ఆధ్వర్యంలో జి.ప్ర.ప. ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి అనూహ్య స్పందన లభించింది. 100 మందికి పైగా కార్యకర్తలు, ప్రధాన బాధ్యులు పాల్గొన్నారు. మండల ప్రధానకార్యదర్శి వి.మాధవ కార్యదర్శి నివేదికను చదివి వినిపించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మండల అధ్యక్షులు జె.వి.రామారావు మాట్లాడుతూ ప్రతి యేటా ఏప్రిల్ 3వ వారంలో సమావేశాన్ని నిర్వహించే ఆనవాయితీని కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిధులుగా యు.టి.యఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు బి.శ్రీదేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి యన్.నవకోటేశ్వర రావు హాజరై మాట్లాడారు. పదోన్నతులను ఈ సెలవుల్లోనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎలక్షన్ రెన్యుమరేషన్ ను వెంటనే అందించాలని కోరారు. ప్రాథమిక విధ్యావిధానాన్ని పటిష్టం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందన్నారు. సి.పి.యస్ ను రద్దుచేయాలని వ్యాఖ్యానించారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.ఆర్.యం. లక్ష్మి,జిల్లా కార్యదర్శులు పి.మాధవ, జి.వెంకటేశ్వర్లు సహాధ్యక్షుడు పి.చెన్నక్రిష్ణయ్య బాబు, సి.వి.క్రిష్ణ, యు.టి.యఫ్ నాయకులు పాల్గొన్నారు

### చిత్తూరు జిల్లా

## ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాలి




జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం ఏప్రిల్ 19న స్థానిక యుటియఫ్

కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ముత్యాలరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథి యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి హాజరై మాట్లాడుతూ ఈ వేసవి సెలవులలోపే ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాలని అన్నారు. క్రొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత బదిలీల కార్యక్రమం చేపట్టాలన్నారు. పాఠ్య పుస్తకాలు, నాణ్యమైన యూనిఫామ్‌లను పాఠశాలల పున:ప్రారంభం లోపే పాఠశాలకు అందాలన్నారు. గత సంవత్సరం రాష్ట్రంలో 2,80,000మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలనుండి ప్రభుత్వ పాఠశాలలకు చేరినప్పటికి చిత్తూరు జిల్లాలో కొంత ఎన్‌రోల్‌మెంట్ తగ్గిందని అయితే రాబోయే విద్యా సంవత్సరంలో యుటియఫ్ కార్యకర్తలు వినూతన్న కార్యక్రమం చేపట్టి బడి బయట పిల్లలను, ప్రభుత్వ పాఠశాలల్లో చేరేటట్లు కృషి చేయాలన్నారు. డిఎస్‌సి-2018 పోస్టులను భర్తీచేసి పాఠశాలలు తెరిచేలోపు కొత్త ఉపాధ్యాయులను నియమించాలన్నారు.

రాష్ట్రకార్యదర్శి ఎన్.గుణశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్‌ఎంఎస్‌ఏ ఉపాధ్యాయులకు బిల్లులు ఇంతవరకు అందలేదని అందులో తలెత్తిన సమస్యలు పరిష్కరించాలని అన్నారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముత్యాలరెడ్డి, జివి రమణ మాట్లాడుతూ ఎన్నికల విధులకు హాజరయ్యే ఉపాధ్యాయుల సమస్యలు దృష్టిలో పెట్టుకొని రాబోయే ఎన్నికలలో సంఘాలతో చర్చించి అధికారులు నిర్ణయం తీసుకొని, సమస్యలు ఎదురుకాకుండా చూడాలన్నారు.

ఈ సమావేశంలో యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు రాధాకృష్ణ, సహాధ్యక్షులు నిర్మల, రవిప్రకాష్, ట్రెజరర్ పి.రమేష్‌నాయుడు, కార్యదర్శులు ఎస్.ఎస్.నాయుడు, టి.రఘుపతిరెడ్డి, ఏ.పద్మజ, జి.శ్రీనివాసులు, కె.శేఖర్, టి.సుధాకర్ నాయుడు, పి.సుధాకరరెడ్డి, బండి మధుసూధనరెడ్డి, పి.ఆర్.మునిరత్నం, వి.మధు, దండు రామచంద్రయ్య, టి.భాస్కరరెడ్డి, ఎం.దామోదరంశెట్టి, ఎన్.మణి గండన్, ఎన్.శేఖర్, కె.హేమలత, కె.శ్రీదేవి, జి.సి.కె.ప్రసాద్, ఎస్.పి భాషా, ఎన్.చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కడప జిల్లా

### పాఠశాల గ్రాంట్లను సకాలంలో ఇవ్వాలి



పాఠశాలల నిర్వహణ కొరకు పాఠశాల గ్రాంట్లను విద్యా సంవత్సరం ప్రారంభంలోకి మంజూరు చేయాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 27న కడపలోని యుటియఫ్ కార్యాలయంలో జరిగిన ఆఫీసు బేరర్ల సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులకు ఇవ్వాల్సిన సమదుస్తులు, పాఠ్యపుస్తకాలను కొరత లేకుండా జూన్‌లోనే పంపిణీ చేయాలని కోరారు.

పాఠశాల తరగతి గదులకొరత ఉన్నచోట తరగతి గదులను నిర్మించాలని, ప్రహరిగోడలు లేని పాఠశాలలకు ప్రహరీ గోడలు నిర్మించాలని, టాయిలెట్లు అవసరమైన చోట వెంటనే నిర్మిచాలని, నీటి సమస్య ఉన్న పాఠశాలలకు నీటి వసతి కల్పనకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్.వి. సుబ్బరాజు, యస్.జాబిర్, జిల్లా గౌరవాధ్యక్షులు యస్.ఓబుల్‌రెడ్డి, సహాధ్యక్షులు బి.హరిప్రసాద్, రూతుఆరోగ్యమేరి, జిల్లా కార్యదర్శులు వై.రవికుమార్, వై.మస్తానయ్య, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనరు సి.వి. రమణ తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికల కమీషన్, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాలు బేఖాతరు



ఈ నెల 10 మరియు 11వ తేదీన జరిగిన ఎన్నికల ప్రక్రియ విధానాలు దేశవ్యాప్తంగా మరియు రాష్ట్ర వ్యాప్తంగా ఒకే విధంగా వుంటాయని ఎన్నికల కమీషన్ అలాగే జిల్లాలో కూడా సౌకర్యాల కల్పనలో కాని ఎన్నికల సిబ్బందికి చెల్లించాల్సిన రెమ్యూనరేషన్ కాని ఎటువంటి వ్యత్యాసము లేకుండా సమానంగా వుంటుందని జిల్లా ఎన్నికల అధికారి ఎన్నికల శిక్షణ సమయంలో పేర్కొంటూ సదరు విషయాన్ని సంబంధిత రిటర్నింగ్ అధికారులకు నిర్దేశించి నప్పటికి అమలులో మాత్రం ఆర్‌ఓలు నిర్లక్ష్యంగా వ్యవహరించారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ తెలిపారు.

యుటియఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ పోలింగ్ సిబ్బందికి కనీస అవసరాలైన త్రాగునీరు, పడుకోవడానికి కనీస సౌకర్యాలు కల్పించకపోవడం వలన ప్రత్యేకించి మహిళా సిబ్బంది ఇబ్బందిపడ్డారని తెలిపారు.

పిఓ, ఏపిఓ, ఓపిఓలకు చెల్లించాల్సిన రెమ్యూనరేషన్‌లో మన జిల్లాకు పొరుగు జిల్లాలకు చాలా తేడా ఉందని అలాగే మన జిల్లాలోనే ఒక్కో నియోజకవర్గ రిటర్నింగు అధికారి ఒక్కొవిధంగా చెల్లించారని, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాలను కూడా పట్టించుకోలేదని, దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యస్.వి. సుబ్బరాజు, యస్.జాబీర్, జిల్లా కార్యదర్శులు దావుద్దీన్, నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయులకు పదోన్నతులు వెంటనే చేపట్టాలి

ఎన్నికలు ముగిసినందున ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లు, ఖాళీలలో అర్హులైన ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి యస్.జాబిర్ డిమాండ్ చేశారు.

ఏప్రిల్ 18న యుటియఫ్ జిల్లా కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ అప్‌గ్రేడ్ అయిన పండిట్, పిఇటి ఖాళీలను కూడ ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలని, ప్రాథమికోన్నత పాఠశాలల నుండి ఉన్నత పాఠశాలలుగా అప్‌గ్రేడ్ అయిన పాఠశాలల్లో అవసరమైన పోస్టులను మంజూరుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

సదరు సమావేశంలో జిల్లా అధ్యక్షులు యస్.వి.సుబ్బరాజు మాట్లాడుతూ డిఇఓ పూల్‌లో ఉన్న ఉపాధ్యాయులను ఖాళీగా వున్న పోస్టుల్లో శాశ్వత ప్రాతిపదికన నింపిన తర్వాతే డిఎస్‌సి-2018 వారిని మిగిలిన ఖాళీలలో నింపాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు పి.మహేష్, వై.రవికుమార్, వై.మస్తానయ్య, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ రమణ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా సమస్యలపై ప్రశ్నించాలి

ప్రభుత్వ విద్య, వైద్యరంగాల రక్షణతో పాటు ప్రజా సమస్యలపై శాసనమండలిలో ప్రశ్నించాలని ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక, ప్రజాసంఘాల మద్దతుతో గెలిచిన నూతన ఎమ్మెల్సీలకు పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ వి.బాలసుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు.

2019 మార్చి 21వ తేదీన జరిగి ఎమ్మెల్సీ ఎన్నికల్లో యుటియఫ్ మరియు ఇతర సంఘాల మద్దతుతో గెల్చిన ఎమ్మెల్సీలకు ఏప్రిల్ 21వ తేదీన విజయవాడ సిద్దార్థ ఆడిటోరియంలో యుటియఫ్ అధ్యక్షులు షేక్ సాబ్జీ అధ్యక్షతన అభినందన సభ జరిగింది. ఈ సభలో 2007 నుండి ఇప్పటివరకు గెలిచిన పిడిఎఫ్ ఎమ్మెల్సీల తోపాటు యుటియఫ్ మద్ధతుతో గెలిచిన ఎమ్మెల్సీలు, ప్రధాన ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర నాయకులు కూడా పాల్గొన్నారు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ విఠపు బాల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఉపాధ్యాయ, ఉద్యోగులు, కార్మిక, ప్రజాసంఘాల సమైక్య కృషితో విజయం సాధ్యమయిందని, సమస్యల సాధన కోసం కూడా ఇదే ఐక్యత కొనసాగాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే ప్రభుత్వరంగ వ్యతిరేక విధానాలు ఎదిరించాలని అన్నారు. విద్య, వైద్య రంగాలు కార్పొరేటీకరించ బడి సామాన్యులకు అందుబాటులో లేకుండా పోతున్నాయన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ మాట్లాడుతూ ఈ విషయం పిడిఎఫ్ ఎమ్మెల్సీల బాధ్యత మరింత పెంచిందన్నారు. గత 5 యేళ్లలో శాసనమండలిలో, ప్రతిపక్ష పాత్రపోషించిన ప్రజా సమస్యలపై మాట్లాడినదీ పిడిఎఫ్ ఎమ్మెల్సీలు మాత్రమేనని అన్నారు.

ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ పిడిఎఫ్ ఎమ్మెల్సీలు పోరాట పంథాలో నడుస్తారని, సమస్యల పరిష్కారానికి శాసన మండలిలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలతో కలిసి పనిచేస్తామని అన్నారు.

మాజీ ఎమ్మెల్సీ డా॥ యం.గేయానంద్ మాట్లాడుతూ 2007 నుండి ఇప్పటివరకు అత్యంత సామాన్యమైన వ్యక్తులు ఎమ్మెల్సీలుగా గెలిపించుకోవడం ఉద్యమ సంఘాలకే సాధ్యమయిందని, నేటి రాజకీయాల్లో ఈ గెలుపు అన్ని రాజకీయ పార్టీలకు మార్గదర్శకం కావాలన్నారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీలులాగే సాధారణ ఎన్నికల్లో పోటీ చేసేవారు ప్రలోభాలు, బహుమతులకు తావివ్వకుండా గెలవాలని అన్నారు.

మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులపై సామాన్యుల గెలుపు అసాధారణ విజయమని అన్నారు.

ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు, సిపిఎస్ రద్దు చేసేందుకు పోరాటం చేస్తామని, రాష్ట్రంలో ఖాళీలుగా ఉన్న 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేయించేందుకు పోరాదామని పిలుపు నిచ్చారు.

ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పైరవీకారులను ఓడించి ఉద్యమ అభ్యర్ధులను గెలిపించడం రాష్ట్ర ఉపాధ్యాయ, ఉద్యోగ, ప్రజాతంత్ర ఉద్యమాలకు మంచి పరిణామమని అన్నారు. గెలుపుకు కృషిచేసిన వారందరికీ వందనాలు తెలిపారు.

ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ పి.రఘువర్మ మాట్లాడుతూ ఏపిటిఎఫ్ అభ్యర్థిగా గెలిచినప్పటికి యుటియఫ్, ఎస్టియు ఇతర సంఘాలు సహకారంతో గెలిచానని వారందరికీ అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయ సమస్యలపై పిడిఎఫ్ ఎమ్మెల్సీలతో సమన్వయంగా పనిచేస్తానని అన్నారు.

యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికలు జరిగిన 3 స్థానాల్లో ఉద్యమ అభ్యర్ధులు గెలవడం, ఉద్యమ సంఘాలు ఐక్యతకు నిదర్శనమన్నారు. ఐక్య ఉద్యమాలవల్ల వేలాది పాఠశాలలు మూసివేతకు గురికాకుండా నిలబెట్టుకో గలిగామన్నారు. కార్పొరేట్‌ల అనుకూల విధానాలు ప్రకటిస్తున్న వారిపై భవిష్యత్‌లో సమైక్యంగా పోరాడాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘన విజయం సాధించేందుకు కృషి చేసిన కార్యకర్తలందరికీ అభినందిస్తూ తీర్మానం ప్రవేశ పెట్టారు.

**నర్సిరెడ్డి గెలుపు ఉద్యమ శక్తుల గెలుపు**

తెలంగాణలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీచర్ ఎమ్మెల్సీగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు ఏ.నర్సిరెడ్డి గెలుపు ఉద్యమ శక్తుల గెలుపుగా అభివర్ణించారు. నర్సిరెడ్డి ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపింది.

ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో పైరవీ కారులని ఓడించారని, తెలంగాణలోని పైరవీకారులను కూడా పెకిలిస్తారని అన్నారు. నేటి పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రజా సంఘాల గొంతుకగా పని చేస్తానని వారన్నారు.

ప్రస్తుత, మాజీ ఎమ్మెల్సీలు పాల్గొన్న ఈ సభలో యుటియఫ్ రాష్ట్ర ఆఫీసు బేరర్లు, ఎస్టియు, ఏపిటిఎఫ్ 257, ఏపిటిఎఫ్ 1938, పెన్షనర్స్ అసోసియేషన్, సిఐటియు, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్, ఏపి మోడల్ స్కూలు టీచర్స్, గురుకులాలు, కాంట్రాక్టు లెక్చరర్స్, డిగ్రీ కాలేజీ లెక్చరర్స్ సంఘాల రాష్ట్ర నాయకులతో పాటు పలువురు ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# ప్రశ్నోత్తరాలు



నిర్వహణ: టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వర రావు
ఐక్యఉపాధ్యాయ ప్రధానసంపాదకులు
Mail: ikyopadhyaya1975@gmail.com

ప్రశ్న : నేను సిపిఎస్ ఉద్యోగిని నా సిపిఎస్ నిల్వ మొత్తంలో నుండి ఎంత ఋణముగా పొందవచ్చు? మిగిలిన షరతులేంటి?

– బి.నీరజ, నెల్లూరు

జవాబు : మీ జీత భత్యములలో నుండి మినహాయించిన సొమ్ములో గరిష్టంగా 25% వరకు ఋణముగా పొందవచ్చు. మీరు సిపిఎస్‌లో చేరి 3 సం॥ పూర్తి అయివుండాలి. చందాదారుని పిల్లల ఉన్నత చదువులకు, పిల్లల వివాహం కొరకు, గృహం కొనుగోలు లేదా నిర్మాణం కొరకు, చందాదారుడు, స్పౌజ్, పిల్లల, ఆధారిత తల్లిదండ్రుల కొన్ని వ్యాధుల చికిత్సకొరకు, వైకల్యంతో బాధపడుతున్న చందా దారుల వైద్య ఖర్చుల నిమిత్తం, స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ పొందుటకు, స్వంత పరిశ్రమ స్థాపన కొరకు ఋణము మంజూరు చేస్తారు. పూర్తి వివరాలకు 2018 ఫిబ్రవరి మరియు నవంబర్ మాసము ఐక్య ఉపాధ్యాయను పరిశీలించండి.

ప్రశ్న : నేను 2015 నుండి వైద్య చికిత్స పొందుతూ 2019లో రీయింబర్స్‌మెంట్ కొరకు ప్రతిపాదనలు పంపగా 6 నెలలలోపు పంపలేదని తిరస్కరించినారు. సబబేనా?

– ఎం.డి.రఫ్ అహమద్, ఇనమడుగు, నెల్లూరు

జవాబు : వైద్య చికిత్సపొంది ఆసుపత్రినుండి డిశ్చార్జ్ అయిన ఆరు నెలలలోపు మెడికల్ రీయింబర్స్‌మెంట్ ప్రతిపాదనలు మీపై అధికారికి అందజేయవలసి వుంటుంది.

ప్రశ్న : వేసవి సెలవుల మధ్యలో విదేశాలకి వెళ్ళి మరల సెలవులు పూర్తి అయ్యేలోపు వచ్చినా అధికారుల అనుమతి అవసరమా?

– బి.కేశవమూర్తి, తాడేపల్లిగూడెం

జవాబు : అవును. సెలవులైనా, పనిదినాలైనా విదేశాలకు వెళ్ళాలంటే అధికారుల అనుమతి తప్పనిసరి.

ప్రశ్న : జనవరి 6వ తేదీన జన్మభూమి సందర్భంగా పాఠశాల పనిచేయమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఆ రోజుకు సిఎల్ ఇస్తారా?

– ఎల్.నాయిబాబు, విజయనగరం

జవాబు : ఇస్తారు.

ప్రశ్న : ఒక ఉపాధ్యాయుడు సస్పెండ్ అయి తిరిగి విధులలో చేరే సందర్భంలో క్రమశిక్షణా చర్యగా సెన్సూర్ విధిస్తూ ఆదేశాలిచ్చారు. దాని ప్రభావం తెలియజేయగలరు.

– బి.వి.కె.నారాయణ, చిత్తూరు

జవాబు : సెన్సూర్ అనేది మైనర్ పెనాల్టిగా పరిగణించ బడుతుంది. దీనివలన ఒక సంవత్సర కాలంపాటు సదరు ఉద్యోగి పై పోస్టుకు పదోన్నతి అర్హత కోల్పోతారు.

ప్రశ్న : నేను పాఠశాలకు ఆఖరి పనిదినమైన ఏప్రిల్ 23న పాఠశాలకు హాజరుకాలేదు. స్పెషల్ క్యాజువల్ సెలవుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసినాను. మా మండల విద్యా శాఖాధికారిగారు ఏప్రిల్ 26న పిలిచి స్పెషల్ క్యాజువల్ సెలవుకు అవకాశం లేదు ఏప్రిల్ 25వరకు మెడికల్ లీవు పెట్టుకోవాలని అంటున్నారు. సమంజసమేనా?

– ఎన్.శైలజ

జవాబు : వేసవి సెలవుల ముందురోజు స్పెషల్ క్యాజువల్ సెలవుకు అనుమతించరు. ఆ ఒక్క రోజుకు సంపాదిత / అర్ధజీతపు / జీతనష్టపు సెలవు పెట్టు కుంటే సరిపోతుంది. ఏప్రిల్ 25వరకు సెలవు పెట్టు కోవల్సిన అవసరం లేదు.

ప్రశ్న : నేను 1998 డిఎస్‌సిలో ఓసి కేటగిరీలో ఎస్‌జిటిగా సెలెక్ట్ అయ్యాను. అనంతరము ముస్లింలను బిసి-ఇగా పరిగణిస్తున్నందున ఇ-ఎస్ఆర్‌లో నేను ఏ విధంగా చూపించాలి? సర్టిఫికెట్ అప్‌లోడ్ చేయాలా? బిసి-ఇ గా మారిస్తే రోస్టర్ మార్చబడుతుందా?

– ఎస్.ఎం.ఏ.గఫూర్, సంతగుడిపాడు

జవాబు : ప్రస్తుతం చేస్తున్న ఇ-ఎస్ఆర్‌లో బిసిఇగా మీ కులాన్ని చూపించుకోవచ్చు. సర్టిఫికెట్ అప్‌లోడ్ చేయాలి. రోస్టర్ మార్చబడదు.

ప్రశ్న : చైల్డ్‌కేర్ లీవు దరఖాస్తుచేసే సందర్భంలో బిడ్డకు బాగోలేకపోతే వైద్య ధృవపత్రం తప్పనిసరిగా జత చేయాలా?

– పి.విమలదేవి, అనంతపురం

జవాబు : అవసరం లేదు. చైల్డ్‌కేర్ లీవు బిడ్డకు సహాయకారిగా ఉండటానికి నిర్దేశించింది. కావున ఎలాంటి ధృవ పత్రము జతచేయవలసిన అవసరం లేదు.

ప్రశ్న : వేసవి సెలవులలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయమని ఉత్తర్వులు ఇచ్చారు. కాని ఆ రోజులకు హాజరైన ఉపాధ్యాయులకు సంపాదిత సెలవు ఇవ్వలేదు. సమంజసమేనా?

– పి.ఫణికుమార్, కడప

జవాబు : వేసవి సెలవులలో మధ్యాహ్నభోజన విధులు కేటాయించిన ఉపాధ్యాయులను ఎఫ్ఆర్ 82(6(ఎ) ప్రకారం సంపాదిత సెలవు ఇవ్వాల్సిన అవసరం వుంది. ఆ విషయాల్ని ఫ్యాప్టో పక్షాన పాఠశాల విద్యా కమీషనర్‌కు ప్రాతినిధ్యం చేయడం జరిగింది. లేనట్లయితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని కూడా తెలియజేయటం జరిగింది.

ప్రశ్న : మండల పరిషత్ పాఠశాలలో పనిచేస్తున్న ఎస్‌జిటి ఉపాధ్యాయునిగా 12 సం॥ల స్కేలు పొందాలంటే స్కూల్ అసిస్టెంట్ అర్హతలు తప్పనిసరి అని మా ఎంఇఓ గారు, ట్రెజరీ అధికారులు అభ్యంతరం చెబుతున్నారు. సరియైనదేనా?

– ఇ.బి.గురునాథం, చిత్తూరు

జవాబు : సరియైనది కాదు. జిఓ ఎంఎస్ నం.12 విద్య; తేది.23.01.2009 ప్రకారం సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయునికి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా పదోన్నతి పొందే అవకాశం వుంది. ఆ పోస్టుకు అర్హత ఇంటర్ టిటిసి. కావున ఇంటర్ టిటిసి అర్హత ఉన్నవారికి 12 సం॥ల స్కేలు మంజూరు చేయవచ్చును.

## ప్రభుత్వ విద్యా, వైద్యరంగాలను బలోపేతం చేయాలి



కొత్తగా వచ్చే ప్రభుత్వాలు ప్రభుత్వ విద్య వైద్య రంగాలను బలోపేతం చేసే చర్యలు చేపట్టాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ కోరారు.

యుటియఫ్ జిల్లా కార్యాలయంలో ఏప్రిల్ 19న స్థానిక డివిజన్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ దేశ ప్రగతి మూలస్తంభాలైన విద్య, వైద్య రంగాలకు బడ్జెట్ కేటాయింపులు పెంచి వాటి మౌలిక వసతుల కల్పనకు తగినంత సిబ్బందిని నియమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి జాబీర్, జిల్లా కార్యదర్శులు పి.మహేష్, వై.మస్తానయ్య, చెరుకూరి శ్రీనివాసులు, ఆడిట్ కమిటీ కన్వీనర్ సి.వి.రమణ, నాయకులు గంగరాజు, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ సెంటర్లలో ఓపెన్ కలెక్షన్

యుటియఫ్ జిల్లా కార్యాలయంలో ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ సెలవుల్లో (మే నెల) జరుగుతున్న ఓపెన్ స్కూల్ ఇంటర్ మరియు పది పరీక్షలకు విధులు కేటాయించడంలో జిల్లా విద్యాశాఖ మరియు ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ ఆ సెంటర్ల నుండి "ఓపెన్ కలెక్షన్" లక్షలాది రూపాయలు వసూలు చేసిన వైనం విస్మయాన్ని కల్గిస్తున్నదని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ ఆరోపించారు. ఈ వసూలు చేసిన లక్షలాది రూపాయలతో విధులలో వున్న చీఫ్, డిపార్ట్‌మెంటల్ ఇన్విజిలేటర్, స్క్వాడ్ తదితర అధికారులను వశపరుచుకొని మాస్ కాపీయింగ్ జరిపిస్తామని పరీక్ష రాస్తున్న విద్యార్థుల నుండి అదనంగా రెండువేల నుండి పదివేల వరకు అవసరాన్ని బట్టి వసూలు చేసిన దానిపై జిల్లా కలెక్టర్, జిల్లా విద్యా శాఖాధికారులు విచారణ జరిపి ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్‌పై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ పరీక్షలు కొంతమంది అధికారులు, ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ల ఆదాయ వనరులుగా మార్చుకున్నారు.

ఈ అక్రమ డబ్బుతో ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియాను వశపరుచుకోవాలని ప్రయత్నించగా మీడియా వారు ఈ అక్రమ డబ్బులకు లొంగకుండా కథనాల ద్వారా నిజానిజాలు ప్రచురించారన్నారు. పరీక్షలకు హాజరైన విద్యార్థుల నుండి ఒక్కొక్క సెంటర్లో ఒక్కొక్క విధంగా డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. పరీక్షలకు విధులు కేటాయించడంలో వారి అనుయాయులకు, డబ్బులిచ్చిన వారికి, ఇష్టమొచ్చిన సెంటర్లలో డివిజన్ మార్చి వేరే డివిజన్‌కు నియామకాలిచ్చారు. పరీక్షల నిబంధనలకు తిలోదకాలిచ్చి ఇష్టమొచ్చినట్లు వ్యవహరించడం సమంజసం కాదని దీనిపై దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవలసిందిగా జిల్లా కలెక్టర్, పాఠశాల విద్యా కమీషనర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్.వి. సుబ్బరాజు, ఎస్.జాబీర్, జిల్లా కార్యదర్శులు మహేష్‌బాబు, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా సహాధ్యక్షులు హరిప్రసాద్, నాయకులు లక్ష్మీ కుమార్, రామ్మూర్తి, నరసింహుడు తదితరులు పాల్గొన్నారు.

### కర్నూలు జిల్లా

## పదోన్నతులు వెంటనే చేపట్టాలి




**కొలిమిగుండ్ల పట్టణం :** ఎన్నికల ప్రక్రియ ముగియడమే కాకుండా విద్యా సంవత్సరం కూడా ముగియనున్న నేపథ్యంలో ప్రభుత్వం ట్రిబ్యునల్‌లో ఉన్న స్టేటస్ కోను వెకేట్ చేయించి ఏకీకృత సర్వీస్‌రూల్స్ అమలు చేసి అన్ని కేడర్లకు పదోన్నతులు ప్రక్రియ ప్రారంభించాలని, యుటియఫ్ కొలిమిగుండ్ల మండల శాఖ ఆధ్వర్యంలో ఎస్‌సి కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథి యుటియఫ్ జిల్లా కార్యదర్శి అబ్దుల్ లతీఫ్ ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ఆర్ఎంఎస్ఏ ద్వారా జీతాలు పొందే ఉపాధ్యాయులకు త్వరగా జీతాలు అందేలా చూడాలని కూడా ఆయన ప్రభుత్వాన్ని కోరారు. పదవ తరగతి స్పాట్ వాల్యుయేషన్ రెమ్యూనరేషన్ పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు సుంకన్న, నారాయణ రెడ్డి, కృష్ణవేణి, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల వేతనాలు చెల్లించాలి



**సంజామల :** ఆర్ఎంఎస్ఏ ఉపాధ్యాయుల మార్చి వేతనాలు త్వరగా చెల్లించాలని యుటియఫ్ జిల్లా కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ కోరారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో భారతదేశ వాణిజ్య విధానం, సామాజిక ఐక్యత సమానత్వం అనే అంశాలపై స్టడీ సర్కిల్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మార్చి వేతనాలు ఇంతవరకూ రాకపోవడంతో ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఏప్రిల్ నెల బిల్లులు కూడా తయారు అయ్యాయని తెలిపారు. వేతనాలు రాకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఆర్ఎంఎస్ఏ ఉపాధ్యా యులకు వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

కార్యక్రమంలో యుటియఫ్ నాయకులు నబీరసూల్, కిరణ్, ప్రసాద్, వెంకటయ్య, అనిల్, వెంకటేశ్వర్లు, విజయ్, నరసింహులు, వలి పాల్గొన్నారు.

# అంబేడ్కర్ & జగ్జీవన్‌రాం జయంతి ఉత్సవాలు

## శ్రీకాకుళం జిల్లా

### భారత రాజ్యాంగ నిర్మాత
### డా॥ బి.ఆర్.అంబేడ్కర్ 128వ జయంతి

**శ్రీకాళహస్తి :** భారత రాజ్యాంగ నిర్మాత డా॥ బి.ఆర్.అంబేడ్కర్ గారి 128వ జయంతిని యుటియఫ్ శ్రీకాళహస్తి డివిజన్‌లో నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి, తొట్టంబేడు ఎమ్మార్సీ కార్యాలయం ఆవరణలో జయంతి వేడుకలు డివిజన్ కన్వీనర్ సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో జరిగాయి. ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి దామోదరం శెట్టిలు విచ్చేశారు. వక్తలు మాట్లాడుతూ అంబేడ్కర్ గారు అందరివాడని, అతనికి కుల, మత, వర్గ భేదాలు లేవని, అందుకే ఆయన ఆశయాలను మనమందరం కలిసి సాధించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో తొట్టంబేడు అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు గురవయ్య, విజయకుమార్, కెవిబి పురం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకట కృష్ణ, నిరంజన్ కుమార్, రిటైర్డ్ ఉపాధ్యా యులు వెంకటాచలం, రాజవేలు, చెంచయ్య, చంద్రశేఖర్ రెడ్డి, దామోదర రెడ్డి, హరి, మణి, సుందరం, శంకర్, ఢిల్లీ బాబు తదితరులు పాల్గొన్నారు.

## విజయనగరం జిల్లా

### డా॥ బి.ఆర్.అంబేడ్కర్ 128వ జయంతి ఉత్సవాలు



యుటియఫ్ ఆధ్వర్యంలో స్థానిక తారకరామా కాలనీలో గల అంబేడ్కర్ విగ్రహానికి ముందుగా పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా యుటియఫ్ రాష్ట్ర నాయకులు కె.విజయగౌరి, జిల్లా సహాధ్యక్షులు పి.మధు, జిల్లా కార్యదర్శి వి. ప్రసన్నకుమార్‌లు మాట్లాడుతూ ఆశయాలను ఆచరణలో పెట్టిన వాళ్లే దేశానికి మహనీయులయ్యారని, ఆచరణలో పెట్టాల్సిన బాధ్యత, విద్యారంగం, రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. యుటియఫ్ నాయకులు చంటి, పకీరాం నాయుడు, మురళి, సుధాకర్, కేశవరావు, జగదీష్, గొల్లయ్య, కృష్ణ దాసు, శంకరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్యాంగాన్ని గుర్తు చేశారు.

## తూర్పుగోదావరి జిల్లా

### పూలే - అంబేడ్కర్ ఆశయాల సాధనకై
### సమాజం ఉద్యమించాలి

**కడియం :** సామాజిక ఉద్యమకారులు మహాత్మాజ్యోతిరావు పూలే, డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ ఆశయాల సాధనకై సమాజంలోని అన్ని వర్గాలు కృషి చేయాలని ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు (ఐ.వి.) అన్నారు. ఏప్రిల్ 13న కడియంలో వి.రామచంద్రరావు కళ్యాణమండపంలో తూర్పుగోదావరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు డి.వి.రాఘవులు అధ్యక్షతన జరిగిన సామాజిక ఉద్యమాకారుల జయంతోత్సవ సభకు ముఖ్య అతిథిగా హాజరైె ఆయన మాట్లాడారు. సమాజంలో అట్టడుగు వర్గాల వారు చదువుకోవాలని కోరుకున్న పూలే-అంబేడ్కర్‌ల ఆశయాన్ని సాధించాలంటే ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలని పిలుపు నిచ్చారు. సమాజ మార్పుకోసం యువత పోరాడాలని పిలుపునిచ్చారు. పూలే-అంబేడ్కర్ చరిత్ర నేటితరం అధ్యయనం చేయాలని, నేడు సమాజంలో దళితులపైనా, మైనార్టీలపైనా జరుగుతున్న దాడులపై ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. భారతదేశంలో సమసమాజ స్థాపనే పూలే-అంబేడ్కర్లకిచ్చే ఘన నివాళి అన్నారు.

ఈ సభలో విశ్రాంత అధ్యాపకులు అప్పారి జయప్రకాశ్, ఎస్‌టిఎఫ్‌ఐ జాతీయ కార్యదర్శి ఎన్.అరుణకుమారి, కె.వి.పి.ఎస్. జిల్లా కార్యదర్శి జె.రూపస్‌రావు, యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు, యుటియఫ్ జిల్లా సహాధ్యక్షురాలు ఎం.విజయగౌరి తదితరులు ప్రసంగించారు. కుటుంబ సంక్షేమ సంఘం ప్రధానకార్యదర్శి ఎస్.జ్యోతిబసు ఆహ్వానం పలికిన ఈ సభకు రాష్ట్ర కౌన్సిలర్ ఇ.చైతన్యకిరణ్ వందన సమర్పణ చేశారు.

యుటియఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ ఎస్.సరోజినీదేవి, జి.వి.రమణ, టి.దుర్గాప్రసాద్, కె.సురేష్‌కుమార్, టిజి వాషింగ్టన్, పెంకె వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎన్.వి.రత్నకుమారి, ఎఫ్‌డబ్ల్యుఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.గోవిందు, కడియం మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్.బాలాజీవరప్రసాద్, ఎన్. ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమగోదావరి జిల్లా

### ఘనంగా అంబేడ్కర్, పూలే జయంతులు



**భీమవరం :** ఏప్రిల్ 14 అంబేడ్కర్ జయంతి సందర్భంగా యుటియఫ్ భీమవరం డివిజన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ మరియు పూలే జయంతులు యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా భీమవరం అంబేడ్కర్ సెంటర్ వద్ద వున్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపీమూర్తి మాట్లాడుతూ ఏప్రిల్ నెల సంఘ సంస్కర్తల జన్మించిన నెల అని ఏప్రిల్ 5న బాబు జగజీవన్‌రాం, 11న జ్యోతిరావుపూలే, 14న అంబేడ్కర్ జయంతులు అని అన్నారు. ప్రస్తుత ఈ కాలంలో అంబేడ్కర్ ఆశయాలను, రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కేస్తున్నా రన్నారు. రాజ్యాంగ విలువలు కాపాడడంకొరకు పోరాటం చేయాల న్నారు. జిల్లా కార్యదర్శి సిహెచ్.పట్టాభిరామయ్య అధ్యక్షతన సభ జరిగింది. పట్టాభిరామయ్య మాట్లాడుతూ అంబేడ్కర్ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అని ఆయన కల్పించిన హక్కులువలనే ఈ రోజు అందరూ

ఉన్నత చదువులు కొనగలుగుతున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి.సీతారామరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.ఐ.విజయకుమార్, జె.వి.వి. జిల్లా అధ్యక్షులు చింతపల్లి ప్రసాదరావు, జెవివి జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ మరియు యుటియఫ్ నాయకులు కె.చంద్రరావు, ఏ.సురేష్‌కుమార్, వి.థామస్, శ్రీమన్నారాయణ, కె.ఎస్.ఆర్.ప్రసాద్, సత్యనారాయణ, పి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### బాబు జగ్జీవన్‌రాం జయంతి



**భీమవరం :** బాబు జగ్జీవన్‌రాం 111వ జయంతిని యుటియఫ్ మరియు పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో భీమవరం పెన్షనర్ల సంఘ కార్యాలయంనందు ఘనంగా నిర్వహించారు. పెన్షనర్ల సంఘం భీమవరం డివిజన్ ఉపాధ్యక్షులు పాలా విద్యాసాగర్ జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సమావేశానికి యుటియఫ్ జిల్లా కార్యదర్శి సిహెచ్.పట్టాభిరామయ్య అధ్యక్షత వహించారు. యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపీమూర్తి మాట్లాడుతూ కులవివక్షత అధికంగా ఉన్న ఆ రోజులలో నిమ్నకులంలో జన్మించిన బాబు జగ్జీవన్‌రాం స్వయం కృషితో ఉన్నత స్థితికి రావడమే కాకుండా స్వతంత్ర్య ఉద్యమంలో పాల్గొ న్నారన్నారు. యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.ఐ.విజయ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత తరం బాబు జగ్జీవన్‌రాం ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం నాయకులు పి.సత్య నారాయణ, విల్సన్‌బాబు, కోశాధికారి భాస్కరరావు, యుటియఫ్ నాయకులు పి.సీతారామరాజు, సూర్యనారాయణ, రాజేశ్వర శర్మ, సూర్య సత్యనారాయణ, కె.ఎస్.ఆర్.కె.ప్రసాద్, జి.వి. మురళీధర్, ఎన్.నర్సింహయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు జిల్లా

### అంబేడ్కర్ ఆలోచనా విధానాన్ని ఆచరణలో పెట్టడం సమాజాభివృద్ధికి అవసరం



భారతరాజ్యాంగ నిర్మాత డా॥ బి.ఆర్.అంబేడ్కర్ 128వ జయంతి సందర్భంగా యుటియఫ్ జిల్లా కార్యాలయంలో జయంతి ఏప్రిల్ 14న ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా అధ్యక్షులు ఎండి గౌస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కె.యస్. లక్ష్మణరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వారు ముందుగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రముఖ మేధావులలో డా॥బి.ఆర్.అంబేడ్కర్ ఒకరని, కారల్‌మార్క్స్, బిఆర్ అంబేడ్కర్ లండన్ గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలన్నింటినీ అధ్యయనం చేశారని, తద్వారా ప్రముఖ మేధావిగా ఎదిగారని, భారత రాజ్యాంగ రచన చేసిన అంబేడ్కర్, దీని గొప్పతనం అమలు మీద ఆధారపడి ఉంటుందని, పాలకులు ఆచరణలో రాజ్యాంగ విలువ పెరుగుతుందని చెప్పారు. కానీ నేటి రాజకీయ నాయకులు రాజ్యాంగ విలువలకు తిలోదకాలు ఇచ్చే విధంగా వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కులం, మతం, ప్రాంతం పేరుతో సమాజ విభజన జరుగుతున్నదని, ఈ రకమైన పరిణామాలు పేద ప్రజలకు తీవ్ర నష్టం కలిగిస్తాయని చెప్పారు. అంటరానితనం, వివక్షరూపంగా మారి ఇంకా ఈ సమాజం లో తీవ్రస్థాయిలో కొనసాగుతుందని జస్టిస్ పున్నయ్య కమీషన్ స్పష్టంగా చెప్పిందని, అంబేడ్కర్ చెప్పిన మార్గాన్ని అనుసరించడం ద్వారా వీటిని అధిగమించవచ్చని అన్నారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.పద్మావతి మాట్లాడుతూ మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం, మహిళల అభివృద్ధికి కృషి చేయడం ద్వారా అంబేడ్కర్‌కు నివాళులర్పించినట్లు అన్నారు.

ఈ సమావేశంలో రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎన్.తాండవ కృష్ణ, జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ కోశాధికారి జి.ప్రభుదాసు, జిల్లా ప్రధానకార్యదర్శి కె.నాగమల్లేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు జి.వెంకటేశ్వర్లు, ఎండి షకీలాబేగం, ఆడిట్ కమిటీ మెంబర్ కె.ప్రభుజీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా

### అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు

డా॥బి.ఆర్.అంబేడ్కర్ జయంతిని ఏప్రియల్ 14వ తేదిన జిల్లాలోని పొదిలి, దొనకొండ, కనిగిరి, యస్.కొండ, ఒంగోలు, మార్కాపురం ప్రాంతాలలో నిర్వహించడం జరిగింది. నిర్వహించిన కార్యకర్తలకు ఉద్యమాభినందనలు.

## కడప జిల్లా

### భారత రాజ్యాంగ రూపకర్త అంబేడ్కర్



అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని యుటియఫ్ కడప జిల్లా కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బత్తుల లక్ష్మిరాజ మాట్లాడుతూ అంబేడ్కర్ గొప్ప మానవతావాది అని నిరంతర అధ్యయనశీలి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రపంచంలోనే అతిపెద్దదైన భారత రాజ్యాంగ రూపకర్త అని కొనియాడారు. అంబేడ్కర్ బాల్యం నుంచి కుల వివక్ష ఎదుర్కొంటూ ఉన్నత చదువులు చదివి ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపా రని, ప్రసిద్ధ రచయిత నికోలస్ మాటల్లో చెప్పాలంటే భారత దేశపు

ఆరుగురు మేధావుల్లో అంబేద్కర్ ఒకరని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు మహేష్‌బాబు, సి.వి.రమణ, మురళి, నాయకులు లక్ష్మీనారాయణ, నాగరాజు, వీరనారాయణ, సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

### కర్నూలు జిల్లా

### సామాజిక న్యాయంకోసం పోరాడిన మహోన్నత నేత




రాజ్యాంగ నిర్మాత డా॥ బి.ఆర్.అంబేద్కర్ 128వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.నాగమణి, జిల్లా అధ్యక్షులు జె.యల్లప్ప పూలమాలవేసి నివాళు లర్పించారు. స్థానిక ప్రాంతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ సామాజిక న్యాయంకోసం, అంటరానితనం నిర్మూలనకు, కుల నిర్మూలనకు, ఛాందస భావాలకు మూఢ విశ్వాసాలకు వ్యతిరేకంగా తన జీవితాంతం కృషి చేసిన మహావ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు.

ఈ సమావేశంలో ప్రసాద్, నాగేశ్వరరావు, హనీఫ్, పెద్దారెడ్డి, కౌలన్న, రాజు, నాగరాజు, శంకర్‌నాయక్, వేణుగోపాల్, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ ఆశయాలను సాధిద్దాం

**డోన్ :** యుటియఫ్ డోన్ డివిజన్ స్థాయిలో రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాదీపం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 128వ జయంతి వేడుకలు డోన్‌లోని కొత్తపేట ఆదర్శ ప్రాథమిక పాఠశాల యందు మండలశాఖ అధ్యక్షులు ప్రసాద్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి యుటియఫ్ పూర్వ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎన్.నరసింహుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్ఎస్ బాబు, జిల్లా కార్యదర్శులు సుబ్బారెడ్డి మరియు అబ్దుల్ లతీఫ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

నరసింహుడు స్థానిక పాఠశాలలోని అంబేద్కర్ విగ్రహానికి పూలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రచించి అందరికీ సార్వజనీన ఓటు హక్కు కల్పించేలా చేసిన మహనీయులు అంబేద్కర్ అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ సీనియర్ నాయకులు బి.మాణిక్యం శెట్టి, బి.వై.సుబ్బారాయుడు, ప్యాపిలి మండల ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, కేశవ రెడ్డి, పద్మనాభరెడ్డి, చంద్రమోహన్, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అనంతపురం జిల్లా

### అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు మనమిచ్చే ఘననివాళి

యుటియఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడమైనది.

ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ మాట్లాడుతూ 1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్‌లోని ఒక గ్రామంలో అంబేద్కర్ జన్మించాడని, బాల్యంలోనే అంటరాని సమస్యను ఎదుర్కొని అనేక అవమానాలు పొందాడని, కులం పేర భీమ్‌రామ్‌ను బండి ఎక్కనివ్వ లేదని, నీళ్ళు తాగనీవ్వలేదన్నారు. రాజుగారి ఆర్థిక సహాయంతో కొలంబియా విశ్వవిద్యాలయంలో చదువు పూర్తిచేశాడని అన్నారు. 1927న దళిత మహాసభను ఏర్పాటు చేసి మహద్ చెరువులో కొన్నివేల మందితో చెరువు నీళ్ళు త్రాగించాడన్నారు. అనేక అవమానాలకు ధీటుగా సమాధానం చెప్పిన వ్యక్తి అని ఆయన ఆశయాలను కొనసాగించడమే, ఆయనకు మనమిచ్చే ఘన నివాళులన్నారు.



సీనియర్ నాయకులు సి.కె.నాగేంద్రబాబు మాట్లాడుతూ అంటరాని కులాలు ఆర్థికంగా బలపడనిదే, రాజకీయాధికారం పొందనిదే వారి సమస్యకు సమగ్రమైన పరిష్కారం దొరకదని అంబేద్కర్ అన్నాడన్నారు.

జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.వి.వి.రమణయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగ శిల్పిగా, ప్రజాస్వామ్య పరిరక్షకునిగా, సంఘ సంస్కర్తగా మహా మేధావిగా డా॥ బి.ఆర్.అంబేద్కర్‌ని ప్రభుత్వం భారతరత్న అవార్డుతో గౌరవించిందని, కుల రహిత, మత రహిత సమాజాన్ని నిర్మించి దేశంలో ధనిక పేదలమధ్య అంతరాలను తొలగించడమే అంబేద్కర్ గారికి మనమిచ్చే ఘననివాళి అన్నారు.

ఈ కార్యక్రమంలో కోశాధికారి సాయినాథ్‌బాబు, జిల్లా కార్యదర్శి నాగేంద్ర, నాయకులు హెన్రీ, ఆడిట్ కన్వీనర్ అనిల్‌కుమార్, లింగమయ్య, కొండప్ప, నాయుడు, సుబ్బరాయుడు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

### బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి

అనంతపురం సప్తగిరి స్కూల్ వద్దగల బాబూ జగ్జీవన్‌రాం విగ్రహానికి పూలమాలలువేసి యుటియఫ్ జిల్లా శాఖ పక్షాన నివాళు లర్పించడమైనది.

ఈ సందర్భంగా సీనియర్ నాయకులు సి.కె.నాగేంద్రబాబు మాట్లాడుతూ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా భారతదేశంలో జరిగిన స్వాతంత్రోద్యమంలో పాల్గొని, సామాజిక సంస్కరణోద్యమాలలో పాల్గొన్న వ్యక్తి బాబూ జగ్జీవన్‌రాం అని, జగ్జీవన్‌రాంని స్మరించుకోవడం అంటే భారతదేశ స్వాతంత్ర్యం, సామాజికోద్యమ ప్రాంగణాన జరిగిన ఉప్పొంగిన సమరోజ్వ సమున్నత ఘట్టాన్ని గుర్తు చేసుకోవడమేనని అన్నారు.

జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.వి.వి.రమణయ్య మాట్లాడుతూ భారత రిపబ్లిక్‌లో (1952)లో ప్రవేశించిన జగ్జీవన్‌రాం వరుసగా 8సార్లు పార్లమెంట్ మెంబర్‌గా గెలిచాడు. 33 సం॥లు కేంద్ర మంత్రిగా, దేశ ఉపప్రధానిగా దేశంలో ప్రజారాజ్య నిర్మాణానికి నిరంతరం కృషి సాగించారని, ఆయన చూపిన బాటలో నడవడమే ఆయనకు మనమిచ్చే ఘననివాళి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో కోశాధికారి సాయినాథ్ బాబు, జిల్లా కార్యదర్శి నాగేంద్ర, ఆడిట్ కన్వీనర్ అనిల్‌కుమార్, లింగమయ్య, సుబ్బారాయుడు, శివప్రసాద్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై ప్రాతినిధ్యాలు

**కృష్ణా జిల్లా**

### వ్యత్యాసాలను సరిచేయాలి



ఎన్నికల విధుల్లో పాల్గొన్న సిబ్బందికి చెల్లిస్తున్న భత్యాలలో వున్న వ్యత్యాసాలను సరిచేయాలని, ఒక్కో నియోజకవర్గంలో ఒక్కోలా చెల్లించిన అధికారులపై కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలని, విజయవాడ ఈస్ట్, వెస్ట్ నియోజకవర్గాల్లో రిజర్వ్ సిబ్బందికి డబ్బులు చెల్లించలేదని వారికి వెంటనే పారితోషికం చెల్లించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.పి.మనోహర్‌కుమార్ కలెక్టర్‌కు ప్రాతినిధ్యం చేశారు.

**గుంటూరు జిల్లా**

### డిటిఓని కలిసిన యుటియఫ్ నాయకత్వం



గుంటూరు జిల్లా ఖజానా కార్యాలయాధికారి (డిటిఓ) బి.రాజ గోపాలరావుని యుటియఫ్ గుంటూరు జిల్లాశాఖ ఆధ్వర్యంలో కలిసి అభినందించడం జరిగింది.

జిల్లా ఖాజానా అధికారి నూతనంగా జిల్లాకు వచ్చిన సందర్భంలో మర్యాదపూర్వకంగా కలిసామని యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండి గౌస్, కె.నాగమల్లేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భ ంగా యుటియఫ్ నాయకత్వం గుంటూరు జిల్లాలోని సబ్‌ట్రెజరరీ కార్యాలయాలలో ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు లేకుండా చేయాలని, సకాలంలో అధికారులు స్పందించే విధంగా చూడాలని కోరారు.

డిటిఓ బి.రాజగోపాలరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల వృత్తి అన్నా, ఉపాధ్యాయులు అన్నా గౌరవం అని, మీ సమస్యలు తక్షణం పరిష్కరిస్తామని తెలిపారు. ఏ చిన్న సమస్య వున్నా వెంటనే స్పంది స్తామని తెలిపారు.

డిటిఓని కలిసిన వారిలో యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.పద్మావతి, యుటియఫ్ జిల్లా సహాధ్యక్షురాలు బి.ఆదిలక్ష్మి, కోశాధికారి ఎన్.వి. జగదీష్‌కుమార్, జిల్లా కార్యదర్శి షకీలాబేగం, ప్రభూజీ, యుటియఫ్ ప్రచురణల విభాగం రాష్ట్ర చైర్మన్ ఎన్.తాండవకృష్ణ, కన్వీనర్ ఎం. హనుమంతరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పి.ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ఎండిఎం ఏజెన్సీల బకాయిలు వెంటనే చెల్లించాలి

మధ్యాహ్న భోజన పథకం (ఎండిఎం) అమలు చేయడంలో జిల్లావ్యాప్తంగా అనేక సమస్యలు ఎదురౌవుతున్నాయని కొన్ని మండలాల్లో భోజన ఏజెన్సీ నిర్వాహకులకు నిర్వహణ మొత్తం, గౌరవ వేతనం నెలల తరబడి ఆగిపోయి ఉన్నాయని యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యండి గౌస్, కె.నాగమల్లేశ్వరరావు, జిల్లా విద్యాశాఖాధికారికి ప్రాతినిధ్యం చేశారు.

ప్రత్యేకించి రాజధాని ప్రాంతం అయిన మంగళగిరి, తుళ్లూరు, తాడేపల్లి మండలాలకు సంబంధించి భోజన నిర్వహణ చేస్తున్న ఇస్కాన్ కార్మికులకు చెల్లించాల్సిన గౌరవ వేతనం జులై 2018 నుంచి చెల్లించడం లేదన్నారు. అసలే అంతమాత్రంగా ఉన్న గౌరవ వేతనం కూడా రాకపోవడంతో వారు చాలా ఇబ్బంది పడుతున్నారని తక్షణం ఈ సమస్యను పరిష్కరించి, వారికి గౌరవవేతనం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

**చిత్తూరు జిల్లా**

### మెడికల్ రీయింబర్స్‌మెంట్ సమస్యలు పరిష్కరించాలి



జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్లకు మెడికల్ రీయింబర్స్‌మెంట్ సమస్యగా మారిందని, ఆ సమస్యను పరిష్కరిం చాలని యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ముత్యాలరెడ్డి, జివి రమణ డిఇఓ పాండురంగస్వామికి విజ్ఞప్తి

చేశారు. ఈ మేరకు ఏఓ ప్రమీలకు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లుల మంజూరుకు ఎమర్జెన్సీ సర్టిఫికెట్ తప్పనిసరి చేయడం వలన బిల్లులు మంజూరు కాకుండా నిలిచిపోతున్నాయన్నారు. వేలూరు సిఎంసి వారు ఎమర్జెన్సీ సర్టిఫికెట్‌ను ఇవ్వడం లేదని, దీంతో బిల్లులను ఆపివేయడం అన్యాయమన్నారు. అలాగే జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్నభోజనానికి పిల్లలు రావడం లేదన్నారు. స్పందన అంతంత మాత్రంగానే ఉందన్నారు. గత ఏడాదిలో విద్యార్థులకు నేరుగా రేషన్ బియ్యం అందించినట్లు ఈ ఏడాది ఇస్తే ప్రయోజనం ఉంటుంద న్నారు.

**పిఎఫ్ ఋణాల సమస్యను పరిష్కరించాలి**



భవిష్యనిధి (పిఎఫ్) ఋణం పొందేందుకు ఆంక్షలు విధించడం సరికాదని, ఈ సమస్యను పరిష్కరించాలని జడ్పీ డిప్యూటీ సిఇఓ షైల్లాకు యుటియఫ్ నాయకులు విజ్ఞప్తి చేశారు. జడ్పీ కార్యాలయం లో డిప్యూటీ సిఇఓను యుటియఫ్ నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. పిఎఫ్ ఋణాల మంజూరులో జాప్యం జరుగుతోందని, నెలలు గడుస్తున్నా ఆలస్యమవుతోందన్నారు. పదవీ విరమణ చేసిన వారిలో ఇంకా 400మంది చివరి సొమ్ము తీసుకోలేదని చెప్పారు. ఉద్యోగులు అనారోగ్యం, చదువులు, వివాహాలు తదితర వాటి వినియోగానికి ఉపయోగకరంగా ఉన్న పిఎఫ్ ఖాతాల భద్రతపై అధికారులు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో జడ్పీ డిప్యూటీ సిఇఓ స్పందిస్తూ... తమ పరిధిలో జమలు, ఋణాలు, తుది మొత్తాలు పెండింగ్‌లో లేవన్నారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసు కెళ్తామని వారికి హామీ ఇచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి జివి రమణ, కోశాధికారి రమేష్ నాయుడు, గౌరవాధ్యక్షుడు రాధాకృష్ణ, నాయకులు శేఖర్ తదితరులు ఉన్నారు.

**కర్నూలు జిల్లా**

**రెమ్యూనరేషన్ చెల్లించాలి**

గతేడాది నవంబర్, డిసెంబర్ నెలల్లో డివిజన్ స్థాయిలలో ఆర్ఎంఎస్ఏ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణా తరగతులకు హాజరైన ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ తక్షణమే చెల్లించాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జె.యల్లప్ప, జె.సుధాకర్‌లు డిమాండ్ చేస్తూ జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కర్నూలు, ఆదోని, డోన్, నంద్యాల డివిజన్‌లలో 2018 నవంబర్ 28,29, 30, డిసెంబర్ 1వ తేదీలలో ఆదర్శ ప్రాథమిక పాఠశాలల్లో 1వ తరగతి ఇంగ్లీషు మీడియం బోధిస్తున్న ఉపాధ్యాయులకు, ఉన్నత పాఠశాలల్లోని సబ్జెక్ట్ టీచర్లకు 5 రోజులపాటు శిక్షణ ఇచ్చారన్నారు. దాదాపుగా 5 నెలల కాలం గడుస్తున్నా ఇంతవరకు వారికి రెమ్యూన రేషన్ చెల్లించలేదని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖాధికారి తక్షణమే స్పందించి అన్ని డివిజన్‌ల ఉపవిద్యాశాఖాధికారులు రెమ్యూనరేషన్ చెల్లించేలా ఆదేశాలి వ్వాలని కోరారు.

**అనంతపురం జిల్లా**

**మధ్యాహ్న భోజన పథకంలో, వేసవిలో పనిచేసిన వారికి ఆర్జిత సెలవులివ్వాలి**

అనంతపురం జిల్లాలోని 32 మండలాల్లో మధ్యాహ్న భోజన నిర్వహణలో పాల్గొన్న ఉపాధ్యాయులకు ఆర్జిత సెలవులు మరియు గౌరవ వేతనం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ యుటియఫ్ జిల్లా శాఖ పక్షాన జిల్లా విద్యాశాఖాధికారికి వినతి పత్రం ఇచ్చారు.

ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ మాట్లాడుతూ విద్యాశాఖ వెకేషన్ డిపార్ట్‌మెంట్ అయినప్పటికి వేసవి సెలవు మధ్యాహ్న భోజన పథకంతోపాటు ఇతర పనులు కేటాయిస్తున్నారని, వేసవిలో పనిచేసిన ఉపాధ్యాయులకు నిబంధనల ప్రకారం ఆర్జిత సెలవు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యం.సుధాకర్, ఎస్.వి.వి. రమణయ్యలు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు గత 7 నెలలుగా బిల్లులు ఇవ్వకపోవడంతో కార్మికులు సహకరించమని అధికారులకు తెలిపారని, కార్యక్రమం అభాసుపాలు అవకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

సీనియర్ నాయకులు నాగేంద్రబాబు మాట్లాడుతూ గత సంవత్సరంలో వేసవి సెలవులలో పనిచేసిన ఆరికి ఆర్జిత సెలవులు, గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా విద్యా శాఖాధికారి జనార్దనాచార్యులు గారికి వినతిపత్రం ఇవ్వగా ప్రభుత్వానికి ఈ విషయాన్ని తెలుపుతామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆడిట్ కన్వీనర్ అనిల్‌కుమార్, కార్యదర్శులు చంద్రమోహన్, హెన్రీ, ఖాన్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# 'మే' డే ఉత్సవాలు

## విజయనగరం జిల్లా

### ఘనంగా మేడే ఉత్సవాలు




బొబ్బిలి యుటియఫ్ కార్యాలయం వద్ద యుటియఫ్ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా యుటియఫ్ పతాకాన్ని రాష్ట్ర మహిళా విభాగం కన్వీనర్ కె.విజయగౌరి ఎగురవేశారు. అనంతరం జరిగిన సమావేశానికి జిల్లా సహాధ్యక్షులు పి.మధుసూదనరావు అధ్యక్షతన పలువురు వక్తలు మాట్లాడారు. జిల్లా కార్యవర్గ సభ్యులు జి.శ్రీనివాసరావు మేడే ప్రాధాన్యతను, కార్మికుల పోరాటాలను, ప్రస్తుత విద్యారంగ పరిస్థితులను, అసంఘటితరంగ పరిస్థితులను వివరించారు. ప్రపంచీకరణ సంస్కరణలను ఎదుర్కోవాలని అభిప్రాయపడ్డారు. సమావేశంలో యుటియఫ్ బొబ్బిలి, రామభద్రపురం, సీతానగరం, మక్కువ మండల నాయకకులు శారదారాణి, రాధాకృష్ణ, కేశవరావు, చంటి, మురళి, పోలినాయుడు, సత్యన్నారాయణ, వరప్రసాద్‌లు పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి జిల్లా

### ప్రభుత్వ విధానాల పట్ల అప్రమత్తతగా ఉండాలి



**కాకినాడ :** తూర్పుగోదావరి జిల్లా కాకినాడ యుటియఫ్ హోంలో మే డే సభ మే 1న జిల్లా సహాధ్యక్షులు చక్రవర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్యవక్తగా హాజరై, ప్రసంగించిన జిల్లా ఐక్యఉపాధ్యాయ కన్వీనర్ ఐ.ప్రసాదరావు జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల హక్కులు కాలారాచే విధంగా అనేక చర్యలు తీసుకుంటున్నారని, వీటిపట్ల మనం అప్రమత్తతగా వుండాలని, చైతన్యంగా ఐక్య ఉద్యమాలు చేయవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు.

నూతన పెన్షన్ విధానం రద్దు చేయించుకోవాలని, ఖాళీ పోస్టులు భర్తీ చేయించుకోవాలని, ప్రైవేటీకరణ వ్యతిరేకించాలని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శులు సోని, గౌరవాధ్యక్షులు సిహెచ్.వి.రమణ, జోగా అప్పారావు, నగేష్ సుమారు 40మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పశ్చిమగోదావరి జిల్లా

### కార్మికుల దినోత్సవం 'మే'డే



**భీమవరం :** ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలు పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులన్నీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల కారణంగా కాలరాయబడుతున్నాయని వీటికి వ్యతిరేకంగా సంఘాలన్నీ ఐక్యంగా పోరాడినప్పుడు మాత్రమే ఆ విధానాలు వెనక్కు నెట్టివేయబడతాయనీ మే డే పాల్గొన్న వక్తలు అన్నారు. మే 1న స్థానిక యుటియఫ్ కార్యక్రమంలో మే డే సందర్భంగా సంఘ పతాకాన్ని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.ఐ.విజయకుమార్ ఆవిష్కరించి ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శులు సిహెచ్. పట్టాభిరామయ్య, పి.సీతరామరాజు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పి.శ్రీనివాసరాజు, జనవిజ్ఞానవేదిక జిల్లా అధ్యక్షులు సిహెచ్.ప్రసాదరావు, కార్యదర్శి మల్లుల శ్రీనివాస్, నాయకులు కె.వామనమూర్తి, పిల్లి శ్రీనివాస్, పి.సూర్యసత్యనారాయణ, పి.ఆర్.కె.వర్మ, కె.ఎస్.ఆర్.కె. ప్రసాద్, ఇ.పి.సి. సురేష్, జి.సుకుమార్‌లు పాల్గొన్నారు.

## కృష్ణా జిల్లా

### మే డే దినోత్సవం



**మచిలీపట్నం :** మే డే సందర్భంగా యుటియఫ్ జిల్లా కార్యాలయంనందు యుటియఫ్ పతాకాన్ని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.ఏ.ఉమామహేశ్వరరావు ఎగరవేసినారు. తదనంతరం జిల్లా కార్యదర్శి పి.రవివరప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మే డే ప్రాముఖ్యతను గురించి వివరించి కార్మిక వర్గ పోరాటాల స్ఫూర్తిగా మన హక్కుల కోసం జరిగే ఉద్యమ పోరాటాల్లో పాల్గొని మన సమస్యల సాధనకు కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

జిల్లా అధ్యక్షులు జె.లెనిన్‌బాబు మాట్లాడుతూ విద్యారంగం మొత్తం ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలనీ, ప్రైవేటీకరణ, కార్పొరేటీ కరణ విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమ పోరాటాల్లో అందరూ పాల్గొని ప్రభుత్వరంగాలను కాపాడుకోవడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. సీనియర్ నాయకులు ఎం.అర్జునరావు మాట్లాడుతూ తమ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిస్తూ, తమ హక్కుల కోసం జరిగే పోరాటాల్లో అందరూ పాల్గొనాలని తెలిపినారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.అగస్టీన్, జి. కిషోర్‌కుమార్, జె.ప్రసాద్ మచిలీపట్నం పట్టణశాఖ ప్రధానకార్యదర్శి కె.వెంకటేశ్వరరావు, పెడన మండల శాఖ ప్రధానకార్యదర్శి పి. పాపయ్య, గూడూరు మండల శాఖ ప్రధానకార్యదర్శి ఎంఎస్‌సి ప్రసాద్, మచిలీపట్నం మండల శాఖ అధ్యక్షులు ఎ.శ్రీనివాసరావు మరియు కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొని ఉద్యోగులు, ఉపా ధ్యాయులకు, కార్మికులకు, కర్షకులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు.

## గుంటూరు జిల్లా

### అంతర్జాతీయ కార్మిక దినోత్సవం




మే 1న బ్రాడీపేటలోని యుటియఫ్ జిల్లా కార్యాలయంనందు అంతర్జాతీయ కార్మిక దినోత్సవం వేడుకలు జిల్లా కోశాధికారి ఎన్.వి. జగదీశ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కె.యస్. లక్ష్మణరావు, సీనియర్ నాయకులు కె.ఎస్.వి.దుర్గారావు, రాష్ట్ర ప్రచురణల కమిటీ కన్వీనర్ ఎం.హనుమంతరావు, సీనియర్ నాయకులు జి.శివపూర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణరావు మాట్లాడుతూ మే డే ప్రాధాన్యత గురించి కార్మికుల హక్కులు గురించి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, మహిళల హక్కులను హరించే ప్రయత్నం విరమించుకోవాలని, అందరికీ పెన్షన్ మంజూరు చేయాలని, పెన్షన్ మన హక్కు భిక్ష కాదని వివరించారు. సీనియర్ నాయకులు కె.ఎస్.వి. దుర్గారావు మాట్లాడుతూ మే డే ప్రాధాన్యత ఉద్యమాల ఆవశ్యకతను గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు కె.ప్రభూజి, ఉదయభాస్కర్, ఎన్.వి.ఎస్.భాస్కర్, జాన్‌బాబు, ప్రతాపరెడ్డి, రామకోటేశ్వరరావు, నిర్మల, లక్ష్మి సీత, ప్రభాకరబాబు, అనిల్, చెన్నకేశవరావు, ఈసా, ఏలీయా, జి.ప్రసాద రావు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ప్రాంతీయ కార్యాలయంలో మేడే



**తెనాలి :** మేడే సందర్భంగా యుటియఫ్ తెనాలి ప్రాంతీయ కార్యాలయంలో మే 1న జిల్లా కార్యదర్శి ఎండి గయాసుద్దౌలా పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాటాల స్ఫూర్తితో ఉపాధ్యాయులు హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. సీనియర్ నాయకులు అహ్మద్‌హుస్సేన్ మాట్లాడుతూ దోపిడీకి గురి అవుతున్న శ్రామికులు చేసిన పోరాటానికి గుర్తు ఈ మేడే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు కె.వి.కేధార్‌నాథ్, స్మిత్, రవి తదితరులు పాల్గొన్నారు.

## కడప జిల్లా

### మే డే వర్ధిల్లాలి



కడప జిల్లా యుటియఫ్ కార్యాలయంలో మే డే సందర్భంగా యుటియఫ్ జెండాను జిల్లా అధ్యక్షుడు యస్.వెంకటసుబ్బరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వం పెత్తందార్లు, భూస్వాములు శ్రామికులను వేధించి, వారి శ్రమను దోచుకొనేవారన్నారు. యాంత్రిక యుగంవచ్చిన తరువాత పెట్టు బడిదారులు అదే విధానంతో కార్మికుల శ్రమను రోజుకు 10,12 గంటలు దోచుకొనేవారు శ్రామికులు తమ జీవితాలను త్యాగం చేసే వారన్నారు. చికాగోలో కొంతమంది శ్రామికులు రక్తతర్పణం చేసి కేవలం తమ దేశంలో వుండే కార్మికవర్గానికే గాకుండా ప్రపంచాని కంతటికీ కొత్త వెలుగును అందించారన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ కె.గంగన్న, జిల్లా కార్యదర్శి వై.మస్తానయ్య, సి.వి.రమణ, మండల నాయకులు ఏ.వీరనారాయణ, ఎస్.మస్తాన్‌బాబు, ఎస్.శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు జిల్లా

## ఘనంగా మే డే వేడుకలు




**ఎమ్మిగనూరు :** యుటియఫ్ ఎమ్మిగనూరు ప్రాంతీయ కార్యాలయం నందు కార్మికుల దినోత్సవం సందర్భంగా యుటియఫ్ పతాకాన్ని సిఐటియు నాయకులు అంబేద్కర్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా అంబేద్కర్ మాట్లాడుతూ "కార్మికుడు ఏ రంగంలో ఉన్నా.. అన్యాయం జరుగుతూనే ఉంది. చట్టాలు ఎన్ని వస్తున్నా అవి అమలు కాలేకపోతున్నాయి. కాంట్రాక్టు కార్మికుల కోసం కాంట్రాక్టు లేబర్ చట్టం-1970 ఉంది. కాని అమలు జరగటం లేదన్నారు. జీవో నెంబర్ 4271 ప్రకారం ప్రభుత్వశాఖల్లోని కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రెగ్యులర్ ఉద్యోగులకు ఇచ్చే కనీస వేతనం ఇవ్వాలని " డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమానికి హాజరైన యటియఫ్ రాష్ట్ర కార్యదర్శి యన్.నాగమణి మాట్లాడుతూ " ప్రపంచ బ్యాంకు కబంధ హస్తాల్లో ఉన్నటువంటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల జీవితాలను కాలరాసి దుర్మార్గమైన సిపియస్ విధానాన్ని అమలుచేసాయని, తక్షణమే ఈ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు. అసంఘటిత కార్మికులకు ఉద్యోగభద్రత కరువైంది. ప్రపంచ బ్యాంకు విధానాలకు తలొగ్గిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెగ్యులర్ నియామకాలు తిలోదకాలిచ్చి, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ విధానంలో నియమించి శ్రమదోపిడికి పాల్పడుతున్నాయి. ఈ విధానంలోని ఉద్యోగులకు, కార్మికులకు ఉద్యోగ భద్రత, సౌకర్యాలు లేకుండా పోయింది. ఇప్పటికైనా కార్మికుల సంక్షేమానికి చట్టాలు అమలయ్యేలా ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు.

యుటియఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యం.నాగరాజు, బి.రాఘవేంద్ర, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు సం క్షేమం కరువైందని కనీస వేతనంతోపాటు పిల్లలకు విద్య, వైద్యం తదితర కనీస సదుపాయాలు కల్పించడంలో ప్రభత్వాలు నిర్లక్ష్యం విడనాడాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వివిధ మండలాల యుటియఫ్ నాయకులు వై.రామాంజనేయులు, బి.నల్లారెడ్డి, కె.లక్ష్మన్న, పి.పెద్దారెడ్డి, ఎ.నాగేశ్వరరావు, డి.కౌలన్న, యస్.ప్రసాద్, యు.రాజు, యస్.విజయ్ కుమార్, యస్.సుధాకర్, జె.వీరభద్రయ్య, యస్.చిన్న యల్లప్ప, టి.వేణుగోపాల్, బుగ్గా నాగరాజు, యం నాగరాజు, వెంకటేష్, జి.నాగరాజు, పెద్ద ఖాజన్న, ప్రసాద్ రెడ్డి, రామ్మోహన్, డివైఎఫ్ఐ నాయకులు సురేష్, వీరేష్, సిఐటియు నాయకులు గాంధీ, కృష్ణ రైతు సంఘం నాయకులు లక్ష్మీ నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

కవిత

## మే డే

- యస్.సుధాకర్, నందవరం(మం), కర్నూలు

ఆ ఆకాశం ఎరుపెక్కిన దినం
కార్మిక,కర్షక,లోకం కన్నెర్రచేసిన దినం
ఇదే ఇదే ప్రపంచకార్మిక దినోత్సవదినం ఈ దినం

పోరాడితే పోయేదేముందిబానిస సంకెళ్లుతప్పని ప్రపంచ కార్మికుల
ఐక్యతను చాటిన దినం
ఇదే ఇదే ప్రపంచ కార్మిక దినోత్సవదినం ఈ దినం

వెట్టి చాకిరి విముక్తి కై ఎందరో వీరుల వీరోచిత పోరాట ఫలితం ఈ
దినం
ఇదే ఇదే ప్రపంచ కార్మిక దినోత్సవ దినం

పెట్టుబడిదారులకు ఉద్యమాల ద్వారా బుద్ధిచెప్పి ఫలితాలను రాబట్టిన
దినం
ఇదే ఇదే ప్రపంచకార్మికదినోత్సవ దినం

పీడిత,తాడిత,శ్రామికుల శ్రమజీవుల ఆశయాలకు ఆయువు పోసిన దినం
ఇదే ఇదే ప్రపంచకార్మిక దినోత్సవ దినం

భవితరాల వెలుగుకై వెలిగే చుక్కలైన ఈ దినం
ఇదే ఇదే ప్రపంచకార్మిక దినోత్సవ దినం

నిరంతరం యంత్రాలతో ధీటుగా శ్రమించే శ్రా మికుల స్వేదన సేద్యం
ఈ దినం ఇదే ఇదే ప్రపంచకార్మిక దినోత్సవ దినం

శ్రమ జీవుల పై జరిగే అన్యాయాలను,అక్రమాలను,అణువణువూనా
అణగద్రొక్కుతూ తూటాలను కూడా లెక్కచేయక తూర్పారబట్టిన దినం
ఇదే ఇదే ప్రపంచకార్మిక దినోత్సవ దినం

మరి నువ్వు నేర్చుకున్నది నేర్పింది ఒక్కటే...
శ్రమజీవులకై
ప్రశ్నించడం
శ్రమజీవులకై ఎదిరించడం
నువ్వు నేను ఎంత కాదన్న ఇదే ఇదే నిజం
ఇదే ఇదే జగమెరిగిన అక్షర సత్యం

సమసమాజస్థాపనకై ఈ సందర్భంగా పుట్టిందే ఈ ఎరుపు పతాకం
అందులో నువ్వు అవ్వాలి ఓ ఎరుపు కిరణం

ఈ బాటకై నువ్వు నిలవాలి అనునిత్యం

వర్ధిల్లాలి ఉద్యోగ,ఉపాధ్యాయ,
కార్మిక,కర్షకుల ఐక్యత వర్ధిల్లాలి

మే డే జిందాబాద్

# దాచూరి రామిరెడ్డి వర్ధంతి సభలు

## విజయనగరం జిల్లా

### విద్యారంగం బలోపేతానికి కృషి చేసిన వ్యవస్థాపకులు



**బొబ్బిలి :** బొబ్బిలి యుటియఫ్ కార్యాలయంలో, యుటియఫ్ వ్యవస్థాపకులు మాజీ ఎమ్మెల్సీ రామిరెడ్డి వర్ధంతి సభను నిర్వహించారు. వర్ధంతి సభకు జిల్లా సహాధ్యక్షులు పి.మధుసూదనరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర నాయకులు కె.విజయగౌరి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో విద్యారంగాన్ని బలోపేతానికి, ఎమ్మెల్సీగా ప్రభుత్వంవద్ద ఆయన చేసిన ప్రతిపాదనలు విద్యా వ్యాప్తికి ఉపయోగపడ్డాయని, ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గాలకు ఉమ్మడి ఐక్యఉద్యమాన్ని నిర్మించిన సంస్కృతి రామిరెడ్డిగారే మొదలు పెట్టారని, బతకలేక బడిపంతులు స్థాయిని ఉద్యమాలతోనే మార్పు చేశారని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళులన్నారు.

వర్ధంతి సభలో బొబ్బిలి, రామభద్రపురం, సీతానగరం, మక్కువ మండలాల నాయకులు మురళి, రాధాకృష్ణ, శారదారాణి, కేశవ రావు, చంటి, శ్రీనివాస్, పోలినాయుడు, సత్యన్నారాయణ, వరప్రసాద్ లతోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి జిల్లా

### దాచూరి రామిరెడ్డి త్యాగాన్ని మరువలేం



**రాజమహేంద్రవరం :** ఉపాధ్యాయ ఉద్యమానికి దాచూరి రామిరెడ్డి చేసిన త్యాగం ఎనలేనిదని శాసనమండలి సభ్యులు రాము సూర్యారావు అన్నారు. స్థానిక ఇన్నీస్ పేటలో గల ఇషితా ఫంక్షన్ హాల్‌లో జరిగిన యుటియఫ్ సీనియర్ నాయకులు దాచూరి రామిరెడ్డి 3వ వర్ధంతి సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ దాచూరి నిబద్ధత గల నాయకుడని కొనియాడారు.

ఎల్ఐసి జోనల్ వైస్ ప్రెసిడెంట్ వి.సతీష్ స్మారకోపన్యాసం చేస్తూ చట్టసభల్లో నిజాయితీ గల వ్యక్తులను పంపడానికి వీలుగా ఎన్నికల సంస్కరణలు రావాలి అన్నారు. రాజకీయ అధికారం ప్రజలనుండే వస్తోంది కనుక పూర్తి పారదర్శకంగా ఎన్నికలు జరగాలన్నారు.

యుటియఫ్ రాష్ట్ర కెయస్‌యస్ ప్రసాద్ మాట్లాడుతూ దాచూరి రామిరెడ్డి ఉద్యమానికి ప్రతిరూపం అన్నారు. కార్యకర్తలు నిజాయితీ, క్రమశిక్షణ అలవరచుకోవాలన్నారు. రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు మాట్లాడుతూ ఉద్యమాన్ని సాహసోపేతంగా నడిపిన ధీరోదాత్తుడు రామిరెడ్డి అన్నారు.

ఎస్‌టిఎఫ్ఐ జాతీయ కార్యదర్శి ఎన్.అరుణకుమారి మాట్లాడుతూ డిఆర్ ఆశయ సాధనలో ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లాలన్నారు. యుటియఫ్ జిల్లా అధ్యక్షులు డి.వి.రాఘవులు సభకు అధ్యక్షత వహించారు. జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు స్వాగతం పలికారు. జిల్లా గౌరవాధ్యక్షులు సిహెచ్.వి.రమణ, కె.విజయగౌరి, సీనియర్ నాయకులు కె.సత్యన్నారాయణ, కోశాధికారి పెంకె వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు వి.సోని, బి.సరోజినీ, ఆర్‌వి రమణమూర్తి, ఎన్.వీరబాబు, బి.ఆంజనేయులు, కె.గణేష్, సాయి రాం, యువి సత్యనారాయణ, ప్రసాద్, శ్రీమణి, కె.నగేష్, సహాధ్యక్షులు చక్రవర్తి, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజర య్యారు. జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

### కార్యకర్తలను తయారుచేసిన కార్ఖానా దాచూరి



**కాకినాడ :** తూర్పుగోదావరి జిల్లా కాకినాడ యుటియఫ్ హోంలో పరిసర మండలాలు కాకినాడ రూరల్, టౌన్, పెదపూడి, కాజులూరు, కరప, తాళ్లరేవు శాఖల ఆధ్వర్యంలో మే 1 దాచూరి రామిరెడ్డి 3వ వర్ధంతి సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంనకు బాబ్జీ అధ్యక్షత వహించారు. జిల్లా గౌరవాధ్యక్షులు రమణ, సహాధ్యక్షులు చక్రవర్తి, జిల్లా కార్యదర్శులు సోని, నగేష్, గిరి, అప్పారావులు పాల్గొన్నారు.

తొలుత దాచూరి చిత్రపటానికి బుర్రా సత్యనారాయణ, చక్రవర్తి పూలమాలవేసి నివాళులర్పించారు. జోగా అప్పారావు మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరు దాచూరి అని తెలిపారు. ఐక్యఉపాధ్యాయ పత్రిక జిల్లా కన్వీనర్ ఐ.ప్రసాదరావు మాట్లాడుతూ సింగిల్ టీచర్‌గా ఉద్యోగ జీవితం ప్రారంభించి, యుటియఫ్ సంఘ భవిష్యత్ కోసం 16 సం॥ల సర్వీసును వదిలిపెట్టిన నాయకుడు దాచూరిగారు అని తెలిపారు. ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు నిర్వహించి మంచి కార్యకర్తలను తయారుచేసిన ఘన దాచూరి అని వారన్నారు.

వివిధ మండలాలు నుంచి 56మంది ఉపాధ్యాయులు హాజరయ్యారు. సిహెచ్.వి.రమణ వందన సమర్పణ చేశారు. శ్రీనివాసులు, వెంకటేశ్వరరావు, నాగప్రసాద్, రాజబాబు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

### పశ్చిమగోదావరి జిల్లా

## దాచూరి రామిరెడ్డి జీవితం ఆదర్శం



**భీమవరం :** దాచూరి రామిరెడ్డి ఆదర్శ జీవితాన్ని ఉపాధ్యాయులు అలవరుచుకోవటమే ఆయనకు అర్పించే ఘనమైన నివాళి అని వక్తలు అన్నారు. రామిరెడ్డి 3వ వర్ధంతి సభ మే 1న స్థానిక యుటియఫ్ కార్యాలయంలో జరిగింది. సభకు యుటియఫ్ భీమవరం డివిజన్ కన్వీనర్, జిల్లా కార్యదర్శి సిహెచ్.పట్టాభిరామయ్య అధ్యక్షత వహించారు. సభలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.ఐ.విజయకుమార్, జిల్లా కార్యదర్శి పి.సీతరామరాజులు మాట్లాడుతూ రామిరెడ్డి రాష్ట్రంలో యుటియఫ్‌ను స్థాపించి, దానిని అగ్రగామి ఉపాధ్యాయ సంఘంగా తీర్చిదిద్దటంలో విశేష కృషి చేశారన్నారు.

శాసనమండలి సభ్యులుగా ప్రభుత్వ విద్యారంగాభివృద్ధికి ప్రభుత్వానికి ఎన్నో విలువైన సూచనలు అందించారన్నారు. ఈ సభలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పి.శ్రీనివాసరాజు, సిహెచ్. ప్రసాదరావు, మల్లుల శ్రీనివాస్, భీమవరం రూరల్ మండల శాఖ ప్రధానకార్యదర్శి కె.ఎస్.ఆర్.కె.ప్రసాద్, ఉండి మండల ప్రధాన కార్యదర్శి కె.వామనమూర్తి, పి.సూర్యసత్యనారాయణ, పి.ఆర్.కె. వర్మ, ఇ.పి.సి.సురేష్, పిల్లి శ్రీనివాస్, జి.సుకుమార్‌లు పాల్గొన్నారు.

### గుంటూరు జిల్లా

## ఉపాధ్యాయ లోకానికి నిత్య చైతన్య స్ఫూర్తి దాచూరి రామిరెడ్డి



దేశవ్యాప్తంగా ఉపాధ్యాయులందరికీ దాచూరి రామిరెడ్డి జీవితం నిరంతరం చైతన్యం కలిగిస్తూ స్ఫూర్తినింపుతుందని యుటియఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు కె.జోజయ్య అన్నారు. యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎం.డి.గౌస్ అధ్యక్షతన యుటియఫ్ జిల్లా కార్యాలయంలో మే 5న జరిగిన రామిరెడ్డి 3వ వర్ధంతి సభలో కె.జోజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రామిరెడ్డి అత్యంత సాధారణ జీవితం గడిపి, పాఠశాలల, ప్రభుత్వరంగ విద్య పటిష్టతకు కృషిచేసి, ఎంతో త్యాగపూరితంగా జీవించి ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ లోకానికి ఎన్నిటికీ ఆదర్శవంతంగా నిలిచిపోయారని అన్నారు.

ఒకవైపు 1974లో ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ స్థాపించి, మరోవైపు దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ సంఘాలన్నింటినీ ఒయిక చోటకు తెచ్చి కేంద్రంపై పోరాటం చేసేందుకు ఎస్‌టిఎఫ్‌ఐ (స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శిగా పనిచేశారని అన్నారు. నేటితరం ఉపాధ్యాయులు ఆయనకు ఆదర్శంగా తీసుకొని కేవలం పాఠశాలకే పరిమితం కాకుండా సమాజంతో మమేకమై పని చేయాల్సిన అవసరం వుందన్నారు.

శాసనమండలి సభ్యులు కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ 2007లో ఉమ్మడి రాష్ట్రంలో పిడిఎఫ్‌ను ఏర్పాటు చేసి, శాసన మండలిలో పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్‌గా పనిచేశారని, వారు చూపించిన మార్గంలోనే ప్రస్తుత పిడిఎఫ్ ఎమ్మెల్సీలు కూడా పనిచేస్తూ, విలువలకు కట్టుబడి, విద్యారంగాభివృద్ధి, ఉపాధి కల్పన, అసమానతలు లేని సమాజ నిర్మాణం లాంటి రామిరెడ్డిగారి ఆశయాలను నెరవేర్చే బాటలో నడుస్తున్నట్లు చెప్పారు.

యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాజ సంక్షేమంతోనే ఉపాధ్యాయుల సంక్షేమం ఉంటుందని నమ్మిన దాచూరి రామిరెడ్డి దానికోసం సంఘాన్ని అభివృద్ధి చేయాలని ఉద్యోగానికి స్వచ్ఛందంగా రాజీనామా చేసి పూర్తికాలం సంఘ అభివృద్ధి కోసం కృషి చేశారు.

సీనియర్ నాయకులు వి.విశ్వనాథం రామిరెడ్డిగారి చిత్రపటానికి పూలమాలవేయగా, ఈ రోజు మార్చి 20వ జయంతి కూడా కావడంతో ఆయనకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కె.ఎస్.వి.దుర్గారావు, హరిరావు, వెంకటరత్నం, ప్రచురణల కమిటీ చైర్మన్ ఎన్.తాండవకృష్ణ, జిల్లా ప్రధానకార్యదర్శి కె.నాగమల్లేశ్వరరావు, కోశాధికారి జగదీష్, జిల్లా కార్యదర్శులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రకాశం జిల్లా

## ఉపాధ్యాయుల సంక్షేమానికి పాటుపడిన దాచూరి



**కందుకూరు :** ఉపాధ్యాయుల సంక్షేమానికి ఉద్యమనేత దివంగత దాచూరి రామిరెడ్డి చేసిన కృషి చిరస్మరణీయం అని యుటియఫ్ జిల్లా కార్యదర్శి కిలారి వెంకటేశ్వర్లు అన్నారు. మే 2న స్థానిక దాచూరి విజ్ఞాన్ భవన్‌లో యుటియఫ్ ఉద్యమ నిర్మాత దాచూరి రామిరెడ్డి 3వ వర్ధంతి సభ యుటియఫ్ జిల్లా కార్యదర్శి వి.సాంబశివరావు అధ్యక్షతన జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా

కార్యదర్శి కిలారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధ్యాయుల హక్కుల సాధనకోసం యుటియఫ్‌ను స్థాపించి పోరాటాల ద్వారా ఉపాధ్యాయులకు అనేక రాయితీలు సాధించి సంఘాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరింపజేశారన్నారు. నేడు లక్షకుపైగా సభ్యత్వాలతో సంఘం అభివృద్ధి చెందిందన్నారు. దీనిలో దాచూరి పాత్ర, ఆయన చేసిన సేవలు మరుపురానివని కొనియాడారు. సీనియర్ నాయకులు పి. నారాయణరావు మాట్లాడుతూ రెండు పర్యాయాలు ఎమ్మెల్సీగా ఉపాధ్యాయుల సంక్షేమం కోసం, విద్యారంగ పరిరక్షణ కోసం నిరంతరం అధికారులతో సంప్రదింపులు చేస్తూ విద్యారంగం బలోపేతంకోసం దాచూరి కృషి చేశారన్నారు.

సీనియర్ నాయకులు సిహెచ్.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యమాన్ని జాతీయ స్థాయిలో నిర్మించడంలో కీలకపాత్ర పోషించి ఎస్‌టిఎఫ్ఐ వ్యవస్థాపక ప్రధానకార్యదర్శిగా ఆయన వ్యహరించారన్నారు. జెవివి నాయకులు కృష్ణకుమార్ మాట్లాడుతూ ఎందరో యుటియఫ్ నాయకులు దాచూరి మార్గదర్శకత్వంలో తీర్చి దిద్దబడి ఉద్యమ పునాదులను పటిష్టపరిచారన్నారు. తొలుత రామిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు జి.మధుసూదన్ రావు, ఎస్‌టిఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు సరోజని, ఎస్.ప్రసన్నలక్ష్మి, జెవివి నాయకులు జివి మాల్యాద్రి, ఏపిఎంఎస్‌టిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.బోసుబాబు, సీనియర్ నాయకులు రమణయ్య, బి.సుబ్బారావు, జి.వి.కృష్ణమూర్తి, కె.వెంకటేశ్వర్లు, యుటియఫ్ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా**

### ఆదర్శనేత దాచూరి రామిరెడ్డి




**ఎమ్మిగనూర్ :** ప్రాంతీయ కార్యాలయంలో యుటియఫ్ వ్యవస్థాపక కార్యదర్శి, ఆదర్శనేత దాచూరి రామిరెడ్డి గారి వర్ధంతి పెద్దకడబూరు మండలం ప్రధానకార్యదర్శి యస్.ప్రసాద్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది.

దాచూరి రామిరెడ్డిగారి చిత్రపటానికి యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి యన్.నాగమణి మరియు యుటియఫ్ సీనియర్ నాయకుడు జ్ఞాన ప్రకాశ్ పూలమాలవేశారు. సమావేశం ఉద్దేశించి రాష్ట్ర కార్యదర్శి యన్.నాగమణి మాట్లాడుతూ పనిచేసే చోట నివాసం ఉండాలని చేసి చూపించిన ఆదర్శనేత అని తెలియజేయటం జరిగింది. అదే విధంగా అక్కడ ఉన్న యువకులకు వయోజన విద్య నేర్పించేవారు అని మరియు యుటియఫ్ కార్యకర్తలు ప్రాథమిక ఆరోగ్యం అందించాలని కార్యకర్తలకు సూది వేయడంలో శిక్షణ ఇప్పించడం జరిగిందని కొనియాడారు.

యుటియఫ్ జిల్లా అధ్యక్షుడు కె.యల్లప్ప మాట్లాడుతూ 1958లో ఎస్‌జిటిగా ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించి 1959లో ప్రాథమికోపాధ్యాయ సంఘం రావూరు సమితి ప్రధానకార్యదర్శిగా ఉద్యమ జీవితాన్ని ప్రారంభించారన్నారు.

చెన్నుపాటి ఆశయాలతో ఉపాధ్యాయ ఉద్యమాన్ని నిర్మాణం కొరకు అప్పారి వెంకటస్వామి, నాదెళ్ళ సీతారామాచారి, సూర్య నారాయణరాజులతో కలసి 1974 ఆగస్టు 10న ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) ఏర్పాటులో కీలక పాత్ర వహించారన్నారు.

యుటియఫ్ ఆవిర్భావం నుండి రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తూ 1976 నుండి 2000 వరకు రాష్ట్ర అధ్యక్షుడిగాను, ప్రధానకార్యదర్శి గాను పనిచేసి ఫ్యాప్టో ఏర్పాటు ద్వారా ఐక్యఉద్యమాలు నిర్మించారన్నారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.రాఘవేంద్ర, వై.రామాంజనేయులు, వేణుగోపాల్, పెద్దారెడ్డి, లక్ష్మన్న, కొలన్న, అల్లాబకాష్, సుధాకర్, ప్రసాద్‌రెడ్డి, దానమయ్య, శ్రీనివాసులు, విరుపాక్షి, యం.నాగరాజు, సిఐటియు నాయకులు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

**డోన్ :**

దాచూరి రామిరెడ్డి గారి 3 వ వర్ధంతి సందర్భంగా మే 2న డోన్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల పాతపేట యందు యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు ప్రసాద్ రెడ్డి అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మాజీ గౌరవాధ్యక్షులు నరసింహుడు ముఖ్య అతిథిగా హాజరై రామిరెడ్డి గారి ఫోటో కు పూలమాల సమర్పించి నివాళులర్పించారు. అయన మాట్లాడుతూ రామిరెడ్డి గారు నిస్వార్థ, నిజాయితీ గల నాయకుడని కొనియాడుతూ, ఉపాధ్యాయుల సంక్షేమానికి పాటుబడినవ్యక్తిగా, ఐక్య ఉద్యమాలను నడిపించిన వ్యక్తిగా, యూటీఎఫ్ వ్యవస్థాపకుడుగా, రీగ్రూపింగ్ స్కేల్ సాధించడంలో, ఆటోమేటిక్ అడ్వాన్స్మెంట్ స్కీం అమలు చేయడం లోనూ, వయోజనులకు విద్య నేర్పించడంలో అయన చూపిన చొరవ, త్యాగం ఎనలేనిది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు మండల ప్రధాన కార్యదర్శి ఎన్.ఎస్. బాబు, జిల్లాకార్యదర్శి వెంకటసుబ్బారెడ్డి,జిల్లా నాయకులు మాణిక్యంశెట్టి, గౌరవాధ్యక్షులు లక్ష్మయ్య, సీనియర్ నాయకులు రామక ృష్ణారెడ్డి, శంకరయ్య, సహాధ్యక్షుడు ఖలీల్, నాయకులు వెంకటేశ్వర్లు, లక్ష్మీకాంతరెడ్డి, జయసుబ్బా రాయుడు, సంజీవరాయుడు, సుబ్రహ్మణ్యం,కనకరాజు,రవికుమార్ రెడ్డి, సాలయ్య, లక్ష్మయ్య, మద్దిలేటి, సురేష్, ప్రతాపరెడ్డి, చంద్రమోహన్, అంజనప్ప, డోన్ డివిజన్ సిపిఎస్ కన్వీనర్ చెన్నపురెడ్డి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

**సంజామల :**



మండల కేంద్రంలోని ఎంఆర్‌సి భవనంలో దాచూరి రామిరెడ్డి 3వ వర్ధంతిని యుటియఫ్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం యుటియఫ్ జిల్లా కార్యదర్శి బాబా ఫకృద్దీన్ మాట్లాడుతూ రామిరెడ్డి అర్ధ శతాబ్దంతోపాటు ఉపా ధ్యాయ ఉ ద్యమానికి ఊపిరి పోశాడని అన్నారు. 16యేళ్ల సర్వీసు వుండగానే రాజీనామా చేసి, యుటియఫ్ ఉద్యమానికి ఊపిరి పోశారని తెలిపారు. యుటియఫ్ మహావృక్షమై ఉద్యమానికి దిక్సూచిగా పనిచేసిందని, ఇదంతా ఆయన కృషియే అని అన్నారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ మండల అధ్యక్షుడు నబీరసూల్, గౌరవాధ్యక్షులు వెంకటయ్య, విజయ్, భాస్కర్, ప్రేమ్‌కుమార్, అనిల్ వెంకటేశ్వర్లు, కిరణ్‌పాల్గొన్నారు.

**ప్యాపిలి :**



అమరజీవి దాచూరి రామిరెడ్డి 3వ వర్ధంతి కార్యక్రమాన్ని యుటియఫ్ ప్యాపిలి మండల శాఖ ఆధ్వర్యంలో డోను లోని కొత్తపేట ప్రాథమిక పాఠశాలలో ప్యాపిలి మండల శాఖ అధ్యక్షులు రఘు నాయక్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి యుటియఫ్ రాష్ట్ర పూర్వ గౌరవాధ్యక్షులు ఎన్ నరసింహుడు, కర్నూల్ జిల్లా సీనియర్ నాయకులు మాణిక్యం శెట్టి మరియు జిల్లా కార్యదర్శి అబ్దుల్ లతీఫ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యి రామిరెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనమైన నివాళులు అర్పించారు.

నరసింహుడు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యమ జీవితంలో రామిరెడ్డి గారి పాత్ర వివరిస్తూ ఉపాధ్యాయ విద్యా రంగ సంక్షేమం కోసం తన యొక్క 16 సంవత్సరాల ఉపాధ్యాయ వ ృత్తికి రాజీనామా చేసి దాదాపు అర్ధ శతాబ్దం పాటు ఉపాధ్యాయ ఉ ద్యమమే ఊపిరిగా పని చేసిన ఉద్యమ నేత అని కొనియాడారు.

మాణిక్యం శెట్టి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రీ గ్రూపింగ్ స్కేల్ సాధించి ఆటోమేటిక్ అడ్వాన్సు మెంట్ స్కీము అమలు చేయించడంలో దాచూరి పాత్ర మరువ లేనిదని అన్నారు.

అబ్దుల్ లతీఫ్ మాట్లాడుతూ దాచూరి గారి జీవితం నిరాడం బరంగా సాగిందని తెలిపారు. కార్యక్రమంలో యుటియఫ్ ప్యాపిలి మండల ప్రధాన కార్యదర్శి నరసింహా రెడ్డి,మండల సీనియర్ నాయకులు లక్ష్మి నాయక్, అంజనప్ప, చంద్ర మోహన్, సర్వజ్ఞ, నరసింహా రావు, జయ రాముడు మరియు ప్యాపిలి మండల కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని దాచూరి ఆశయాలు కొనసాగిస్తా మని తెలుపుతూ ఘనమైన నివాళి అర్పించారు.

**అనంతపురం జిల్లా**

### దాచూరి రామిరెడ్డి గారి బాటలో నడవడమే ఘనమై నివాళి

దాచూరి రామిరెడ్డి గారి 3వ వర్ధంతి కార్యక్రమము ఉపా ధ్యాయ భవన్, అనంతపురంనందు జిల్లా అధ్యక్షులు యం.సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు రామిరెడ్డిగారి చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళు లర్పించడమైనది.

ముఖ్య అతిథిగా లెక్చరర్ ప్రగతి హాజరై ప్రసంగిస్తూ తన పెద్దనాన్న రామిరెడ్డి గారి వద్ద పెరిగానని, వారు పనిచేసేచోటే నివాసం వుంటూ ప్రజలతో మమేకమై కలిసిపోయేవారని, సంఘాన్ని బాధ్యతగా తీసుకొనేవారని, సంఘాన్ని ఎప్పుడూ తన స్వార్ధము కోసము ఉపయోగించలేదని, ఈనాటి సంఘాల నాయకులు ఆయన చూపిన బాటలో నడవాలని అన్నారు.

రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా వ్యవస్థను కాపాడుకోవడమే రామిరెడ్డిగారికిచ్చే నివాళి అన్నారు. సీనియర్ నాయకులు సికె నాగేంద్రబాబు మాట్లాడుతూ రామిరెడ్డిగారు ప్రేమతో కార్యకర్తలను పలకరించి, వారి ఇంట్లోనే భోజనం చేసి, ఆప్యాయతలను పంచేవారని అన్నారు.

జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.వి.వి.రమణయ్య, గౌరవాధ్యక్షులు జయచంద్రారెడ్డిలు మాట్లాడుతూ ఉపాధ్యాయునిగా వుండి పగలు, రాత్రి బోధిస్తూ ప్రజలు, తల్లిదండ్రులతో మమేకమైనారని, వైద్యం కూడా చేసేవారని, యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షునిగా రీగ్రూపింగ్ స్కేల్స్, ఎయిడెడ్ సమస్యల పరిష్కారము, ఐక్య ఉద్యమాలు, సొంత భవనాలు, డైరీ ఆవిష్కరణలు చేశారని అన్నారు.

ఈ కార్యక్రమంలో సహాధ్యక్షురాలు సరళ, జిల్లా కార్యదర్శి నాగేంద్ర, దేవేంద్రమ్మ, ఉషారాణి, రామకృష్ణ, రూత్, గోపాల్, శ్రీనివాసులు, శేషు, ఖాన్, సంజీవకుమార్, నాగరాజు, ఓబులేసు, కొండప్ప, అహోబులేసు, శ్రీధర్, సిద్దన్న, చంద్రమోహన్, వెంకట్రా ముడు, లింగమయ్య, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## పాఠకుల అభిప్రాయాలు పంపండి

**"ఐక్యఉపాధ్యాయ"** మాసపత్రిక ఉపాధ్యాయ సమస్యలు, ఉద్యమాలతో పాటు అనేక సామాజిక, ఆర్థిక, అకడమిక్ అంశాలపై వ్యాసాలు ప్రచురిస్తోంది. కథలు, కవితలతో పాటు పలు శీర్షికలు నిర్వహిస్తోంది. వీటిపై పాఠకుల ప్రతిస్పందనను ఆహ్వానిస్తున్నది. పత్రికలో ప్రచురితమైన అంశాలపై మీ అభిప్రాయాలు మరియు ఏ అంశాలు వుంటే బాగుంటుందో మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది. మీ అభిప్రాయాలు క్లుప్తంగా, సూటిగా ఉత్తరాల ద్వారాగానీ, మెయిల్ ద్వారాగానీ తెలియజేయగలరు.

**ఉత్తరాల ద్వారా...**

**"ఐక్య ఉపాధ్యాయ"** యుటియఫ్ ఆఫీస్, 27-31-11 పాలపర్తివారి వీధి, గవర్నరుపేట, విజయవాడ-520002.

**ఇ-మెయిల్ : ikyopadhyaya1975@gmail.com** కి పంపవచ్చు.

**- సంపాదకవర్గం**

## దాచూరి రామిరెడ్డి గారికి ఘన నివాళి



**గుంతకల్లు :** అనంతపురంలో జిల్లా గుంతకల్లులో రవీంద్రనాథ్ ఠాగూర్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో గౌరవాధ్యక్షులు శ్రీనివాసులు అధ్యక్షతన మరియు జిల్లా కార్యదర్శి మోహన్‌బాబు ఆధ్వర్యంలో దాచూరి రామిరెడ్డి వర్ధంతి గుంతకల్లు అర్బన్, గుంతకల్లు రూరల్ నాయకులు నిర్వహించడమైనది.

ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, మోహన్‌బాబులు మాట్లాడుతూ ఆయన చేసిన పోరాటాలు, వారి విజయాలు ఆయన ఉద్యమ పోరాటాలను స్మరించుకొని వారి ఆశయ సాధనకోసం, వారి ఉద్యమ వారసులుగా ఉపాధ్యాయ సమస్యలపై రాజీలేని పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు.

గుంతకల్ అర్బన్ నాయకులు రాఘవ, మారుతీప్రసాద్, రామాంజనేయులు మాట్లాడుతూ రామిరెడ్డి వారసులుగా, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలను, జిఓలను వ్యతిరేకించడములో ముందుంటా యన్నారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు అర్బన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజ్‌కుమార్, ప్రతాప్ నాయకులు ఖాజావతి, మల్లి కార్జున, గోపి తదితరులు పాల్గొన్నారు.

## అమరుల ఆశయ సాధనకు కృషి చేయాలి



యుటియఫ్ వ్యవస్థాపకులు, అమరజీవులు అప్పారి వెంకటస్వామి, వత్సవాయి సూర్యనారాయణరాజు ఆశయ సాధనకు యుటియఫ్ కార్యకర్తలు కృషి చేయాలని ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు (ఐ.వి.) పిలుపునిచ్చారు. తూర్పుగోదావరి జిల్లా అమలాపురం ఎంప్లాయీస్ హోంలో ఏప్రిల్ 8న జరిగిన అమరజీవుల వర్ధంతి సభకు యుటియఫ్ జిల్లా అధ్యక్షులు బివి రాఘవులు అధ్యక్షత వహించారు. సభలో ఐ.వి.మాట్లాడుతూ నేటితరం యువత వెంకటస్వామి, సూర్యనారాయణ రాజును ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

ముఖ్యఅతిథి ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రాము సూర్యారావు మాట్లాడుతూ నాటి అమరవీరులు వేసిన పునాదుల వల్లే యుటియఫ్ బలమైనశక్తిగా ఎదిగిందన్నారు. గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్స్ విజ్ఞతతో వ్యవహరించి ఓటు వేయడం వల్ల ఐ.వి.గెలుపు సాధ్యమైందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్‌టిఎఫ్ఐ జాతీయ కార్యదర్శి అరుణ కుమారి, యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.ఎస్.ఎస్.ప్రసాద్, యుటియఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు, సీనియర్ నాయకులు జి.చిట్టిబాబు, జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు, నాయకులు వెంకటేశ్వరరావు, విజయగౌరి, చక్రవర్తి, రమణ, సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


## ఐక్యఉపాధ్యాయ ప్రకటనల రేట్లు

| | | |
|---|---|---|
| 4వ కవర్ పేజీ (కలర్) | - ₹ | 30,000/- |
| 2వ కవర్ పేజీ (కలర్) | - ₹ | 20,000/- |
| 3వ కవర్ పేజీ (కలర్) | - ₹ | 20,000/- |
| లోపలి పేజి (బ్లాక్ & వైట్) ఆప్షనల్ | - ₹ | 11,000/- |

## ఐక్యఉపాధ్యాయ చందా రేట్లు

| | | |
|---|---|---|
| సంవత్సరం చందా | - ₹ | 150/- |
| అర్ధ దశాబ్ది చందా | - ₹ | 650/- |
| దశాబ్ది చందా | - ₹ | 1250/- |

# ప్రభుత్వ ఉత్తర్వులు

1. తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకు పని సర్దుబాటు/డెప్యుటేషన్ పై పనిచేస్తున్న ఉపాధ్యాయులను రిలీవ్ చేయరాదు
   **ఆర్.సి.నం.13/15/2019–ఇఎస్‌టి 3–సిఎస్ఇ; తేది.09.04.2019**
2. కరువు మండలాలలో శని, ఆదివారాలలో మధ్యాహ్న భోజనం పెట్టకూడదు
   **మెమో నం. ఇఎస్ఇ01..../394/ప్రా.1/ఎ1/2019 విద్య; తేది.15.04.2019**
3. స్కూల్ అసిస్టెంట్ (భాషలు) పదోన్నతులకు ట్రిబ్యునల్ ఆదేశాలు పాటించాలని ఉత్తర్వు
   **ఆర్‌సి నం.2237/ఇఎస్‌టిటి.IV/2017 సిఎస్ఇ; తేది. 19.04.2019**
4. కరువు మండలాలలో వేసవి సెలవులలో మధ్యాహ్న భోజనం పెట్టాలని ఉత్తర్వు
   **లె.ఆర్.సి.నం.ఇఎస్ఇ02–27021/60/2019 సిఎస్ఇ; తేది. 22.04.2019**
5. పదోన్నతి పొందిన మున్సిపల్ ఉపాధ్యాయులను ఎలక్షన్ కోడ్ కారణంగా రిలీవ్ చేయరాదు
   **లె.ఆర్.ఒ.సి.నం3276/2017–జె3 డిఎంఎ; తేది.22.04. 2019**
6. వేసవి సెలవులలో మన ఊరు మన బడి కార్యక్రమం నిర్వహణపై సూచనలు
   **ఆర్‌సి నం.150/ఎ & 1/2019 సిఎస్ఇ; తేది.23.04.2019**
7. పాఠశాల పనిదినాలు కనీసం 220 ఉండాలి
   **ఆర్‌సి నం.169/ఎ21/2019 సిఎస్ఇ; తేది.23.04.2019**
8. పాఠశాల పని దినాలు 220కి తగ్గితే కండోన్ చేయుటకు ఉత్తర్వులు
   **ఆర్‌సి నం.169/ఏడిఐ/2019 సిఎస్ఇ; తేది.23.04.2019**
9. ప్రధానోపాధ్యాయులకు ఒక నెల సర్టిఫికెట్ కోర్సుపై రివైజ్డ్ ఉత్తర్వులు
   **ఆర్‌సి నం.26/బి/ఎస్ఇఆర్‌టి/2018 ఎస్ఇఆర్‌టి, తేది.24. 04.2019**
10. వేసవి సెలవులలో బయోమెట్రిక్ హాజరు అమలుపై సూచనలు
   **ఆర్‌సి నం.152/ఐటి సెల్(పిఎంయు)/2016 సిఎస్ఇ; తేది. 24.04.2019**
11. మోడల్ స్కూల్స్‌లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సర్వీసు వేసవి సెలవులలో కొనసాగింపు
   **ఆర్‌సి నం.213/బి1/ఏపిఎంఎస్/2015 సిఎస్ఇ; తేది.25.04.2019**
12. 2021 సెన్సస్ నోటిఫికేషన్
   **జిఓ ఎంఎస్ నం.46 జిఏడి; తేది.26.04.2019**
13. కరువు మండలాలలోని తక్కువ నైపుణ్యస్థాయి ఉన్న విద్యార్థులకు రెమిడియల్ టీచింగ్
   **ఆర్‌సి నం. ఎస్.పి.01/బి/ఎస్ఇఆర్‌టి/2019 ఎస్ఇఆర్‌టి; తేది. 30.04.2019**
14. 01.04.2019 నుండి 30.06.2019 వరకు పిఎఫ్ వడ్డీ రేటు 8%
   **జిఓ ఆర్‌టి నం.950 ఆర్థిక; తేది.01.05.2019**

## యుటియఫ్ కార్యాలయాలు ఉద్యమ కేంద్రాలుగా పనిచేయాలి



**తెనాలి :** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంతోపాటు, పోరాటాల రూపకల్పనకు యుటియఫ్ కార్యాలయాలు ఉద్యమ కేంద్రాలుగా పనిచేయాలని యుటియఫ్ జిల్లా అధ్యక్షుడు ఎండి గౌస్ అన్నారు. తెనాలి ప్రాంతీయ కార్యాలయం ప్రథమ వార్షిక దినోత్సవం సందర్భంగా ఏప్రిల్ 24న జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి జిల్లా కార్యదర్శి గయసుద్దౌలా అధ్యక్షత వహించారు.

జిల్లా ప్రధానకార్యదర్శి కె.నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ ఈ సంవత్సరకాలంలో తెనాలి ప్రాంత కార్యకర్తలు కార్యాలయం కేంద్రం చేసిన కృషి అభినందనీయమన్నారు.

ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు టి.ఎస్.ఎల్.ఎన్. మల్లేశ్వరరావు మాట్లాడుతూ తెనాలి ప్రాంతీయ కార్యాలయం అభివృద్ధికి కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. జిల్లా కార్యదర్శులు జి.శాంతారావు, కె.సాంబశివరావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు కె.వి.కేదార్‌నాధ్‌లు ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో అహ్మద్‌హుస్సేన్, ప్రసన్నకుమార్, నేతాజి, దేవదాసు, పారిబాబు, పుష్పరాజు, చాన్‌భాషా, శ్రీనివాసరావు, విశ్వనాధం, సందీప్, ఇస్మాయిల్, మరియదాసు, రవి, ఏసుబాబు, సునీత, అనిత, లక్ష్మిబేబి, డేవిడ్‌రాజు, చంద్రశేఖర్, ఆర్.వి. ప్రసాద్, బసవేశ్వరరావు, ఆంజనేయులు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూర్వ జిల్లా కార్యదర్శి బసవ పున్నయ్య, శ్రీనివాసరావు, విజయలక్ష్మి, సూర్యప్రకాశరావు, లక్ష్మి బేబి, తెనాలి పట్టణ శాఖలను సన్మానించారు.

# డా॥ బి.ఆర్.అంబేడ్కర్ జయంతి కార్యక్రమాలు


తూ॥గో॥ జిల్లా కడియంలో


అనంతపురంలో


కడపలో



గుంటూరులో

కర్నూలు జిల్లా


డోన్‌లో



ఎమ్మిగనూర్‌లో

# సదస్సులు - సమావేశాలు



చిత్తూరులో


శ్రీకాకుళంలో



పశ్చిమగోదావరిలో


విశాఖలో


నెల్లూరు జిల్లా కొండాపురంలో


గుంటూరులో


కడపలో


కర్నూలులో



గుంటూరులో ఉర్దూ ఉపాధ్యాయుల సదస్సు

RNI No.25433/75 IKYA UPADHYAYA Dt. of Pub: 07/05/2019 Dt. of Posting 11,12/05/2019 No.of Pages : 36 Lience No. D/VJ/159/2018-20

# దాచూరి రామిరెడ్డి 3వ వర్ధంతి సభలు































## ప్రాతినిధ్యాలు







## అభినందన సభలు




To

______________________

______________________

______________________

______________________

Published by P.BABU REDDY on behalf of A.P.United Teachers' Federation from Chennupati Bhavan, D.No.27-31-11, Palaparthivari Veedhi, Near Raghavaiah Park, Vijayawada - 520002
Printed at Prajasakti Daily Printing Press, Vijayawada. Chief Editor : T.S.L.N.Malleswara Rao